


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX


## ఇంటర్ బోర్డులో డిజిటలైజేషన్, రిటైర్మెంట్ వయోపరిమితి పెంపు




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 253 | ఆదివారం 20 - 09 -2026 | పేజీలు : 12 | వెల-3


## విశాఖ బీచ్‌లో మిక్చర్ రుచి చూసిన చంద్రబాబు..

విశాఖ ఆర్‌కే బీచ్‌లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

సముద్రంలో ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించే మత్స్యకారులకు ప్రోత్సాహకాలు అందజేత

మ్యాన్‌హోళ్లు శుభ్రం చేసే ఆధునిక రోబో పనితీరును పరిశీలించిన ముఖ్యమంత్రి

2లో



## రేవంత్‌రెడ్డి, కేటీఆర్ స్నేహితులు

- బండి సంజయ్

2లో

సీఎం రేవంత్‌రెడ్డి, కేటీఆర్ స్నేహితులని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ..



## ఘోర రోడ్డు ప్రమాదం..

- ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి,

హైదరాబాద్ శివారు శంషాబాద్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పాలమాకుల వద్ద వేగంగా వెళు‌న్న ఇన్నోవా కారు అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతిచెందారు.

మరొకరు గాయపడ్డారు. మృతులను ఎస్టీ (లంబాడ) సామాజిక వర్గానికి చెందిన వ్యాపారవేత్త కేతావత్ లింబ్య(54),

2లో

## ఎర్రవల్లి భూముల సర్వేలో మరో ట్విస్ట్..
## 180 ఎకరాలు మావేనంటున్న రైతులు!

ఎర్రవల్లి 325 సర్వే నంబర్‌పై కొనసాగుతున్న పరిశీలన

మొత్తం 388 ఎకరాల భూములపై అధికారుల సర్వే

180 ఎకరాలు తమవేనంటున్న వెంకటాపూర్ రైతులు

పాత ఖాస్రా, సేత్వార్ రికార్డులు పరిశీలించాలని డిమాండ్

ఎర్రవల్లి, వెంకటాపూర్, వరదరాజ్‌పూర్ హద్దుల పరిశీలన

రైతులకు నోటీసుల తర్వాత ఎంజాయ్‌మెంట్ సర్వే

2లో

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్ సమీపంలోని ప్రభుత్వ భూముల సర్వేలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సిద్దిపేట జిల్లా మార్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 325లో ఉన్న 388 ఎకరాల



## అనర్హత తీర్పుపై..
### సుప్రీంకోర్టును ఆశ్రయించిన దానం నాగేందర్

- హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన దానం నాగేందర్
- తన అనర్హతను సవాల్ చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూ కాంగ్రెస్ తరఫున పోటీ చేయడమే కారణం
- ఇప్పటికే సుప్రీంలో కేవియట్ దాఖలు చేసిన ఇతర ఎమ్మెల్యేలు



2లో

## ఉపాధి పనుల ముసుగులో మట్టి దందా

- దర్జాగా ఎక్స్‌కవేటర్‌తో మట్టిని తవ్వి తరలించేస్తున్న అక్రమార్కులు
- ఒక్కో ట్రాక్టర్ మట్టి రూ.1,500కు విక్రయం
- పట్టించుకోని అధికారులు

2లో



## సొంత నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన..

పిఠాపురంలో రూ. 1,500 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించనున్న పవన్ కళ్యాణ్

రెండు రోజుల పాటు నియోజకవర్గంలో పర్యటించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

రూ. 200 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రూ. 80 కోట్లతో గొల్లప్రోలు వాటర్ వర్క్స్‌కు శ్రీకారం

2లో



ఏపీ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ తన నియోజకవర్గ అభివృద్ధిపై పూర్తి స్థాయిలో దృష్టి సారించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పిఠాపురాన్ని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో, సుమారు రూ. 1,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఇందులో భాగంగా



## బీఆర్ఎస్ భవిష్యత్తుకు ‘బీటీ’ బ్యాచ్ ముప్పు !

- ఫిరాయింపు వ్యవహారంతో గులాబీ పార్టీకి గుణపాఠం తప్పదంటున్న రాజకీయ విశ్లేషకులు
- పద్నాలుగేళ్ల ఉద్యమ నేపథ్యమున్న త్యాగధనుల అభిప్రాయమే భవిష్యత్తుకు కీలకం
- ఇకపై రాజకీయ వక్ర బుద్ధి నేతలను చేర్చుకుంటే సంస్థాగతంగా వ్యవస్థకే ముప్పు
- గెలిచే వాళ్లు కావాలన్న విధానం సరికాదుడ ఉద్యమ పాఠశాల నుంచే నేతలుగా ఎదగాలి
- ఆర్ఎస్ఎస్ తరహా వ్యవస్థను బీఆర్ఎస్ అనుసరించాలంటున్న ఉద్యమకారులు, నిపుణులు
- గతంలోని విధానాలను విభేదిస్తున్న ఉద్యమ నేతలుడ బీఆర్ఎస్‌లో బలపడుతున్న అంతర్గత చర్చ
- నిఖార్సయిన నేతలకే ప్రజల మద్దతు తమిళనాడులో నిరూపించిన సీఎం విజయ్
- వచ్చే ఎన్నికల కోసం బలమైన భవిష్యత్ కార్యాచరణ అవసరమంటూ అధిష్టానంపై ఒత్తిడి
- ఖాళీ కానున్న ‘ఖైరతాబాద్’ పోరు నుంచే స్పష్టమైన సంకేతాలు ఇవ్వాలనే డిమాండ్
- ఉద్యమ పార్టీలో సంస్థాగత ప్రక్షాళనకు సమయం ఆసన్నం.. కొనసాగుతున్న మేధోమదనం

2లో

## భూముల లెక్కలపై కాంగ్రెస్ ఫోకస్!




- ప్రజాభవన్ నుంచి ప్రత్యేక బస్సులో జన్వాడకు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు
- ఫామ్‌హౌస్ పరిసర భూముల రికార్డులు పరిశీలిస్తామన్న నేతలు
- భారీగా మోహరించిన పోలీసులు.. గేటు వద్దకు చేరుకున్న కాంగ్రెస్ బృందం
- కాంగ్రెస్ నేతలను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ శ్రేణుల యత్నం.. ఉద్రిక్తత

2లో

జన్వాడ ఫామ్‌హౌస్ వ్యవహారం మరోసారి తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఫామ్‌హౌస్ పరిసరాల్లోని భూముల వివరాలు, యాజమాన్య హక్కులు, భూముల రికార్డులను క్షేత్రస్థాయిలో

## కోస్గిలో రేపు తెలంగాణ రక్షణ సేన సంకల్ప సభ

బహుజన తెలంగాణపై పార్టీ విధానాలు, భవిష్యత్ కార్యాచరణను వెల్లడించనున్న కవిత

సభకు ఏర్పాట్లు పూర్తి.. పాలమూరు రాజకీయాలపై ఆసక్తి



2లో

తెలంగాణ రాజకీయాల్లో మరో కొత్త రాజకీయ వేదికగా ఎదగాలని ప్రయత్నిస్తున్న తెలంగాణ రక్షణ సేన కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో ఆదివారం ‘పాంచజన్య సంకల్ప సభ’ నిర్వహించనుంది. పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జరిగే ఈ సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సెప్టెంబర్ 20న మధ్యాహ్నం 2.30 గంటలకు కోస్గి కాలేజీ గ్రౌండ్‌లో సభ ప్రారంభం కానుంది. ఈ సభ ద్వారా పార్టీ విధానాలు, సామాజిక న్యాయం, అభివృద్ధి అంశాలపై కవిత తన రాజకీయ దిశను వివరించనున్నారు.



## తిరుమలలో వైభవంగా సాగిన గరుడ సేవ..

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో విశిష్టమైనది గరుడ సేవ

గరుడ వాహనంపై భక్తులను కటాక్షించిన మలయప్ప స్వామి

లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో కిక్కిరిసిన మాడ వీధులు

గోవింద నామస్మరణలతో మార్మోగిన తిరుమల కొండ

భక్తుల కోసం టీటీడీ భారీ ఏర్పాట్లు, నిరంతర పర్యవేక్షణ

2లో

## సుప్రీం కోర్టుకు మమతా బెనర్జీ

తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీ పేరు, ఎన్నికల గుర్తును తాత్కాలికంగా నిలిపివేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ మాజీ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పార్టీపై రెండు వర్గాల మధ్య నెలకొన్న వివాదం నేపథ్యంలో ‘ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్’ పేరుతో పాటు సంప్రదాయ ‘పువ్వులుగడ్డి’ గుర్తును ఇరువర్గాలూ ఉపయోగించకూడదని ఈసీ మధ్యంతర నిర్ణయం తీసుకుంది. అనంతరం అక్టోబర్ 6న జరగనున్న నందిగ్రామ్, రెజీనగర్ అసెంబ్లీ ఉప ఎన్నికల కోసం మమతా వర్గానికి ‘మమతా ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్’ పేరుతో ‘ఫుట్‌బాల్ ప్లేయర్’ గుర్తును, ప్రత్యర్థి వర్గానికి ‘డెమోక్రటిక్ తృణమూల్ కాంగ్రెస్’ పేరుతో ‘ఎన్వలప్’ గుర్తును కేటాయించింది. ఈసీ మధ్యంతర నిర్ణయాన్ని తాను అంగీకరించబోనని మమతా బెనర్జీ ఇప్పటికే స్పష్టం చేశారు. పార్టీ అసలు పేరు, గుర్తును తిరిగి పొందేందుకు రాజకీయంగా, ప్రజాస్వామ్యబద్ధంగా, న్యాయపరంగా పోరాడతానని ప్రకటించిన ఆమె.. తాజాగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పార్టీపై హక్కు కోసం రెండు వర్గాల మధ్య నెలకొన్న వివాదాన్ని ఎన్నికల సంఘం ఎన్నికల గుర్తుల కేటాయింపు నిబంధనల ప్రకారం పరిశీలిస్తోంది. అక్టోబర్ 6న నందిగ్రామ్, రెజీనగర్‌లో ఉప ఎన్నికలు జరగనుండటంతో ఈ వివాదంపై తదుపరి పరిణామాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.



# విశాఖ బీచ్‌లో మిక్చర్ రుచి చూసిన చంద్రబాబు..

ముఖ్యమంత్రి హోదాలో అధికారిక కార్యక్రమానికి వెళ్లినా, ప్రజల కష్టసుఖాలు తెలుసుకోవడంలో చంద్రబాబు తనదైన శైలిని ప్రదర్శించారు. విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో పర్యటన సందర్భంగా సాగర తీరంలో ఓ సాధారణ మహిళ విక్రయిస్తున్న మురి మిక్చర్ (మసాలా మిక్చర్) రుచి చూశారు. ఆ తర్వాత ఆమె జీవనోపాధి గురించి ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. తాను ఒంటరి మహిళనని, ఈ వ్యాపారమే జీవనాధారమని ఆమె చెప్పడంతో సీఎం తక్షణమే స్పందించారు. ఆమెకు వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఊహించని ఈ పరిణామంతో ఆ మహిళ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. అంతకుముందు, ముఖ్యమంత్రి చంద్రబాబు 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఆర్కే బీచ్‌లో జీవీఎంసీ చేపట్టిన 'సాగర స్వచ్ఛత' కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సముద్ర తీరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చేపడుతున్న చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెదజాలరిపేటలో ఏర్పాటు చేసిన 'ఓషన్ ప్లాస్టిక్ రికవరీ సెంటర్' పైలట్ సైట్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ద్వారా సముద్రంలోని ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి, రీసైక్లింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయనున్నారు.పర్యటనలో భాగంగా సముద్రంలో వ్యర్థాలను సేకరిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, మత్స్యకారులు, స్కూబా డైవర్లతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. చేపల వేటతో పాటు సముద్రంలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడం ద్వారా తమకు ప్రోత్సాహకాల రూపంలో అదనపు ఆదాయం వస్తోందని మత్స్యకారులు సీఎంకు వివరించారు. సేకరించిన వ్యర్థాలను డిజిటల్ పద్ధతిలో తూకం వేయడాన్ని చంద్రబాబు పరిశీలించి, మత్స్యకారులకు ప్రోత్సాహకాలను అందజేశారు. సముద్ర గర్భంలో పేరుకుపోయిన ప్లాస్టిక్, పాత వలలను ఎలా తొలగిస్తున్నారో స్కూబా డైవర్లను అడిగి తెలుసుకున్నారు. సాగర స్వచ్ఛతలో భాగంగా మొత్తం 1,200 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడమే లక్ష్యమని అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం మ్యాన్‌హోళ్లు, మురుగు కాల్వల శుభ్రత కోసం జీవీఎంసీ అందుబాటులోకి తెచ్చిన ఆధునిక సీవరేజ్ రోబో పనితీరును ప్రదర్శనశాలలో పరిశీలించారు. జీవీఎంసీ చేపట్టిన సాగర స్వచ్ఛత ప్రాజెక్టుకు లభించిన అంతర్జాతీయ గుర్తింపు, భవిష్యత్ కార్యాచరణపై బ్లూమ్‌బెర్గ్ సంస్థ ప్రతినిధులతో చర్చించారు. మొత్తంగా ఈ పర్యటనలో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూనే, సామాన్య ప్రజల సమస్యలపై సీఎం చూపిన శ్రద్ధ ప్రత్యేకంగా నిలిచింది.

## ఉపాధి పనుల ముసుగులో మట్టి దందా

అచ్యుతాపురం రూరల్, సెప్టెంబరు 19 (ఆంధ్యజ్యోతి): మండలంలోని చీమలాపల్లి గ్రామ శివారులో మట్టి అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. వీబీ జీరాంజీ ఉపాధి పనులను అడ్డం పెట్టుకుని కొందరు అక్రమార్కులు దర్జాగా ఎక్స్‌కవేటర్‌తో మట్టిని తవ్వి ట్రాక్టర్లతో తరలించేస్తున్నారు. అధికారులకు తెలిసినా పట్టించుకోకపోవడం సందేహాలకు తావిస్తోంది. మండలంలోని చీమలాపల్లి గ్రామ శివారులో వీబీ జీరాంజీ పథకం కింద చెరువు తవ్వకం పనులు జరుగుతున్నాయి. అయితే ఉపాధి హామీ శ్రామికులు తవ్వకాలు చేపడుతున్న సమీపంలోనే కొందరు అక్రమార్కులు ఎక్స్‌కవేటర్‌తో మట్టిని తవ్వి ట్రాక్టర్లతో తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ట్రాక్టర్ మట్టిని రూ.1,500కు విక్రయిస్తున్నారు. ఈ చెరువు పనులు పూర్తయ్యేలోగా అక్రమార్కులు లక్షలాది రూపాయలు ఆర్జించే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు.

# సొంత నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన..

సోమవారం నుంచి రెండు రోజుల పాటు నియోజకవర్గంలో పర్యటించి పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.పర్యటనలో భాగంగా సోమవారం, రూ. 9.59 కోట్లతో ఆధునికీకరించిన నాగులాపల్లి సమగ్ర రక్షిత తాగునీటి పథకాన్ని పవన్ కల్యాణ్ ప్రజలకు అంకితం చేయనున్నారు. మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ పథకం ద్వారా చివరి గ్రామాలకు నీరు అందడం లేదన్న సమస్యకు ఈ ఆధునికీకరణతో పరిష్కారం లభించనుంది. దీని ద్వారా 52 ఆవాసాల్లోని సుమారు 97 వేల మందికి తాగునీటి కష్టాలు తీరనున్నాయి. దీంతో పాటు, పిఠాపురం పట్టణంలో ఆహ్లాదకర వాతావరణం కోసం ఏర్పాటు చేసిన 'పీఠికాపుర వనం', చందుర్తి-తాటిపర్తి బీటీ రోడ్డును కూడా ఆయన ప్రారంభించనున్నారు.మంగళవారం నిర్వహించే బహిరంగ సభలో నియోజకవర్గ రూపురేఖలు మార్చే కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. పిఠాపురం ప్రజల చిరకాల వాంఛ అయిన రూ. 200 కోట్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, రూ. 80 కోట్లతో గొల్లప్రోలు వాటర్ వర్క్స్, రూ. 118 కోట్లతో రోడ్ ఓవర్ బ్రిడ్జి, రూ. 323 కోట్లతో ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ వంటి భారీ పనులకు ఆయన శ్రీకారం చుడతారు. వీటితో పాటు జల్ జీవన్ మిషన్, అమృత్ 2.0 పథకాల కింద పలు తాగునీటి ప్రాజెక్టులకు కూడా పచ్చజెండా ఊపనున్నారు. ఈ అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ కార్యక్రమాలకు కూడా పవన్ ప్రాధాన్యత ఇస్తున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం సహాయక సంఘాలకు రూ. 120 కోట్ల రుణాలను అందజేయనున్నారు. ఉప్పాడ తీరప్రాంత మత్స్యకారులకు ఆధునిక లైఫ్ జాకెట్లు, డ్రై ఫిష్ యూనిట్లు, ఐస్ బాక్సులతో కూడిన మోటార్ సైకిళ్లను పంపిణీ చేసి వారి జీవనోపాధికి భరోసా కల్పించనున్నారు. అదేవిధంగా, 89 మంది లబ్ధిదారులకు క్రమబద్ధీకరణ పట్టాలు అందించి వారి భూములపై హక్కులు కల్పించనున్నారు. ఈ రెండు రోజుల పర్యటన ద్వారా నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పవన్ కల్యాణ్ పటిష్ఠమైన పునాదులు వేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఇంటర్ బోర్డులో డిజిటలైజేషన్, రిటైర్మెంట్ వయోపరిమితి పెంపు:

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యారంగంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడమే లక్ష్యంగా వైవిధ్యమైన సంస్కరణలకు తెరలేపారు. ఉండవల్లిలోని తన నివాసంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధ్యక్షతన జరిగిన ఇంటర్ బోర్డు 78వ పాలకవర్గ సమావేశంలో విద్యార్థుల భవిష్యత్తుతో పాటు ఉద్యోగుల సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకుంటూ అనేక కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేశారు. నకిలీ సర్టిఫికెట్ల అక్రమాలకు శాశ్వతంగా ముగింపు పలకాలనే దృఢ సంకల్పంతో 1978 నుంచి జారీ చేసిన ఇంటర్మీడియట్ విద్యార్హత పత్రాలన్నింటినీ సమగ్రంగా డిజిటలైజ్ చేయాలని ప్రతిపాదించారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు ఈ రికార్డులను అత్యాధునిక 'బ్లాక్‌చైన్ టెక్నాలజీ'తో అనుసంధానించనున్నారు. విద్యా పునర్నిర్మాణంతో పాటు ఇంటర్మీడియట్ బోర్డు పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి తీపి కబురు అందిస్తూ వారి పదవీ విరమణ వయోపరిమితిని 60 సంవత్సరాల నుంచి 62 ఏళ్లకు పెంచుతూ తుది తీర్మానం

# భూముల లెక్కలపై కాంగ్రెస్ ఫోకస్!

పరిశీలించేందుకు కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల బృందం శనివారం జన్వాడకు చేరుకుంది. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ప్రజాభవన్ నుంచి ప్రత్యేక బస్సులో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర కాంగ్రెస్ నేతలు జన్వాడకు బయలుదేరారు. ఫామ్‌హౌస్ పరిసరాల్లోని భూముల వివరాలను పరిశీలించడంతో పాటు, వాటికి సంబంధించిన రెవెన్యూ రికార్డులు, భూముల కేటాయింపులు తదితర అంశాలను పరిశీలిస్తామని కాంగ్రెస్ నేతలు తెలిపారు.

**గేటు వద్దకు కాంగ్రెస్ బృందం** కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఫామ్‌హౌస్ గేటు వద్దకు చేరుకోవడంతో పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ కూడా అక్కడికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు. ప్రైవేట్ ఆస్తిలోకి అనుమతి లేకుండా ప్రవేశించరాదంటూ ఫామ్‌హౌస్ పరిసరాల్లో బోర్డులు ఏర్పాటు చేసినట్లు సమాచారం. మరోవైపు కాంగ్రెస్ నేతల పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు అక్కడికి చేరుకుని వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించినట్లు పలు మీడియా కథనాలు పేర్కొన్నాయి. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారకుండా పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.

**భూముల లెక్కలు తేలుస్తాం..** జన్వాడ ఫామ్‌హౌస్ పరిసరాల్లోని భూములపై పూర్తి వివరాలు వెలుగులోకి తీసుకురావాలన్నది తమ ఉద్దేశమని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సహా పలువురు నేతలు భూముల రికార్డులు, యాజమాన్య వివరాలను పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భూములకు సంబంధించిన నిజానిజాలు అధికారిక రికార్డులు, రెవెన్యూ పరిశీలనతో స్పష్టమవుతాయని వారు చెబుతున్నారు.

**ఫామ్‌హౌస్ యజమాని ఎవరు?** ఇదిలా ఉండగా, జన్వాడ ఫామ్‌హౌస్ యాజమాన్యంపై కొనసాగుతున్న రాజకీయ చర్చకు ఆస్తి యజమాని ప్రదీప్‌రెడ్డి స్పందించారు. ఫామ్‌హౌస్, భూమి తనకే చెందినవని, కేటీఆర్‌కు యాజమాన్య హక్కు లేదని ఆయన స్పష్టం చేశారు. తనకు కేటీఆర్ చిన్ననాటి స్నేహితుడని, తన ఆస్తిని కేటీఆర్‌కు లీజుకు ఇచ్చినట్లు తెలిపారు. ఆస్తికి సంబంధించిన చట్టబద్ధ పత్రాలు తన వద్ద ఉన్నాయని కూడా పేర్కొన్నారు.అయితే కాంగ్రెస్ నేతలు మాత్రం ఈ ఆస్తి, పరిసర భూములపై పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఫామ్‌హౌస్ యాజమాన్యం, లీజ్ వివరాలు, చుట్టుపక్కల భూముల రికార్డులపై అధికారికంగా పూర్తి స్థాయి పరిశీలన జరగాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఆరోపణలు, ప్రత్యారోపణలకు మించి రెవెన్యూ రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, సంబంధిత అధికారుల నివేదికలే కీలకం కానున్నాయి.

**రాజకీయంగా వేడెక్కుతున్న భూవివాదం** ఇటీవల మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్, మాజీ మంత్రి హరీశ్‌రావుకు సంబంధించిన భూముల అంశాలపై కాంగ్రెస్ నేతలు పరిశీలనలు చేపట్టారు. అదే క్రమంలో జన్వాడ ఫామ్‌హౌస్ పరిసర భూముల అంశాన్ని కూడా తెరపైకి తీసుకురావడంతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.

ప్రభుత్వం 22-ఏ భూములు, భూముల రికార్డులపై సమీక్షకు చర్యలు చేపడుతున్న సమయంలో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

# కోస్గిలో రేపు తెలంగాణ రక్షణ సేన సంకల్ప సభ

**పాలమూరు తర్వాత.. కొడంగల్ వైపు**

తెలంగాణ రక్షణ సేన ఏర్పాటు తర్వాత కవిత చేపడుతున్న రాజకీయ పర్యటనల్లో కొడంగల్ సభకు ప్రాధాన్యం ఏర్పడింది. ఇప్పటికే నిజామాబాద్‌లో పాంచజన్య సంకల్ప సభ నిర్వహించిన పార్టీ.. తదుపరి కార్యక్రమంగా కోస్గిని ఎంచుకుంది. అనంతరం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలోనూ భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు కవిత ప్రకటించారు. ఇటీవల పార్టీ మరో 18 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్‌చార్జ్‌లను నియమించింది. దీంతో రాష్ట్రంలోని 60 నియోజకవర్గాలకు సంస్థాగత బాధ్యతలు కేటాయించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో కోస్గి సభ పార్టీ విస్తరణ కార్యక్రమంలో మరో కీలక అడుగుగా మారింది.

**'బహుజన తెలంగాణ'పై ఫోకస్** తెలంగాణ రక్షణ సేన తన రాజకీయ కార్యాచరణలో సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల సాధికారతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ప్రకటించింది. పార్టీ అధికారిక విధాన పత్రంలో ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయం అనే ఐదు అంశాలను 'పాంచజన్యం'లో భాగంగా పేర్కొంది. ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళల సాధికారతకు విధానపరమైన ప్రాధాన్యం ఇస్తామని పార్టీ చెబుతోంది. బీసీలకు రిజర్వేషన్లు, విద్యావైద్య రంగాల్లో ప్రభుత్వ బాధ్యత, రైతులకు మద్దతు వంటి అంశాలను తన కార్యాచరణలో పొందుపరిచింది.

**కొత్త రాజకీయ బ్లూప్రింట్ ప్రకటిస్తారా?** కోస్గి సభలో తెలంగాణ రక్షణ సేన భవిష్యత్ రాజకీయ కార్యాచరణపై కవిత మరింత స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా 'బహుజన తెలంగాణ' నిర్మాణం, సామాజిక న్యాయం, ఉద్యోగాలు, విద్య, వ్యవసాయం, రాష్ట్ర హక్కులు వంటి అంశాలపై పార్టీ వైఖరిని ప్రజల ముందుంచే అవకాశం ఉంది. పార్టీ ఇప్పటికే ప్రకటించిన విధానాల్లో పరిపాలనా సంస్కరణలు, సామాజిక న్యాయం, మహిళా సంక్షేమం, విద్య, వైద్యం, వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు చోటు కల్పించింది.

**పాలమూరు రాజకీయాలపై ప్రత్యేక దృష్టి** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కవిత గతంలోనూ సాగునీరు, కృష్ణా జలాల అంశాలను ప్రస్తావించారు. ఇప్పుడు అదే ప్రాంతంలోని కొడంగల్‌ను సభకు వేదికగా ఎంచుకోవడంతో రాజకీయంగా ఆసక్తి నెలకొంది. కృష్ణా జలాల్లో తెలంగాణ ప్రయోజనాలు, పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టు, ప్రాంతీయ అభివృద్ధి వంటి అంశాలను తన రాజకీయ ప్రసంగాల్లో ప్రస్తావిస్తున్న కవిత.. కోస్గి సభలోనూ ఈ అంశాలకు ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉంది. అయితే ఆయా అంశాలపై వివిధ పార్టీలకు భిన్నమైన వాదనలు ఉన్నందున.. సభలో వెలువడే రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణల కంటే కవిత ప్రకటించే విధానాలు, కార్యాచరణ ప్రణాళికే ఈ సభకు ప్రధాన రాజకీయ అంశంగా మారనుంది.

**రేవంత్ సొంత నియోజకవర్గంలో సభ** కొడంగల్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న అసెంబ్లీ నియోజకవర్గం. దీంతో కోస్గిలో తెలంగాణ రక్షణ సేన నిర్వహిస్తున్న సభపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఇటీవల కవిత కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల పనితీరుపై విమర్శలు చేశారు.

కొడంగల్ సభలోనూ రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ విధానాలు, ప్రజా సమస్యలపై ఆమె మాట్లాడే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సెప్టెంబర్ 20 సభలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలకు సంబంధించిన వివరాలను ప్రజల ముందుంచుతానని కవిత గతంలో ప్రకటించారు.

**పాంచజన్యం.. ఐదు అంశాల చుట్టూ రాజకీయ ప్రయాణం**

తెలంగాణ రక్షణ సేన తన పేరుతో ప్రకటిస్తున్న 'పాంచజన్యం'ను కేవలం సభకు సంబంధించిన నినాదంగా కాకుండా, పార్టీ ఐదు ప్రధాన కట్టుబాట్లకు ప్రతీకగా వివరిస్తోంది. విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయం చుట్టూ పార్టీ రాజకీయ కార్యాచరణను నిర్మిస్తున్నట్లు అధికారికంగా వెల్లడించింది. అందుకే కోస్గి సభలో కవిత ప్రసంగంతోపాటు పార్టీ ప్రకటించే తదుపరి కార్యాచరణపై కూడా ఆసక్తి నెలకొంది.

## ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదు, ముమ్మాటికీ కాంగ్రెస్ మార్క్ కరవు: హరీశ్‌రావు

మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ప్రకృతి వైపరీత్యం వల్ల వచ్చినవి కావని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ అసమర్థత వల్ల ఏర్పడిన కాంగ్రెస్ మార్క్ కరవు అని ఆయన ఆరోపించారు. కృష్ణా జలాలు వినియోగంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు.శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ, ఈ ఏడాది శ్రీశైలం నుంచి 84 టీఎంసీల నీటిని వినియోగించుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పేర్కొనడం పచ్చి అబద్ధమని కొట్టిపారేశారు. వాస్తవానికి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఇప్పటివరకు కేవలం 8 టీఎంసీల నీటిని మాత్రమే మళ్లించారని ఆయన స్పష్టం చేశారు. కల్వకుర్తి పథకంలోని ఐదు మోటార్లలో కేవలం రెండే పని చేస్తుండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.గత మూడేళ్లలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ 718 టీఎంసీల నీటిని వినియోగించుకోగా, తెలంగాణ కేవలం 216 టీఎంసీలకే పరిమితమైందని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే అత్యంత తక్కువ స్థాయిలో కృష్ణా జలాలను వినియోగించుకోవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. "నీళ్లు అందుబాటులో ఉన్నాయి, ఎత్తిపోసేందుకు మోటార్లు సిద్ధంగా ఉన్నాయి.

# యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

హైదరాబాద్ సెప్టెంబర్ 19 (నమస్తే జ్యోతి బ్యూరో ): దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంగా యువత ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 20వ విడత రోజ్‌గార్ మేళాలో భాగంగా శనివారం హైదరాబాద్ మాదాపూర్‌లోని దస్పల్లా హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాలకు నూతనంగా ఎంపికైన యువతకు ఆయన నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన యువతను కేంద్ర మంత్రి అభినందించారు. యువత తమ ప్రతిభను దేశ అభివృద్ధికి వినియోగించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలను పెంచేందుకు పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. రోజ్‌గార్ మేళా ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందించడం వల్ల యువతలో నూతన ఉత్సాహం ఏర్పడుతుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు.

## రేవంత్‌రెడ్డి, కేటీఆర్ స్నేహితులు

భూముల సర్వే పేరుతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. ప్రజాప్రతినిధులను పంపి రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధిష్టానానికి ముడుపులు అందకే డైవర్షన్ పాలిటిక్స్ అని ఆరోపించారు.

## ఘోర రోడ్డు ప్రమాదం..

కేతావత్ జమున (45), కత్రావత్ మాన్సింగ్ (48), కేతావత్ వాస్రం(45)గా గుర్తించారు.

# అనర్హత తీర్పుపై.. సుప్రీంకోర్టును ఆశ్రయించిన దానం నాగేందర్

ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా తనపై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పును దానం నాగేందర్ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. శనివారం మధ్యాహ్నం ఆయన సర్వోన్నత న్యాయస్థానంలో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ) దాఖలు చేశారు.బీఆర్ఎస్ తరపున గెలిచి, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్‌పై శుక్రవారం హైకోర్టు అనర్హత వేటు వేసిన విషయం విదితమే. సాంకేతికంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగుతూనే 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కిందకు వస్తుందని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు ఆయన శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ తీర్పునిచ్చింది.ఈ అనర్హత 2024 ఏప్రిల్ 23వ తేదీ నుంచే వర్తిస్తుందని న్యాయస్థానం తన తీర్పులో పేర్కొంది. దానం నాగేందర్‌పై దాఖలైన అనర్హత పిటిషన్లను తిరస్కరిస్తూ గతంలో స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు కొట్టివేసింది. ఈ తీర్పుతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లుగా పరిగణించాలని, తీర్పు ప్రతులను స్పీకర్ కార్యాలయానికి, ఎన్నికల సంఘానికి పంపాలని ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు, ఇదే వ్యవహారంలో బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇప్పటికే సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ అంశంపై తమ వాదనలు వినకుండా ఎలాంటి ఏకపక్ష నిర్ణయం తీసుకోవద్దని వారు అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు.

## ఎర్రవల్లి భూముల సర్వేలో మరో ట్విస్ట్.. 180 ఎకరాలు మావేనంటున్న రైతులు!

భూమిపై రెవెన్యూ, సర్వే అధికారులు చేపట్టిన సర్వే మూడో రోజుకు చేరుకోగా, ఈ వివాదంలోకి పొరుగున ఉన్న వెంకటాపూర్ గ్రామస్థులు ప్రవేశించారు. సర్వే చేస్తున్న భూమిలో తమ వాటా కూడా ఉందని వారు కొత్త వాదనను తెరపైకి తెచ్చారు.

వివరాల్లోకి వెళితే, సర్వే నంబర్ 325 కింద ఉన్న మొత్తం 388 ఎకరాల భూమిలో కేవలం 250 ఎకరాలు మాత్రమే ఎర్రవల్లికి చెందినవని, మిగిలిన సుమారు 180 ఎకరాలు తమ వెంకటాపూర్ గ్రామ పరిధిలోకి వస్తాయని గ్రామస్థులు చెబుతున్నారు. గతంలో రెవెన్యూ అధికారులు పొరపాటున తమ గ్రామ పరిధిలోని భూమిని ఎర్రవల్లి సర్వే నంబర్‌లో కలిపారని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఖస్రా, సేత్వార్ పహాణీ వంటి పాత రెవెన్యూ రికార్డుల ఆధారంగా సర్వేను పక్కాగా నిర్వహించి, తమ భూమిని గుర్తించి వేరు చేయాలని వారు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు, అధికారులు తమ సర్వే ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ భూమిని ప్రస్తుతం సాగు చేస్తున్న రైతులను గుర్తించే పనిలో భాగంగా వారికి నోటీసులు జారీ చేయడం ప్రారంభించారు. మొత్తం 215 మందికి నోటీసులు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా, శనివారం ఒక్కరోజే సుమారు 50 మందికి నోటీసులు అందజేశారు. నిర్దేశిత తేదీల్లో రైతులు తమ భూముల వద్దకు వచ్చి, సంబంధిత వివరాలు అందించాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నెల 21 నుంచి నాలుగు దశల్లో సర్వేను కొనసాగించనున్నట్లు అధికారులు తెలిపారు. నోటీసుల జారీ ప్రక్రియ పూర్తయ్యాక, క్షేత్రస్థాయిలో ప్రస్తుతం భూమిని సాగు చేస్తున్న, అనుభవంలో ఉన్న రైతులను గుర్తించేందుకు 'ఎంజాయ్‌మెంట్ సర్వే' కూడా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అయితే, వెంకటాపూర్ గ్రామస్థుల వాదనతో ఈ సర్వే ప్రక్రియ మరింత సంక్లిష్టంగా మారింది. రెండు గ్రామాల మధ్య నెలకొన్న ఈ సరిహద్దు వివాదాన్ని అధికారులు ఎలా పరిష్కరిస్తారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## తిరుమలలో వైభవంగా సాగిన గరుడ సేవ..

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో అత్యంత కీలక ఘట్టమైన గరుడ వాహన సేవ శనివారం రాత్రి అంగరంగ వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. గరుత్మంతునిపై శ్రీదేవి, భూదేవి సమేతంగా కొలువైన శ్రీ మలయప్పస్వామి వారు తిరుమాడ వీధుల్లో విహరిస్తూ లక్షలాది మంది భక్తులకు అభయమిచ్చారు. ఈ అపురూప దృశ్యాన్ని కనులారా వీక్షించేందుకు తరలివచ్చిన భక్తుల "గోవిందా.. గోవిందా.." నామస్మరణలతో సప్తగిరులు మార్మోగాయి. శనివారం సాయంత్రం 6:30 గంటలకు వాహన మండపం నుంచి గరుడ వాహనంపై స్వామివారు బయటకు రాగానే, మాడ వీధుల్లోని గ్యాలరీలలో వేచి ఉన్న భక్తుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. గజరాజులు ముందు నడుస్తుండగా, భజన బృందాలు, కోలాటాలు, జీయంగార్ల ఘోష్టి, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు అత్యంత భక్తిశ్రద్ధలతో సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పిస్తూ స్వామివారిని దర్శించుకుని పులకించిపోయారు.

**భక్తులతో కిక్కిరిసిన మాడ వీధులు** గరుడ సేవను తిలకించేందుకు దేశం నలుమూలల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. మాడ వీధుల్లోని 1.90 లక్షల మంది సామర్థ్యం గల గ్యాలరీలు శుక్రవారం రాత్రికే భక్తులతో కిక్కిరిసిపోయాయి. గ్యాలరీలలో వేచి ఉన్న భక్తులకు టీటీడీ శనివారం ఉదయం నుంచే పాలు, అన్నప్రసాదాలు, తాగునీరు, అల్పాహారం వంటివి నిరంతరాయంగా అందించింది. సుమారు 2000 మంది శ్రీవారి సేవకులు ఈ పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు సేవలందించారు.

**టీటీడీ ఉన్నతాధికారుల నిరంతర పర్యవేక్షణ**

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి స్వయంగా మాడ వీధుల్లో పర్యటించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. జేఈవోలు శరత్, గోపీనాథ్ శిలాతోరణం వద్ద క్యూలైన్లలోని భక్తులకు అందుతున్న అన్నప్రసాదం, నీటి సరఫరాను పరిశీలించారు. సీవీఎస్వో మురళీకృష్ణ, ఎస్పీ సుబ్బరాయుడు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ సిబ్బందికి తగిన సూచనలిచ్చారు. సుమారు 600 మంది టీటీడీ ఉద్యోగులు తిరుమలలోని 8 కీలక ప్రాంతాల్లో సెక్టోరల్ అధికారులుగా విధులు నిర్వర్తించారు. వైష్ణవ సంప్రదాయంలో గరుడ సేవకు విశిష్ట ప్రాధాన్యం ఉంది. జ్ఞాన, వైరాగ్యాలకు ప్రతీక అయిన గరుత్మంతునిపై ఉన్న స్వామివారిని దర్శించుకుంటే సర్వపాపాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ అద్భుతమైన కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, పలువురు టీటీడీ బోర్డు సభ్యులు, జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నంద్యాల చిన్న చెరువు కట్టపై ఘనంగా 'స్వచ్ఛ నంద్యాల' కార్యక్రమం





## స్వయంగా చెత్తను శుభ్రం చేసి శ్రమదానం చేసిన మంత్రి ఎన్ఎండీ ఫరూక్

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 19 ( నంది పత్రిక )** నంద్యాల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థానిక చిన్న చెరువు కట్టపై 'స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ నంద్యాల' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి ఎన్ఎండీ ఫరూక్ స్వయంగా చేతికి గ్లౌజులు ధరించి, చీపురు పట్టి చిన్న చెరువు కట్ట పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి శ్రమదానంలో పాల్గొని ప్రజల్లో స్ఫూర్తి నింపారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు . పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించాలని పిలుపునిచ్చారు. చిన్న చెరువు కట్ట ప్రాంతాన్ని పర్యాటకంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా చెత్తబుట్టలను మాత్రమే వినియోగించాలని సూచించారు. పారిశుధ్య కార్మికుల సేవలను కొనియాడుతూ, వార్డుల వారీగా పారిశుధ్య పనులను మరింత ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ నంద్యాల ప్రతిజ్ఞ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న , స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ ఇంజనీరింగ్, శానిటరీ విభాగాల అధికారులు, పారిశుధ్య సిబ్బంది మరియు స్థానిక పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.





# హనుమాన్ ఆలయానికి దారేది?

**అక్రమంగా గ్రావెల్ తవ్వకాలతో పెద్దటేకూరు తలకనపల్లె కొండలు గుల్ల...**

**రెండు హిటాచిలు, ఆరు టిప్పర్లతో యతెచ్ఛాగా ఎర్రమట్టి రవాణా...**

**చూసి చూడనట్లుగా రెవెన్యూ పోలీస్ పంచాయతీ మైనింగ్ అధికారులు**

**సమీప పొలాల రైతులు రావడంతో వాహనాలు వదిలి వెళ్లిపోయిన అక్రమార్కులు**



**కర్నూల్ సిటీ నందిపత్రిక** కల్లూరు మండలం తడకనపల్లె, పెద్దటేకూరు గ్రామ పంచాయితీల పరిధిలోని ఎర్ర గుట్టలలో అక్రమార్కులు ఎర్రమట్టి తవ్వకాలు ప్రారంభించారు గత వారం రోజుల నుంచి రెండు హిటాచీలు ఆరు టిప్పర్ల తో ఎర్రమట్టిని యతెచ్చాగా అక్రమ రవాణా చేస్తున్నారు. ప్రధానంగా పెద్దటేకూరు గ్రామపంచాయతీ పరిధిలోని 112 సర్వేనెంబర్ లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్దకు గ్రామ ప్రజలు 12 ఎద్దుల బండ్లను కట్టుకుని ప్రత్యేక నైవేద్యాలు తయారు చేసుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు ప్రతి ఏడాది నిర్వహిస్తారు. ఎర్ర మట్టి అక్రమార్కులు కొండపైకి వెళ్లే రహదారిని తవ్వి వేయడంతో గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమీప పొలాల నుంచి కొందరు రైతులు వచ్చి గ్రావెల్ తవ్వకాలను జరపవద్దని హెచ్చరించడంతో వాహనాలను అక్కడే వదిలి అక్రమార్కులు పారిపోయారు. ఈ విషయంపై సంబంధిత మైనింగ్ రెవెన్యూ పోలీస్ పంచాయతీ అధికారులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకొనుటకు కొండపైకి వెళ్లే దారిని హిటాచిలతో గుండ్లను పగలగొట్టి ఎర్రమట్టిని తవ్వి రహదారి లేకుండా ధ్వంసం చేశారు. ఇక్కడే వదిలి వెళ్ళిన హిటాచీలను టిప్పర్లను స్వాధీనం చేసుకుని అక్రమార్కులను గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తడకనపల్లె పెద్దటేకూరు గ్రామాలు రైతులు ప్రజలు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు

# కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఘనంగా ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ధన్వంతరి హాల్‌లో 'ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం' సందర్భంగా నర్సింగ్ సిబ్బంది మరియు విద్యార్థుల కోసం అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ సందర్భంగా డిప్యూటీ సూపరింటెండెంట్ మరియు సైకియాట్రి ప్రొఫెసర్‌డా. ఎన్. నాగేశ్వర రావు మాట్లాడుతూ రోగ నిర్ధారణ భద్రత, మానసిక శ్రేయస్సు మరియు సురక్షితమైన వైద్య ఫలితాల సాధనలో రోగి, కుటుంబం సమాజ భాగస్వామ్యాన్ని పెంపొందించాలి అని పేర్కొన్నారు. కఠినమైన మందుల భద్రత, ప్రతికూల ఔషధ ప్రభావాల నివారణ మరియు తృతీయ వైద్యంలో అంటువ్యాధుల సమగ్ర నిర్వహణ గురించి డిప్యూటీ సూపరింటెండెంట్ మరియు జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్ డా. ఎస్. లక్ష్మి బాయి అవగాహన కల్పించారు. ఇన్ఫెక్షన్ నివారణ, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, సురక్షిత టీకా మరియు ఇంజెక్షన్ పద్ధతులు, శస్త్రచికిత్స భద్రతా చర్యలపై జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్ డా శ్రీరాములు పలు జాగ్రత్తలు తెలియజేశారు. అనంతరం, రోగులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వడం మరియు క్లినికల్ నిర్లక్ష్యం లేని సేవలను అందించే తమ నిబద్ధతను చాటుతూ అందరూ 'రోగి భద్రతా ప్రతిజ్ఞ' స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఫ్యాకల్టీ, నర్సింగ్ సూపరింటెండెంట్లు మరియు వివిధ క్లినికల్ విభాగాలకు చెందిన నర్సింగ్ విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి మండల విస్తృత స్థాయి సమావేశం.



**బేతంచెర్ల సెప్టెంబర్ 19 ( నంది పత్రిక ).** రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో 20-09-2026 తేదీన ఆదివారం ఉదయం 9 గంటలకు బేతంచెర్ల పట్టణంలోని శ్రీ చౌడేశ్వరి దేవి కళ్యాణ మండపంలో,బేతంచెర్ల మండల విస్తృత స్థాయి సమావేశము జరుగును. ఈ సమావేశములో వైస్సార్సీపీ ఐడి కార్డ్స్ పంపిణీ చేయబడును. కావున, ఈ సమావేశానికి బేతంచెర్ల మండలంలోని అన్ని కమిటీల సభ్యులు హాజరు కావలెను. మరియు కౌన్సిలర్లు ,ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ వార్డు మెంబర్లు, వైస్సార్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు అందరూ తప్పనిసరిగా హాజరు కావలయునని కోరారు. వైఎస్ఆర్ సిపి కార్యాలయం బేతంచెర్ల వారు శనివారం ప్రకటన ద్వారా తెలియ జేశారు.

# షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహణ



**కడప నంది పత్రిక ప్రతినిది సెప్టెంబర్ 18** ఖాజీపేట, వైఎస్ఆర్ కడప జిల్లా: మండల కేంద్రమైన ఖాజీపేట బస్టాండులో సూక్ష్మ నిర్మాణాల కళాకారుడు, కవి షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో ప్రముఖ తెలుగు కవి బోయి భీమన్న, రచయిత తాపీ ధర్మారావు జయంతి, సామాజిక సంస్కర్త నారాయణ గురు వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బోయి భీమన్న, తాపీ ధర్మారావు, నారాయణ గురు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజంలో సమానత్వం, సామాజిక చైతన్యం, సంస్కరణల కోసం వారు చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. వారి రచనలు, బోధనలు నేటి సమాజానికి కూడా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రచయిత షేక్ ఇంతియాజుద్దీన్, ఈ. మొహమ్మద్ హుస్సేన్, బొమ్మలయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువత భవితకు భరోసా.. దిశానిర్దేశం

## యువతతో ముచ్చటించిన మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, ఎంపీ బైరెడ్డి శబరి



**డోన్ : నంది పత్రిక సెప్టెంబర్ 19** డోన్ పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన "యువత భవితకు భరోసా" కార్యక్రమంలో డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువతతో వారు నేరుగా ముచ్చటించి వారి ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలు, ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. యువత తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచగా, అతిథులు వాటిని ఆసక్తిగా విని పలు ప్రశ్నలకు సమాధానాలు అందించారు. ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై విలువైన సూచనలు చేశారు. యువత తమ భవిష్యత్తు లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా యువతే దేశ భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొంటూ, ప్రతి యువకుడు తన ప్రతిభను సమాజ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, వారి భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే వేదికగా ఈ కార్యక్రమం నిలిచిందన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వినాయక చవితి నవరాత్రుల వేడుకలు..

## అన్నప్రసాద వితరణ కార్యక్రమాల్లో పాల్గొన్న కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డెప్పగారి మాధవి గారు.



వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా కడప నగరంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న పలు అన్నప్రసాద వితరణ కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్, కడప శాసనసభ్యురాలు శ్రీమతి రెడ్డెప్పగారి మాధవి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నగరంలోని ఎర్రముక్కపల్లి బాలవికాస్ స్కూల్ వద్ద శ్రీ వరసిద్ధి వినాయక కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో, అలాగే మోచంపేట మసీమా సర్కిల్ వద్ద శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. అనంతరం నిర్వాహకులను, కమిటీ సభ్యులను అభినందిస్తూ.. ఆ విఘ్నేశ్వరుని కృపాకటాక్షాలతో కడప నగర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమానికి ప్లేట్లు, గ్లాసుల వితరణ



**డోన్ : నంది పత్రిక , సెప్టెంబర్ 19:** కర్నూలు పట్టణానికి చెందిన సగినేల మదన్ మోహన్ వనితా వాణి దంపతుల ముద్దుల కుమార్తె సగినేల ఖుషి క్వియన పుట్టినరోజు సందర్భంగా ఆదరణ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, తమ కుమార్తె పుట్టినరోజును పురస్కరించుకొని వృద్ధులకు ఉపయోగపడే వస్తువులను అందించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులు దాత కుటుంబ సభ్యులను ఆశీర్వదించి, వారి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని దీవించారు. ప్రార్థనా సమయం మినిస్ట్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు జానా ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రజలు తమ ఇళ్లలో జరిగే పుట్టినరోజులు, వివాహాలు, ఇతర శుభకార్యాల సందర్భంగా ఆదరణ వృద్ధాశ్రమాన్ని జ్ఞాపకం చేసుకొని, వృద్ధులకు అవసరమైన వస్తువులను అందించాలని కోరారు. వృద్ధుల సేవకు ముందుకు వచ్చిన దాత కుటుంబానికి ఆశ్రమ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# విశ్వనగర్ నూతన బ్రిడ్జి నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

**శ్రీరామ టాకీస్ పక్కన విశ్వనగర్ బ్రిడ్జితో తీరనున్న రాకపోకల కష్టాలు: మంత్రి ఫరూక్**

**నంద్యాలలో త్వరలో విశ్వనగర్ నూతన బ్రిడ్జి పనులు: క్షేత్రస్థాయిలో మంత్రి ఫరూక్ పరిశీలన**



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 19 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణ పరిధిలోని శ్రీరామ టాకీస్ పక్కనుంచి విశ్వనగర్‌కు రాకపోకలు సాగించేందుకు వీలుగా నూతనంగా నిర్మించతలపెట్టిన బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనలు, క్షేత్రస్థాయి పరిస్థితులను రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజలు విశ్వనగర్ వెళ్లేందుకు పడుతున్న రవాణా ఇబ్బందులను గమనించిన మంత్రి, బ్రిడ్జి నిర్మాణ ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ప్రజల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పటిష్టమైన ప్రణాళికతో చాము కాల్వపైన బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల పట్టణ సర్వతోముఖాభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. శ్రీరామ టాకీస్ సమీపం నుంచి విశ్వనగర్‌కు చాముకాలువ పైన ఈ నూతన బ్రిడ్జి పూర్తయితే పరిసర ప్రాంత ప్రజల ప్రయాణ కష్టాలు శాశ్వతంగా తొలగిపోతాయన్నారు. పనులను వేగవంతం చేసి, నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, చంద్రారెడ్డి, కళ్యాణ్, టిడిపి జిల్లా ఆఫీస్ సెక్రటరీ రాజేష్ (బుజ్జి), అక్బర్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# తిరుమల లడ్డూ లో జంతువుల కొవ్వు కలువలేదనటం తో కూటమి విష ప్రచారం తేటతెల్లమైంది.

**వై.ఎస్. జగన్ కు చంద్రబాబు,పవన్,లోకేష్ లు బహిరంగ క్షమాపణలు చెప్పాల్సిందే.**

**శ్రీ వేంకటేశ్వరుని తో ఆటలాడినోళ్ళకు పుట్టగతులుండవ్.**

**వీరందరికి తగిన సమయంలో శ్రీ వేంకటేశ్వరుడు శిక్ష వేస్తాడు.**

**తీవ్రస్థాయిలో విరుచుక పడ్డ వైఎస్సార్ సిపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం.**

**కడప నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 18** శ్రీ వేంకటేశ్వర స్వామికి ప్రపంచ వ్యాపితంగా ఉన్న కోట్లాదిమంది బక్తులకు అతి ప్రీతి పాత్రమైన తిరుమల లడ్డూ లో జంతువుల కొవ్వు కలువలేదని భారతదేశంలోని హిందువులంతా ఏక కంఠంతో చెప్పినా వినకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్,లోకేష్,కూటమి నేతలంతా విషప్రచారం చేయడంతో కేంద్ర ప్రభుత్వశ్రీ సిబీఐ,ఈడి విచారణ కు ఆదేశిస్తే ... తిరుమల పవిత్రమైన లడ్డూ లో జంతువుల కొవ్వు కలువనేలేదని,జంతువుల కొవ్వు కలిసిందనేందుకు ఎలాంటి ఆధారాలు లేవని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్(ఈడి) తేల్చిచెప్పిందని,సంచలన ప్రకటన చేసిందని... దీంతో కూటమి నేతల విషప్రచారం, గోబెల్స్ కు మించిన ప్రచారం అబద్ధానికి నిలువుటద్దంగా నిలిచిందని వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి తీవ్ర స్థాయిలలో విరుచుకపడ్డారు.కడప నగరంలోని వైయస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో శనివారం సాయంత్రం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, వైయస్సార్ సీపీ నీ దెబ్బ తీసేందుకు ఎంతకైనా దిగజారి,నిసిగ్గుగా ప్రపంచ వ్యాపితంగా ఉన్న కోట్లాదిమంది శ్రీ వేంకటేశ్వరస్వామి భక్తుల మనోబావాలను దెబ్బ తీస్తూ తిరుమల లడ్డూ లో జంతువుల కొవ్వు కలిసిందని ఊరు -వాడ, పట్టణం-నగరాలు తిరుగుతూ...మెట్లు కడుగుతూ విష,గోబెల్స్ కు మించి ప్రచారం చేస్తూ సీఎం చంద్రబాబు,పవన్,లోకేష్, కూటమి నేతలంతా పనిగట్టుకుని చేసింది నూరు శాతశీ అబద్ధమని తేట తెల్లమైందని ఆయన మండిపడ్డారు.అఖిలాంధ్రకోటి బ్రంహ్మాండ నాయకుడు శ్రీ వేంకటేశ్వర స్వామితో ఆట లాడిన చంద్రబాబు,పవన్ లోకేష్,కూటమి నేతలకు పుట్టగతులు ఉండవని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.చంద్రబాబు, పవన్,లోకేష్,కూటమి నేతలంతా వై.ఎస్.జగన్ కు, వైయస్సార్ సిపీ కి,ప్రపంచ వ్యాపితంగా ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి కోట్లాది మంది భక్తులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.రాజకీయాల కోసం కూటమి నేతలు ఎంతకైనా




దిగజారుతారనేందుకు తిరుమల లడ్డూ ఉదాంతం ఒక ప్రత్యక్ష సంఘటన అని ఆయన తేల్చి చెప్పారు. గతంలో సిబీఐ సిట్ కూడా దర్యాప్తు చేసి జంతువుల కొవ్వు కలువ లేదని నివేదిక ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.కూటమి నేతలకు పాపం పండిందని కలియుగ దైవం శ్రీ వేంకటశ్వరుడు వీరికి తగిన సమయం లో కోలుకోలేని శిక్ష వేస్తారని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలతో కూటమి నేతల చరిత్ర నాన్నా పులి లా తయారై ఎ ఒక్కరూ నమ్మరు గాక నమ్మరని రెడ్యం స్పష్టీకరించారు.

# జర్నలిస్టుల రైల్వే పాసులు పునరుద్ధరించాలి

**ఎంపీకి ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల పరిరక్షణ సమితి వినతి**



**డోన్ : నంది పత్రిక సెప్టెంబర్ 19** జర్నలిస్టులకు గతంలో అమలులో ఉన్న రైల్వే పాస్‌లను కరోనా సమయంలో రద్దు చేశారని, వాటిని వెంటనే పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల పరిరక్షణ సమితి డోన్ శాఖ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు డోన్ నియోజకవర్గ ఎంపీకి వినతిపత్రం సమర్పించారు.జర్నలిస్టుల సంక్షేమంతో పాటు ప్రజా రవాణాకు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రంలో కోరారు. కేంద్ర ప్రభుత్వ హెల్త్ స్కీమ్‌లను జర్నలిస్టులకు వర్తింపజేసేలా కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.కేంద్రీయ విద్యాలయాల్లో జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన పిల్లలకు 25 శాతం సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులకు స్థలాలు కేటాయించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గృహ నిర్మాణాలను మంజూరు చేసి ప్రభుత్వమే నిర్మించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టు సహజ మరణం చెందిన సందర్భంలో ప్రమాద బీమా తరహాలో సహజ మరణ బీమా పథకాన్ని అమలు చేసి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అలాగే గతంలో నడిచిన కర్నూలుమచిలీపట్నం, కర్నూలుకాకినాడ ఎక్స్‌ప్రెస్ రైళ్లను పునరుద్ధరించాలని కోరారు. ఈ రైళ్లు రద్దు కావడంతో ఉద్యోగులు, వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, యువత, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కర్నూలుకాచిగూడ ఎక్స్‌ప్రెస్ రైలును డోన్ రైల్వే స్టేషన్ వరకు పొడిగించాలని, హుబ్లీవిజయవాడ, కాచిగూడయశ్వంత్‌పూర్ మధ్య గతంలో నడిచిన ప్యాసింజర్ రైళ్లను తిరిగి ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేశారు. కరోనా సమయంలో రద్దైన రైళ్లను పునరుద్ధరిస్తే ప్రజలక

# కార్మికుల హక్కులు కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు అమలు లేదు**

**ఏఐటియుసి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రాజారెడ్డి**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను సంస్కరణల పేరుతో కార్పొరేట్ సంస్థలకు అనుగుణంగా అమలు చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రాజారెడ్డి విమర్శించారు. శనివారం నాడు ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎన్ కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ జె రాజారెడ్డి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కనీస వేతనాలు, సమ్మె చేసే హక్కు ఉద్యోగ భద్రత కార్మికుల కనీస అవసరాల చట్టం సమాన పనికి సమాన వేతనాలు వివిధ చట్టాలు సాధించుకుంటే నేడు కేంద్ర ంలో ఉన్న మోడీ ప్రభుత్వం సంస్కరణల పేరుతో 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుక రావడం సిగ్గుచేటని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్స్ యాజమాన్యాలకి అనుగుణంగా ఉన్నాయని కార్మికులు సమ్మె చేసే హక్కును కోల్పోవడంతో పాటు కనీస వేతనాలు అమలు చేయాలని యాజమాన్యాన్ని ప్రశ్నించలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నీ మూసివేస్తూ కార్పొరేటీకరణకు అగ్ర పీఠం వేయడం నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడంతో దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించే కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వాలు పతనం తప్పదని హెచ్చరించారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం కార్మికుల ఐక్యం చేస్తూ ఐక ఉద్యమాలకు సిద్ధమవుతామని కార్మిక లోకం తమకు జరుగుతున్న అన్యాయంపై తిరుగుబాటుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించకపోవడంతో పాటు అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఒప్పంద కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసి వారిని ఆదుకోవాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఒప్పంద కార్మికుల సమస్యల పట్ల ఈనాడు చర్చించకపోవడంతో అతి తక్కువ వేతనాలతో పనిచేస్తూ తమ కుటుంబాలను పోషించడంలో తీవ్ర ఇబ్బందులు




పడుతున్నారని ఆరోపించారు. దేశంలో నిత్యవసర వస్తువుల ధరలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు ఇంటి అద్దెలు పెరుగుతున్న నేపథ్యంలో సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వడమే సరైన నిర్ణయం అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంఘాలతో చర్చించి వాటిని అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ మునెప్ప రాష్ట్ర సీనియర్ నాయకులు ఎన్ మనోహర్ మాణిక్యం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ లెనిన్ బాబు ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ ఈశ్వర్ నగర అధ్యక్షులు జి చంద్రశేఖర్ జిల్లా నాయకులు ఓబి నాగరాజు, కే తిమ్మ గురుడు, పులగం మద్దిలేటి, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి జనసేనలోకి భారీగా చేరికలు

**జనసేన ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింతా సురేష్, కోడుమూరు జనసేన నాయకులు సంధ్యా విక్రమ్ కుమార్**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** గూడూరు మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో వైసీపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. వైసీపీ ప్రధాన కార్యదర్శి, జిల్లా దళిత నాయకుడు సుభాకర్, 15వ వార్డు కౌన్సిలర్ బజారి, నాయకులు దేవదాసు, జాన్, బెళగల్ నాగేష్, మారెప్ప, కొత్తకోట జాన్ తదితరులతో పాటు సుమారు 100 కుటుంబాలు జనసేనలో చేరికలు జరిగాయి ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ కోఆర్డినేటర్ చింతా సురేష్ నేతృత్వంలో, నియోజకవర్గ నాయకుడు సంధ్యా విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని సాయి వసంత్ కాంప్లెక్స్ జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం వారికి చింతా సురేష్ బాబు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుభాకర్ మాట్లాడుతూ.. వైసీపీ ఆవిర్భావం నుంచి వివిధ హోదాల్లో పార్టీ కోసం పనిచేసినప్పటికీ తనకు తగిన గుర్తింపు లభించలేదని అన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేన సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో జనసేన బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు.సంధ్యా విక్రమ్ కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని కోరారు. చింతా సురేష్ మాట్లాడుతూ గూడూరు, కోడుమూరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి కోర్పొరేషన్ డైరెక్టర్ తొౌళ్ల మంజునాథ్ జనసేన ఐటీ కోఆర్డినేటర్ తిరుమల్, నాయుడు, గూడూరు జనసేన నాయకులు టి.ఎస్. అశోక్, మహానంది రెడ్డి, కుమార్, మనోహర్, లక్ష్మన్న తదితరులతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 11639 పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకి నోటిఫికేషన్ విడుదల చేయాలి

**సెప్టెంబర్ 21న రాష్ట్ర వ్యాప్త ఆందోళన జయప్రదం చేయండి ఏ ఐ వై ఎఫ్**




**కర్నూల్ సిటీ నంది పత్రిక** రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత అసెంబ్లీ సమావేశాల్లో చెప్పిన విధంగా 11639 పోస్టులకి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21న రాష్ట్ర వ్యాప్తంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జరిగే ఆందోళన జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు పిలుపునిచ్చారు శనివారం నాడు స్థానిక సి ఆర్ భవన్ నందు ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు బి నాగరాజు, ఏం బిషన్న లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ 2025 మార్చిలో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రంలో పోలీస్ శాఖలో 20వేల పోస్టులు పైగా ఖాళీగా ఉన్నాయని వాటి భర్తీ కోసం మొదటగా 11639 ఎస్సై, కానిస్టేబుల్ పోస్టుల భర్తీ కోసం ఆర్థిక శాఖ అనుమతికి పంపిస్తున్నామని అనుమతులు వచ్చిన వెంటనే నోటిఫికేషన్ విడుదల చేస్తామని అసెంబ్లీలో ప్రకటించి అనేక నెలలు కాలయాపన చేసిన తర్వాత నిరుద్యోగులు యువజన సంఘాలు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటలను పక్కకు నెట్టి కేవలం 2050 పోస్టులకి నోటిఫికేషన్ సెప్టెంబర్ 16వ తేదీన విడుదల చేయడం నిరుద్యోగులను ముఖ్యంగా ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థులను మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు ఎన్నికలకు ముందు ప్రభుత్వ శాఖల్లో లక్షలకు పైగా ఖాళీలు ఉన్నాయని ఎన్నికల తర్వాత అసెంబ్లీ సాక్షిగా ఖాళీలు ఉన్నాయని చెప్పి అధికారం చేపట్టి రెండున్నర సంవత్సరాలు అయితా ఉన్న ఎందుకు భర్తీ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు, కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యాన్ని విడనాడి అసెంబ్లీ సాక్షిగా చెప్పిన ప్రకారం 11639 పోస్టులకి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీన సోమవారం నాడు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నాల నిర్వహించాలని పిలుపు ఇవ్వడం జరుగుతుందని, ఇందులో భాగంగా కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు కూడా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తున్నామని ఈ ధర్నాలో అధిక సంఖ్యలో నిరుద్యోగులు ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థులు పాల్గొని ప్రభుత్వం మెడలు వంచి నోటిఫికేషన్లు సాధించుకోవడానికి జరిగే పోరాటంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో నగర నాయకులు రవితేజ, శివ తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలపై పోరుబాట: ఏఐఎస్ఎఫ్

**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూలు జిల్లాలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి పరిష్కారం కోసం కార్యాచరణ చేపట్టనున్నట్లు అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐ ఎస్ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రంగస్వామి తెలిపారు.



శనివారం కర్నూలు నగరంలో ఉన్న చంద్ర రాజేశ్వరరావు (సి ఆర్ ) ఆఫీస్ నందు ఏ ఐ యస్ యఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రంగస్వామి మాట్లాడుతూ సెప్టెంబర్ 21 నుంచి 30 వరకు అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్ల సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర సంక్షేమ హాస్టళ్లను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, హాస్టళ్లలోని వాస్తవ పరిస్థి తులను పరిశీలిస్తామని తెలిపారు. భోజనం నాణ్యత, మెస్ మెనూ అమలు, తాగునీరు, వసతి గదులు, విద్యుత్, ఫ్యాన్లు, లైట్లు, మరుగుదొడ్లు, స్నానపు గదులు, పారిశుద్ధ్యం, స్టడీ అవర్స్, పాఠ్యపుస్తకాలు, విద్యా సామగ్రి తదితర అంశా లను పరిశీలిస్తామని పేర్కొన్నారు. తక్కువ మెస్ బిల్లుల కారణంగా విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతపై ప్రభావం పడకుండా ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలన్నారు. అన్ని సంక్షేమ హాస్టళ్లకు శాశ్వత సొంత భవనాలు నిర్మించి, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గదులు, మరుగుదొడ్లు, తాగునీరు, వంటశాల, భోజనశాల తదితర సౌకర్యాలను కల్పిం చాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు కేవలం వసతి కల్పించడం మాత్రమే కాకుండా వారి చదువుకు అనుకూలమైన నాణ్యమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శి సి.అశోక్ ఎస్.అభిషేక్ జిల్లా సమితి సభ్యులు మధు వి. వీరంజినేయులు,నగర నాయకులు చెర్రీ, వెంకటేష్, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూల్ సిటీ నందిపత్రిక** పేదల సంక్షేమం, ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎంపీ బస్తిపాటి నాగరాజు తెలిపారు..పంచలింగాల గ్రామంలోని తన నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్దిదారులకు మంజూరైన రూ.11,97,287 విలువ గల చెక్కులను ఆయన పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు...



# బండి ఆత్మకూరులో నాలుగవ రోజు వీఆర్ఏల సమ్మె

**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 19** :రెండేళ్లు గడిచినా సమస్యలు పరిష్కారం కాలేదంటూ బండి ఆత్మకూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట 4వ రోజు వీఆర్ఏల సమ్మె కార్యక్రమాన్ని నిర్వహించారు. వేతన పెంపు లేదు.. పదోన్నతులు లేవు.. సమస్యలకు శాశ్వత పరిష్కారం లేదు.. మరి తమ బతుకులు ఎలా సాగించాలంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.వీఆర్ఏల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దన్న, నంద్యాల జిల్లా అధ్యక్షుడు, నారాయణ, బండి ఆత్మకూరు మండల అధ్యక్షుడు బి . శేషు, మాట్లాడుతూ.. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతోనే సమ్మెకు దిగాల్సి వచ్చిందని అన్నారు. తెలంగాణ తరహాలో పే స్కేల్ అమలు చేయాలని, అర్హులైన వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషించుకోవడం, కూడా భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పని మాత్రం పెరుగుతోంది.. జీతం మాత్రం పెరగడం లేదని మండిపడ్డారు."హామీలతో మా కడుపులు నిండవు.. మా కుటుంబాలు బతకాలంటే న్యాయమైన వేతనం, పదోన్నతులు కావాలి" అంటూ వీఆర్ఏలు ప్రభుత్వాన్ని నిలదీశారు. తమ ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వీఆర్ఏ జేఏసీ నాయకులు హెచ్చరించారు.



# స్వచ్ఛతలో మార్పునకు ప్రజలే కీలకం

**జిల్లా కలెక్టర్, నగరపాలక ప్రత్యేక అధికారిణి డాక్టర్ ఏ.సిరి, ఐఏయస్**

**బల్క్ వేస్ట్ జనరేటర్స్ ప్రాసెసింగ్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవాలి**

**నెల రోజులపాటు జిల్లాలో స్వచ్ఛత కార్యక్రమాలు**

**జివిపిలను గుర్తించి ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నాం**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లాలో పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించి అధికార యంత్రాంగం వినూత్న ఆలోచనలతో శాయశక్తులా పనిచేస్తోందని, మరింత మెరుగ్గా మార్పునకు ప్రజల సహకారం కీలకమని జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిణి డాక్టర్ ఏ.సిరి, ఐఏయస్ పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛత హీ సేవ, స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా కెసి కెనాల్ వినాయక ఘాట్ వద్ద కమిషనర్ చల్లా ఓబులేసు, ఆర్డీవో సందీప్ కుమార్‌లతో కలిసి స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అధికారులు, సిబ్బందిచే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మన నగరాన్ని పరిశుభ్రంగా, అందంగా ఉంచడంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో కీలకమన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, తడిపొడి చెత్తను వేర్వేరుగా అందిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలన్నారు. ప్రజల సహకారం, భాగస్వామ్యంతోనే స్వచ్ఛతలో శాశ్వతమైన మార్పు సాధ్యమవుతుందన్నారు. మన నగరం కోసం.. మన ఆరోగ్యం కోసం.. స్వచ్ఛతను మన బాధ్యతగా తీసుకుందామని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ తరహాలో స్వచ్ఛ భారత్ మిషన్ స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని ప్రతి ఏటా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు చేపడుతుందన్నారు. బల్క్ వేస్ట్ జనరేటర్స్‌కు అవగాహన కార్యక్రమం నిర్వహించామని, వారు వెంటనే ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే భారత ఉన్నత న్యాయస్థానం మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడబడితే అక్కడ చెత్త వేయడం ద్వారా చివరికి చెత్త ఎక్కడికి వెళ్తుందో ఆలోచించాలని, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గార్గేయపురం డంప్‌యార్డులో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్, ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్‌లను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అధికార యంత్రాంగం తరపున పూర్తిస్థాయి ప్రయత్నాలు చేస్తున్నామని, ప్రజలు సైతం తమ వంతు సహకారం అందించాలని సూచించారు. మన ఊరు బాగుంటేనే మనకు పేరు అనేది ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలని సూచించారు. అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని, స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. విద్యా దశ నుంచే స్వచ్ఛతకు అలవాటు చేయాలన్నదే తమ ఉద్దేశమన్నారు. త్రిబుల్ ఆర్ సెంటర్ల వినియోగం, వ్యర్థాల వేరు చేయడం, పునర్వినియోగం వంటి అంశాలను విద్యార్థులకు నేర్పిస్తున్నామన్నారు. కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా నగరంలో నెల రోజులపాటు వివిధ స్వచ్ఛత కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, విద్యార్థులు, యువత, స్వచ్ఛత కార్మికులు, స్వయం సహాయక సంఘాలు, వివిధ సంస్థలను భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన పెంచడంతో పాటు, ప్రతి ఒక్కరిలో బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించడమే కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమన్నారు. నగరంలోని చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని, గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లను దశలవారీగా తొలగించి పరిశుభ్రమైన ప్రాంతాలుగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించడం, చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా చూడటం, త్రిబుల్ ఆర్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవడంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, స్వచ్ఛత అనేది కేవలం పారిశుద్ధ్య సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కమిషనర్ సూచించారు. పరిశుభ్రమైన నగరం కోసం ప్రజలు తమ ఇళ్ల నుంచే మార్పును ప్రారంభించాలని, చెత్తను సరైన విధానంలో అందిస్తూ నగరపాలక సంస్థకు సహకరించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతోనే కర్నూలు నగరాన్ని మరింత పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దగలమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, సానిటరీ సూపర్వైజర్ రమేష్ బాబు, ఇంస్పెక్టర్లు ఫరుక్, జిలాని, స్వచ్ఛ సర్వేక్షన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




# కర్నూలు వినాయక ఘాట్‌పై లోకేష్ ప్రశంసలు

**వినాయక ఘాట్ రూపాంతరంపై ప్రశంస**

**మంత్రి టీజీ భరత్, కలెక్టర్, కమిషనర్ కృషికి అభినందనలు**

**అధికార యంత్రాంగాన్ని అభినందించిన లోకేష్**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలోని వినాయక ఘాట్ అభివృద్ధి, రూపాంతరంపై రాష్ట్ర సమాచార సాంకేతికత, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, మానవ వనరుల అభివృద్ధి (విద్య), రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రశంసలు కురిపించారు. నగరంలోని వినాయక ఘాట్ వద్ద గత నాలుగు నెలలుగా చేపట్టిన పారిశుద్ధ్య, అభివృద్ధి పనులకు సంబంధించిన వీడియోను కర్నూలు నగరపాలక సంస్థ ప్రత్యేకంగా రూపొందించి శుక్రవారం సామాజిక మాధ్యమాల్లో విడుదల చేసింది. ఈ వీడియోను శనివారం మంత్రి నారా లోకేష్ ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వేదికల్లో రీ–అప్‌లోడ్ చేసి, మంత్రి టీజీ భరత్, కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, కమిషనర్ చల్లా ఓబులేసుతో పాటు అధికార యంత్రాంగాన్ని అభినందించారు. చెత్తతో నిండిన ప్రాంతం నుంచి పరిశుభ్రమైన, అందమైన, అభివృద్ధి చెందిన వినాయక ఘాట్‌గా మారడం అభినందనీయమని మంత్రి నారా లోకేష్ కొనియాడారు. కేంద్రీకృత పాలన, ప్రాథమిక అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తే ఎలాంటి మార్పు సాధ్యమవుతుందో కర్నూలు వినాయక ఘాట్ రూపాంతరం చూపిస్తోందన్నారు.



ఈ మార్పు కోసం కృషి చేసిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసుతో పాటు మొత్తం అధికార యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. రాజకీయ నాయకత్వం స్థానిక పరిపాలనా యంత్రాంగంతో కలిసి పనిచేస్తే అద్భుతమైన మార్పులు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. పరిశుభ్రంగా మారిన ప్రజా ప్రదేశాలను ఇకపై కూడా పరిశుభ్రంగానే ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఈ అందమైన మార్పును కాపాడుకోవడంలో ప్రజలు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. కాగా, నాలుగు నెలల క్రితం కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన చల్లా ఓబులేసు తొలుత జేసీబీలతో పెద్ద ఎత్తున చెత్తాచెదారాన్ని తొలగింపజేశారు. అనంతరం ఘాట్ వద్ద సీసీ రహదారి, మెట్లు, బండ్, డ్రెయిన్, రాతి నిర్మాణాలు, ఫెన్సింగ్ ఏర్పాటు చేయించారు. కేసీ కెనాల్‌లో పేరుకుపోయిన గుర్రపుడెక్క మొక్కలను తొలగింపజేయడంతో పాటు ఘాట్ పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించారు. కెనాల్‌లో చెత్త వేయకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, చెత్త సేకరణ ట్రాలీలను అందుబాటులో ఉంచారు. దీంతో గతంలో చెత్తాచెదారంతో నిండిపోయిన ప్రాంతం ప్రస్తుతం పరిశుభ్రంగా, సుందరంగా రూపాంతరం చెందింది. ఈ మార్పులకు సంబంధించిన ప్రత్యేక వీడియోను కర్నూలు నగరపాలక సంస్థ రూపొందించి శుక్రవారం సామాజిక మాధ్యమాల్లో విడుదల చేయగా, శనివారం మంత్రి నారా లోకేష్ ఆ వీడియోను తన సామాజిక మాధ్యమ ఖాతాల్లో రీ–అప్‌లోడ్ చేసి అభినందించడం విశేషం.

# వినాయక నిమజ్జనం సందర్భంగా డిజె సౌండ్ ను రద్దు చేయాలి,,

**కర్నూల్ డిఎస్పీ ని కలిసిన సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** డిజె సౌండ్ వద్దు !మైకు పాటలే ముద్దు!!ప్రైవేట్ ఆల్బమ్ పాటలు వద్దు! వినాయకుడు భక్తి పాటలు ముద్దు!! అన్న నినాదంతో శనివారం ఉదయం 11 గంటలకు సిపిఐ కర్నూల్ నగర సమితి ఆధ్వర్యంలో సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి నాయకత్వంలో కర్నూల్ డిఎస్పి రాఘవేంద్ర ని కలిసి వినాయక నిమజ్జనం సందర్భంగా డిజె సౌండ్స్ రద్దు చేయాలని సిపిఐ నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది డి.ఎస్.పి ని కలిసిన వారిలో అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కె శ్రీనివాసులు సిపిఐ నగర సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు బీసన్న కిట్టు నల్లన్న వెంకటేష్ గిడ్డమ్మ చింతల కుమార్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రంగస్వామి డీఎస్పీ ని కలిసిన వారిలో ఉన్నారు

నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి డీఎస్పీ రాఘవేంద్ర సార్ తో మాట్లాడుతూ కర్నూల్ నగరంలో వినాయక చవితి సందర్భంగా తొమ్మిది రోజులపాటు మంచి భక్తిశ్రద్ధలతో పూజించుకొని తొమ్మిది రోజుల పూజల అనంతరం వినాయకుడు నిమజ్జనం కోసం తరలి వెళుతుంది ఈ సందర్భంగా నగరంలోని యువత వినాయకుల ముందు డిజె సౌండ్ సిస్టంతో వినాయకుని తరలిస్తారు ఈ సందర్భంగా యువత మద్యం సేవించి చిందులు వేస్తున్న సందర్భంగా మద్యం తాగిన మైకంలో గొడవలు పెట్టుకుని కొట్టుకోవడం జరుగుతుంది ఇలాంటి గొడవలు పెరిగి పెద్దయి లా అండ్ ఆర్డర్ సమస్య వచ్చే పరిస్థితి ఉన్నది కావున తమరు కలుగజేసుకొని డీజే సౌండ్ పెట్టకుండా మైకులు పెట్టుకుని భక్తిశ్రద్ధలతో వినాయకుని పాటలతో ఊరేగింపు చేసి వినాయక నిమజ్జనం చేయడం ద్వారా అందరికీ మంచిది మేళ తాళాలతో ఊరేగింపు చేయడం ద్వారా మన సాంప్రదాయాన్ని బతికించుకున్న వాళ్ళం అవుతాము డిజె సౌండ్ పెట్టడం ద్వారా హార్ట్ పేషంట్లకి చాలా ప్రమాదం సామాన్య జనానికి ఈ సౌండ్ ఎక్కువగా ఉండడంతో సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగడమే కాకుండా వినికిడి ప్రాబ్లం వచ్చే ప్రమాదం ఉన్నదని డాక్టర్లు సూచిస్తున్నారు కావున డీజే వద్దు మైకే ముద్దు అని తమరు ప్రచారం చేయడం ద్వారా కొద్దిగా అయినా మార్పు రావడానికి అవకాశం ఉన్నది పెద్దలైన తమరు ఆ వైపున కృషి చేయగలరని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా డి.ఎస్.పి ని కోరడం జరిగినది డీఏస్పీ మాట్లాడుతూ కచ్చితంగా మీరు ఇచ్చిన ఈ వినతి పత్రంపై తగు చర్యలు తీసుకొని డిజె సౌండ్ లేకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తామని వినాయక భక్త బృందం వారు కూడా ఇతరులకు ఇబ్బంది లేకుండా వినాయకుడి భక్తి పాటలతో ఊరేగింపు చేపట్టాలని ప్రజలకు సూచిస్తామని నగరంలోని యువత కూడా ఆలోచన చేసి మన సాంప్రదాయాలను కాపాడాలని మా వంతు ప్రయత్నం చేస్తామని సిపిఐ నాయకులకు హామీ ఇవ్వడం జరిగినది.




# టికెట్ అడిగిన టీటీఈ.. బట్టలు చించుకుని యువతి హల్‌చల్..!

రైలులో టికెట్ లేకుండా ప్రయాణిస్తూ పట్టుబడిన ఓ యువతి చేసిన హంగామా ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. టికెట్ చూపించమని కోరిన టీటీఈ పైనే సదరు యువతి వేధింపుల ఆరోపణలు చేస్తూ నానా రభస చేసింది. బీహార్‌లోని దానాపూర్ నుంచి సికింద్రాబాద్ వస్తున్న రైలులో ఈ ఘటన చోటుచేసుకుంది. టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న సదరు యువతిని టీటీఈ టిక్కెట్ అడగడంతో ఆమె ఒక్కసారిగా ఆగ్రహానికి గురైంది. టీటీఈని బెదిరించడమే కాకుండా, తన దుస్తులను తానే చించుకుని, ఆయన తన పట్ల అసభ్యంగా ప్రవర్తించాడంటూ గట్టిగా అరుస్తూ హైడ్రామా సృష్టించింది. అయితే, ఈ ఘటన మొత్తాన్ని తోటి ప్రయాణికులు తమ మొబైల్ ఫోన్లలో వీడియో తీయడంతో ఆమె నాటకం బట్టబయలైంది. సమాచారం అందుకున్న రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్) సిబ్బంది

అక్కడికి చేరుకుని, వీడియో ఆధారాలను పరిశీలించి యువతిదే తప్పని నిర్ధారించారు. అనంతరం ఆమెకు రూ.1,000 జరిమానా విధించి వదిలిపెట్టారు. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా చక్కర్లు కొడుతోంది.

# నంద్యాల జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

**-సెప్టెంబర్ 21వ తేదీన నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలిరండి**



**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 19 . (నంది పత్రిక ):**ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడినందువల్ల నంద్యాల జిల్లాలో రైతాంగం సాగు చేసిన ఖరీఫ్ పంటలన్నీ పూర్తిగా ఎండిపోవడం వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతాంగా న్ని ఆదుకోవాలని మరియు పెట్టుబడి తో పాటు ముందస్తు కౌలు చెల్లించి నష్టపోయిన కౌలురైతులను, జిల్లాలో అత్యధికంగా భూములు బీడు భూములుగా ఉండి, సాగైనా పంటలుఎండిపోయి వ్యవసాయ పనులు లేక వలసలబాట పట్టిన కూలీలను ఆదుకునేందుకై తక్షణం ప్రభుత్వం నంద్యాల జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం , కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీన సోమవారం ఉదయం 11 గంటలకు కలెక్టర్ ఆఫీసు ముందు జరగబోతున్న ధర్నాలో జిల్లాలోని రైతులు ,కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలందరూ పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి .రామచంద్రుడు, జిల్లా ఉపాధ్యక్షుడు ఏ .సురేష్, జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వా.మార్క్ సంయుక్త ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. శనివారం నాడు నంద్యాలమండలంలోని కానాల, పాండురంగాపురం, హెచ్ కొట్టాల, బాబా నగర్ గ్రామాల్లో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి రామచంద్రుడు మాట్లాడుతూ జిల్లాలో 54% లోటు వర్షపాతం నమోదు కావటం, సాధారణంగా ఖరీఫ్ లో 220230 హెక్టార్ల సాగు కావాల్సి ఉండగా అధికారుల లెక్కల ప్రకారం 180760 హెక్టార్ల విస్తీర్ణంలో పంటలు సాగయ్యాయని, ఇందులో అత్యధికంగా మొక్కజొన్న, మినుము, సోయాబీన్, కంది, పత్తి, వరి పంటలు సాగయ్యాయి. వీటిలో ఒక లక్ష 25 వేల హెక్టార్ల వరకు ఏమాత్రం పంట చేతికి రాకుండానే ఎండిపోవడం వల్ల ఒక్కొక్క రైతు పైన హెక్టారుకు 30 వేల నుండి 50 వేల వరకు నష్టం వచ్చినది. వీటికి తోడు ముందస్తు కౌలు చెల్లించడం వల్ల రైతులతో పాటు కౌలు రైతులు అదనంగా నష్టపోయారు. సాగు అయిన భూమి ఎండిపోవడం, అధికంగా బిడు భూమిగా ఉండటం వల్ల వ్యవసాయ పనులు లేక కూలీలు వలసలు పోతున్నటువంటి పరిస్థితి ఉన్నది,కావున కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి నంద్యాల జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని, రైతుల కౌలు రైతుల అన్ని రకాల అప్పులను రద్దు చేయాలని, ఉచిత పంటలబీమా అందరికీ వర్తింపజేసి పరిహారం వెంటనే ఇవ్వాలని, ముందస్తు కౌలు చెల్లించిన వారి కౌలు డబ్బులు ప్రభుత్వమే చెల్లించాలని, ఉపాధి హామీ పథకం ద్వారా అందరికీ పని కల్పించాలని, ఉచితంగా పశుగ్రాసం సరఫరా చేయాలని, కరువు కూపన్లు పంపిణీ చేసి ఉచితంగా బియ్యం, నిత్యావసరవస్తువుల పంపిణీ చేసి బారిన పడిన ప్రజలను ఆదుకోవాలని కోరుతూ జరుగుతున్న ఆందోళనలో ప్రజానీకం అధిక సంఖ్యలోపాల్గొనాలని కోరారు.

# గుండ్రేవుల ప్రాజెక్టు కోసం పార్టీలకతీతంగా ఉద్యమించాలి

**కర్నూలు ప్రగతి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. శ్రీహర్ష**



**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లాకు ఎంతో కీలకమైన గుండ్రేవుల ప్రాజెక్టును పూర్తి చేసేందుకు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. శ్రీహర్ష పిలుపునిచ్చారు. గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తయితే సాగునీటితో పాటు తాగునీటి సమస్యకు కూడా శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. శనివారం కర్నూలు సమాచార శాఖ కార్యాలయ ఆవరణలో పాత్రికేయుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ గణపతిని ఎం. శ్రీహర్ష దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాత్రికేయ గణపతి సమితి సభ్యులు శ్రీహర్షను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎం. శ్రీహర్ష మాట్లాడుతూ.. గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తయితే కర్నూలు ప్రాంతానికి సాగునీటితో పాటు తాగునీరు కూడా పుష్కలంగా అందుబాటులోకి వస్తుందన్నారు. కేసీ కెనాల్‌కు సైతం సమృద్ధిగా నీరు అందే అవకాశం ఉంటుందని తెలిపారు. "ఒకప్పుడు నీటితో కళకళలాడాల్సిన ప్రాంతంలో నేడు మురికి నీటిలో వినాయక విగ్రహాల నిమజ్జనం చేసే పరిస్థితి రావడం బాధాకరం. గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తయితే ఈ పరిస్థితుల్లో మార్పు వస్తుంది. ప్రజల సాగు, తాగునీటి అవసరాలు తీరుతాయి" అని అన్నారు. గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తి చేయడంపై పాలకులు చిత్తశుద్ధితో ముందుకు రావాలని, అవసరమైతే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతులు, యువత కలిసి పార్టీలకతీతంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఎం. శ్రీహర్ష పిలుపునిచ్చారు. గుండ్రేవుల ప్రాజెక్టు సాధన కోసం ప్రజలంతా ఐక్యంగా ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు.

# గడివేముల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి: సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు

**ఎండిన పంటను చూపిస్తున్న దృశ్యం**



**నంది పత్రిక గడివేముల** నంద్యాల జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని మంచాలకట్ట గ్రామ పొలిమేరల్లో ఎండిపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ఈ ఏడాది వర్షాలు సరిగా కురవకపోవడంతో కొర్ర, జొన్న, వేరుశనగ పంటలు పూర్తిగా ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయలు అప్పు చేసి సాగు చేసిన రైతులు, దిగుబడి లేక పొలాలను గొర్రెలకు వదిలేస్తున్న దయనీయ పరిస్థితి నెలకొందన్నారు. వాగ్దానాలు నిలబెట్టుకోలేని కూటమి ప్రభుత్వం రైతులను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలని, పంట రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ, సోలార్ ప్రాజెక్టుల వంటి కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వం, ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 30 నెలలు కావస్తున్నా అలగనూరు రిజర్వాయర్ మరమ్మతులను పట్టించుకోలేదన్నారు. కనీసం రిజర్వాయర్‌ను బాగు చేసి ఉంటే పశువులకు, తాగునీటికి, మెట్ట పంటలకు ఉపయోగపడేదన్నారు. ఇప్పటికైనా వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లాలో తాగునీటి కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం స్పందించకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. రమేష్ బాబు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సోమన్న, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రజిత, సిపిఐ రైతు సంఘం నాయకులు మద్దిలేటి, రైతులు పాల్గొన్నారు.

## బేతంచెర్ల ఎంపీడీఓ కార్యాలయం లో ఆత్మీయ సన్మాన సభా కార్యక్రమం.

### పాల్గొన్న ఎంపీపీ, జడ్పిటిసి ఎంపీటీసీలు.అధికారులు.



బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.ఫజుల్ రహమాన్ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగ భూషణం రెడ్డి అధ్యక్షతన జిల్లా పరిషత్ సభ్యురాలు ఎం శివ లక్ష్మి మరియు మండలంలోని ఎంపీటీసిలతో ఆత్మీయ సన్మాన సభా కార్యక్రమము శనివారము నిర్వహించడం జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో రాబోతున్నాయి. ప్రస్తుతం ఈ సమావేశం చివరి మండల సర్వ సభ్య సమావేశం కాబోతుంది.ఈ ఐదు సంవత్సరాల కాల వ్యవదిలో, మండల ప్రజా వసరాలను,దృష్టిలో ఉంచుకొని మన మందరము మంచి కృషి చేయడం జరిగిందని, అభివృద్ధి విషయాలలో సహకరించిన మండల అభివృద్ధి అధికారికి, మండల స్థాయి అధికారులకు, జడ్పి టిసి మరియు ఎంపీటీసీలకు, కో అప్షన్ సభ్యుడుకు ఎంపీపీ బుగ్గన నాగ భూషణం రెడ్డి కృతజ్ఞతాభివందనాలు తెలుపుతూ,ముఖ్యంగా మా అన్న అగు , ఎపి.ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాధ్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఆకుంటిత దీక్షతో, మొక్కవోని ధైర్యంతో,పట్టుదలతో,డోన్ నియోజక వర్గంలోని బేతంచెర్ల,డోన్,ప్యాపిలి మండలాల అభివృద్ధిని, కనీ, వినని రీతిలో,అభివృద్ధి చేసి, చూపించడం జరిగింది అని అన్నారు. మాజీ మంత్రికి సభా ముఖంగా ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.ఎంపీడీఓ ఫజుల్ రహమాన్ మాట్లాడుతూ ఎంపీపీ మరియు ఎంపీటీసీలు,మండల స్థాయి అధికారులు కలిసి, మండల అభివృద్ధికి మంచి తొడ్పాటును అందించారని వారి సేవలను కొనియాడారు.అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆందరూ ఆత్మీయంగా మాట్లాడారు. బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతి నిధులకు పూల మాలలు వేసి సత్కరించడంతో, ఈ సర్వ సభ్య సమావేశం ఎంపీపీకి మరియు జడ్పిటిసి,ఎంపీటీసిలకు వీడ్కోలు పలికింది.

## రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో శ్రీ శాంతినికేతన్ విద్యార్థుల ప్రతిభ స్వర్ణ పతకాలు కైవసం





**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 19 ( నంది పత్రిక )** నంద్యాల క్రాంతినగర్‌లోని శ్రీ శాంతినికేతన్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులు రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు.శ్రీ సత్య సాయి జిల్లా అమెచ్యూర్ బేస్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పుట్ట పర్తిలోని రామలక్ష్మణ్ గ్రౌండ్‌లో సెప్టెంబర్ 11 నుంచి 14 వరకు 8వ రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలు ఘనంగా జరిగాయి. రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి 1,000 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో నంద్యాల జిల్లా జట్టు తరఫున శ్రీ శాంతినికేతన్ పాఠశాల 10వ తరగతి విద్యార్థులు సి. అరవింద్, కె. అజయ్ ప్రాతినిధ్యం వహించారు. ఈ టోర్నమెంట్‌లో నంద్యాల జట్టు సమష్టిగా రాణించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అరవింద్, అజయ్ బంగారు పతకాలను సొంతం చేసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ సుధాకర్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించి పాఠశాలకు, నంద్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావడం ఎంతో గర్వకారణమని ఆయన కొనియాడారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా వీరు రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు (పీఈటీ), సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 19 ( నంది పత్రిక )** నంద్యాల పార్లమెంట్ పరిధిలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫారసుల మేరకు మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం నంద్యాల బొమ్మలసత్రం లోని ఎంపీ కార్యాలయంలో బాధితులకు చెక్కులు అందజేశారు.నంద్యాల షేక్. అబ్దుల్ రసూల్ కు రూ. 65879 లు, పాణ్యం దూదేకుల సిద్ధమ్మ కు రూ. 31084 లు, పాణ్యం ముల్లా ఫయాజ్ ఉసెన్ కు రూ. 33625 లు, ఆళ్లగడ్డ కె. నాగిరెడ్డి కీ రూ. 22101లు, బనగానపల్లె ఎస్. బాల తిమ్మారెడ్డి (డెత్ ) కి రూ. 1,23,370 లు, డోన్ మలిరెడ్డి శ్రావణి కి రూ. 81238 లు, కోవెలకుంట్ల సుంకేసుల ప్రభావతి కి రూ. 77134 లు, నంద్యాల కోనేటి చిన్నమ్మ కు రూ. 74356 లు, మహానంది పసుపులేటి నాగప్రసాద్ కు రూ. 82984 లు, నంద్యాల కె. లక్ష్మిదేవి కీ రూ. 69846 లు, నంద్యాల శిరిగిరి త్రివేణి కీ రూ. 1,05,850 లు, పాణ్యం కె. వెంకటరెడ్డి కీ రూ. 42595 లు, నంద్యాల కుమ్మరి రామసుబ్బయ్య కు రూ. 69258 లు, పాణ్యం సయ్యద్ ఉసెన్ కు రూ. 68818 లు, నంద్యాల కె. గిరిజా బాయ్ కీ రూ. 33800 లు, నంద్యాల లక్ష్మి తులసి రెడ్డి (డెత్ ) కు రూ. 30795 లు, నంద్యాల పగిడేలా పాపిరెడ్డి కి రూ. 52800 లు, డోన్ ఎ. చంద్రశేఖర్ రెడ్డి కి రూ. 95185 లు, నంద్యాల షేక్. మౌలాలి కి రూ. 30000 లు, ఆళ్లగడ్డ పచ్చర్ల రాముడు కు రూ. 30000 లు, దీబగుంట్ల జి. విజయ నరసింహుడు కు రూ. 61441 లు, నందికొట్కూరు పి. రమణమ్మ కు రూ. 51811 లు, నంద్యాల ఎం. వెంకటసుబ్బన్న కు రూ. 1,20,962 లు, పాణ్యం జి. కృష్ణవేణి కి రూ. 70000 లు ఇలా మొత్తం 24 మందికి రూ. 15,24,932 లక్షల చెక్కులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న భాధితులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర

### కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ కే వెంకటేశ్వర్లు




**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ప్రతి మూడవ శనివారం నిర్వహించే స్వచ్ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ ముందు ప్రతిజ్ఞ చేసి, ఆసుపత్రికి వచ్చిన ప్రజలతో కలిసి న్యూ డయాగ్నస్టిక్ బ్లాక్ ముందు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రతి మూడవ శనివారం నిర్వహించే స్వచ్ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఆరోగ్యం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఆసుపత్రి పరిసరాలల్లో ఎక్కడ కూడా చేత వేయరాదని డస్ట్ బిన్స్ లో మాత్రమే వెయ్యాలి అని మరో సారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ తో పాటు డిప్యూటీ సూపరింటెండెంట్ డా లక్ష్మీ భాయ్ డిప్యూటీ సి యస్ ఆర్ ఎం ఓ డా వి. పద్మజ మరియు ఇతర ఆసుపత్రి అధికారులు నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

### కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్

### కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ , కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు ఆదేశాలు జారీ చేశారు.వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్భంగా శనివారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

## పోషకాహారంతోనే ఆరోగ్యం భద్రం

### ఆత్మకూరు అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా జాతీయ పోషణ మాసం

### ఆకుకూరలు, మునగాకు వంటకాలతో ప్రదర్శన



**నంది పత్రిక ఆత్మకూరు..** ఆత్మకూరులోని 6వ అంగన్వాడీ కేంద్రంలో (అర్జున్ కాలనీ) 9వ జాతీయ పోషణ మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లల తల్లులకు పౌష్టికాహార ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగంగా స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలతో ప్రత్యేక ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అంతేకాకుండా తల్లులకు వంటకాల పోటీలు నిర్వహించారు. మనకు తక్కువ ఖర్చుతో, సులభంగా లభించే ఆకుకూరలు మరియు మునగాకు వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. మునగాకుతో చేసిన వడలు మరియు వివిధ రకాల పోషకాలున్న వంటకాలను ప్రదర్శించారు.

**మునగాకు ఆరోగ్య ప్రయోజనాలు:**మునగాకులో క్యాల్షియం, విటమిన్–బి మరియు విటమిన్–సి అధికంగా ఉంటాయని తెలిపారు. ఇది పీచు పదార్థం (ఫైబర్) పుష్కలంగా కలిగి ఉండి మలబద్ధకాన్ని నివారిస్తుందని, కళ్ల నొప్పులను తగ్గించి కంటి చూపును మెరుగుపరుస్తుందని వివరించారు. రక్తంలో చక్కెర శాతాన్ని నియంత్రించడంతో పాటు, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో మునగాకు ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కోమల , అంగన్‌వాడీ టీచర్ బి. చంద్రకళ, ఆశా కార్యకర్త పర్వీన్ మరియు పెద్ద సంఖ్యలో తల్లులు, బాలింతలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ సంపూర్ణ పరిశుభ్రత స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర లక్ష్యం

### ప్రిన్సిపాల్ డాక్టర్ శామ్యూల్ డేవిడ్ రాజ్

**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 19 (నంది పత్రిక):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశానుసారం నేడు కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కో ఆర్డినేటర్ డాక్టర్ బోయిళ్ళ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో, ప్రిన్సిపాల్ డాక్టర్ శామ్యూల్ డేవిడ్ రాజ్ అధ్యక్షతన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంద్ర భాగంగా "శానిటేషన్ క్లిన్ నెస్" ప్రోగ్రాం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంపట్ల శ్రద్ధ, సమాజ పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్క విద్యార్థి బాధ్యత కలిగి ఉండాలన్నారు. తాము ఉన్న ప్రదేశాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకుంటూ గ్రామాలలో మురుగునీరు లేకుండా చూసుకోవాలని,అలాగే వ్యర్థ పదార్థాలు ఉన్నచోట బ్లీచింగ్ పౌడర్ ఉపయోగించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థుతో కలిసి పోరుమామిళ్ళను ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చడానికి అందరు కలసి కృషి చేయాలని కోరారు అనంతరం స్వర్ణాంధ్ర– స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రకాశ్ రావు, అధ్యాపకులు డాక్టర్ సులోచన, యన్ యస్ యస్ కోఆర్డినేటర్ చెన్నారెడ్డి,, డాక్టర్ మల్లిఖార్జున, డాక్టర్ సబిత, చెన్నరాయుడు, డాక్టర్ వెంకట రామిరెడ్డి,యంబడి ఈశ్వరయ్య ఇతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## కోటపాడు గ్రామంలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర



**సిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో శనివారం నాడు స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప, డిప్యూటీ ఎంపీడీవో అశ్విని కుమార్ మరియు టిడిపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు శకుంతలమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోటపాడు గ్రామంలో ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు. అశ్విని కుమార్ మాట్లాడుతూ పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించాలని పిలుపునిచ్చారు. టిడిపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు శకుంతలమ్మ మాట్లాడుతూ ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా చెత్తబుట్టలను మాత్రమే వినియోగించాలని సూచించారు. అనంతరం స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు బూత్ ఇంచార్జ్ సుబ్బారావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉలిందకొండ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలి

### ప్రజల నుంచి సంతకాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు



**కర్నూలు సిటీ నంది పత్రిక** కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని సిపిఎం నాయకులు కే మధు డిమాండ్ చేశారు శనివారం సిపిఎం ఆధ్వర్యంలో తాగునీటి సమస్య తక్షణమే పరిష్కరించాలని గ్రామ సెంటర్ నందు సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 80 సంవత్సరాలు పూర్తయిన ఇంకా గ్రామంలో తాగునీటి సమస్య కూడా పరిష్కారం కావడం లేదు అన్నారు గ్రామంలో దాదాపు 7వేల జనాభా ఉన్నదని వారానికి ఒక్కసారి నీళ్లు వదులుతున్నా అవి తాగడానికి సరిపోవటం లేదన్నారు. వారం రోజులపాటు ఆ నీళ్లు తాగి ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. నీళ్లు వదిలిన రోజు పనులకు వెళ్లకుండా నీళ్లు పట్టుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. డబ్బులు పెట్టి కొని నీళ్లు తాగే పరిస్థితి ఉందన్నారు. ఈ సంవత్సరం వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో గ్రామానికి నీళ్లు అందించే బోర్లు అన్నిటిలో నీళ్లు తగ్గిపోయాయని దీని వలన నీటి కొరత చాలా తీవ్రంగా ఉన్నది అన్నారు ప్రభుత్వాలు మారిన అధికారులు మారిన తాగునీటి సమస్య మాత్రం తగ్గడం లేదని సిపిఎం ఈ సమస్యపై పోరాటం చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ పోరాటంలో గ్రామ ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. దాదాపు 1000 మంది సంతకాలు చేశారు. ఈ సమస్యపై సోమ, మంగళవారం రెండు రోజులపాటు గ్రామంలోని మసీదు సెంటర్లో నిరసన దీక్షలు చేయడం జరుగుతుందని ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ రాజు, ఓ రాజు, కేశాలు, పూలరంగడు, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో యువతకు ఉద్యోగాలు కరువు

### కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు




**కర్నూలు సిటీ నంది పత్రిక** వైసీపీ పాలనలో సరైన ఉద్యోగ అవకాశాలు లేక యువత తీవ్రంగా నష్టపోయారని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మండిపడ్డారు. కర్నూలు నగరం అశోకా ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన యువత భవితకు భరోసా కార్యక్రమంలో ఎంపీ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ విద్యార్థులతో నేరుగా మాట్లాడి, ప్రభుత్వం నిరుద్యోగ యువతకు కల్పిస్తున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలతోపాటు, రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ఎంపీ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, అందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. ఇప్పటికే సుమారు 7 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించామని, ఇక పబ్లిక్ సర్వీస్ కమిషన్ కి, ఉపాధ్యాయ నియామక పరీక్ష కి మధ్య ఉన్న తేడా తెలియని జగన్, డీఎస్సీ పై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం డీఎస్సీ నియామక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని తెలిపారు. యువత కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ పొంది సొంతంగా పరిశ్రమలు, స్టార్టప్ లు స్థాపించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని అన్నారు. కర్నూలులో త్వరలో ఐటీ పార్క్ ఏర్పాటుతో స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాయలసీమ ప్రాంతంలో మహిళా విద్యార్థినులకు అత్యుత్తమ విద్యా ప్రమాణాలు, మంచి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ రాయలసీమలోనే టాప్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలగా నిలుస్తున్న అశోకా ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలను ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీఈఓ డా హరీష్ కృష్ణ, డాక్టర్ కె వి ఎస్ ఆర్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కె వి సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ డా నవీన్, అధ్యాపకులు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐ.టి.ఐ. ఆరో విడత ప్రవేశ దరఖాస్తులకు ఆహ్వానం

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 19 ( నంది పత్రిక )** నంద్యాల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో (ప్రభుత్వ ఐ.టి.ఐ. నంద్యాల) ఆరో విడత ప్రవేశములకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళశాల ప్రిన్సిపాల్ పి.ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నంద్యాల ప్రభూత్వ ఐటిఐ లో చేరదలుచుకున్న విద్యార్థి, విద్యార్థినులు సెప్టెంబర్ 22 వ తేది మధ్యాహ్నం ఒకటి వరకు ఇ్ఞుఎఅంఅశీఅం.ఖజూ.స్త్రశీఙ.ఱఅ/ఱఱ అను వెబ్‌సైట్ లో ధరఖాస్తు చేసుకొనుటకు అవకాశం కలదు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు అదే రోజు (22.09.2026) వ తేది మధ్యాహ్నం 02:30 గంటల నుండి నంద్యాల ప్రభుత్వ ఐటిఐలో జరుగు కౌన్సిలింగ్ నకు విద్యార్థులు తమ ఓరిజినల్ సర్టిఫికేట్లతో హజరు కావాలని ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ వినియోగించుకోగలరని కళాశాల ప్రిన్సిపాల్ కోరారు.

# నంద్యాల జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

**పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం చెల్లించాలి**

**సెప్టెంబర్ 21న జరిగే ధర్నాను జయప్రదం చేయండి**

**సీపీఐ- వైఎస్ఆర్సిపి -కాంగ్రెస్,- ఎఐఎస్ఎఫ్- ఎఐవైఎఫ్- ఎపి.రైతు సంఘం డిమాండ్.**



**బేతంచెర్ల సెప్టెంబర్ 19 ( నంది పత్రిక ).** నంద్యాల జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతాంగం తీవ్రంగా నష్ట పోయిందని, వెంటనే డోన్ నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి,రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని, సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్, వైఎస్సార్ కాంగ్రెస్ పట్టణ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రామాంజి,షాషా, ఎఐటీయూసీ మండల కార్యదర్శి తాలూకా తిరుమలేష్,ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ కుమార్,ఎఐవైఎఫ్ ఉదయ్,మధు,రైతులు రమేష్ రెడ్డి, గోపిలు డిమాండ్ చేశారుఅనంతరం వారు మాట్లాడుతూ పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పంట నష్టపరిహారం చెల్లించాలని, రైతుల రుణాలను మాఫీ చేసి రుణాలను రీషెడ్యూల్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయంపై ఆధారపడిన రైతు కుటుంబాల పిల్లలకు అన్ని రకాల విద్యా ఫీజులను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు కరువు పరిస్థితుల నేపథ్యంలో పశువులకు అవసరమైన పశుగ్రాసాన్ని ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయాలని, పశువులను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు, హంద్రీ-నీవా కాలువ ద్వారా డోన్ నియోజకవర్గంలోని అన్ని చెరువులను నీటితో నింపి భూగర్భ జలాలను పెంచడంతో పాటు, సాగునీరు మరియు తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కరువు ప్రభావంతో ప్రజలు నిత్యావసర వస్తువుల ధరల భారాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో, 14 రకాల నిత్యావసర సరుకులను ప్రభుత్వ స్టోర్ల ద్వారా సబ్సిడీ ధరలకు ప్రజలకు పంపిణీ చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలను అరికట్టేందుకు వ్యవసాయ కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించి, రోజుకు రూ.600 కనీస వేతనం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కేంద్రం ప్రకటించిన గ్రామీణ ఉపాధి పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు 202627 సంవత్సరానికి రోజువారీ వేతనం రూ.312గా ఉంది; అందువల్ల రూ.600 వేతనం అనేది ఈ ధర్నా ద్వారా చేస్తున్న అదనపు డిమాండ్‌గా ప్రభుత్వం పరిగణించాలని నాయకులు కోరారు. రైతులు, వ్యవసాయ కూలీలు, విద్యార్థులు, పశుపోషకులు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21వ తేదీన సీపీఐ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాకు ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# వైఎస్ జగన్ అల్టిమేటంతో దిగొచ్చిన సీఎం చంద్రబాబు



**నంద్యాల, సెప్టెంబర్ 19, ( నంది పత్రిక)**
కరువు మండలాలు త్వరలో ప్రకటిస్తామని వెల్లడి..
అక్టోబర్ 1న కరువు మండలాలు ప్రకటిస్తామని సీఎం వెల్లడి..
ఈనెల 17న కరువుపై వైఎస్ జగన్ కార్యాచరణ ప్రకటన..
అన్ని జిల్లాల అధ్యక్షులు, రీజనల్ కో-ఆర్డినేటర్లతో వైఎస్ జగన్ సమీక్ష..
రాష్ట్రంలో కరువు దుర్భిక్షంపై ప్రభుత్వాన్ని నిలదీసిన వైఎస్ జగన్..
రైతుల ఆత్మహత్యలు, సాగునీటి కొరత, వ్యవసాయ సంక్షోభంపై సమీక్ష..
కరువు మండలాలు ప్రకటించకపోతే ఉద్యమిస్తామని అల్టిమేటం..
కరువు కాలంలో రైతులను గాలికొదిలేసిన చంద్రబాబుపై ఆగ్రహం..
ఎల్ నినో కంటే ఎల్లో నినో తోనే తీవ్ర నష్టమని మండిపాటు..
వైఎస్ జగన్ సమీక్షతో చంద్రబాబు ప్రభుత్వంలో కదలిక..
ఈరోజు క్యాంపు ఆఫీస్ లో సీఎం చంద్రబాబు సమీక్ష..
ఏపీలో 513 మండలాల్లో కరువు ఛాయలు ఉన్నట్టు అధికారుల నివేదిక..
సెప్టెంబర్ 24 నాటికి జిల్లా స్థాయి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశం..
సెప్టెంబర్ 29 నాటికి రాష్ట్రస్థాయి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశం..
అక్టోబర్ 1న కరువు మండలాలు ప్రకటించాలని ఆదేశం..
హై రిస్క్ కేటగిరీలో 21 జిల్లాల్లో 1,357 =ాఖల పరిధిలో పంటలు..
విశాఖ తాగునీటి సమస్య పైనా ఎట్టకేలకు సీఎం సమీక్ష..

# "ప్రతి వైద్య పరిశోధన, సదస్సు అంతిమ లక్ష్యం

**డా. పుల్లాల చంద్రశేఖర్. వైస్ చాన్సలర్. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ**

**కర్నూలు సిటీ నంది పత్రిక** వైద్య రంగంలో జరుగుతున్న ప్రతి పరిశోధన, ప్రతి సదస్సు, ప్రతి శాస్త్రీయ చర్చకు అంతిమ లక్ష్యం రోగికి ఖచ్చితమైన, అత్యుత్తమమైన, అధునాతన వైద్యం అందించడం తద్వారా రోగికి స్వాంతన కలిగించడమేనని డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ చాన్సలర్ డా. పుల్లాల చంద్రశేఖర్ అన్నారు. శనివారం కర్నూలు మెడికల్ కాలేజీలోని న్యూ లెక్చర్ గ్యాలరీలో అసోసియేషన్ ఆఫ్ రేడియేషన్ ఆంకాలజిస్ట్స్ ఆఫ్ ఇండియా (ఆరోయ్ ) ఆంధ్రప్రదేశ్ చాప్టర్ ఆధ్వర్యంలో 7వ వార్షిక రాష్ట్రస్థాయి సదస్సు "ఏపీ ఆరోఐకాన్ 2026" శనివారం ప్రారంభమైంది. " మేధావుల కలయిక, అనుభవాల పంపకం & గర్భాశయ మరియు స్త్రీ జననేంద్రియ క్యాన్సర్ చికిత్స యొక్క భవిష్యత్తును అన్వేషించడం".(షేరింగ్ ఎక్స్పీరియన్సస్ & ఎక్స్ప్లరింగ్ ది ఫ్యూచర్ అఫ్ జినేకాలాజికల్ కాన్సర్ కేర్ " )అనే అంశంతో నిర్వహిస్తున్న ఈ సదస్సుకు ఆరోయ్ ఏపీ చాప్టర్ అధ్యక్షురాలు డా. ఎన్. సుజాత అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైస్‌చాన్స్‌లర్ డా. పుల్లాల చంద్రశేఖర్ మాట్లాడుతూ, 2017లో కర్నూలు స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌కు తాను పునాదిరాయి వేసిన సందర్భాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం అదే సంస్థ పూర్తిస్థాయిలో రూపుదిద్దుకుని క్యాన్సర్ రోగులకు సేవలందిస్తూ రాష్ట్రస్థాయి వైద్య సదస్సుకు వేదికగా నిలవడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు.క్యాన్సర్ వైద్యం అత్యంత ఖరీదైనదిగా భావించినప్పటికీ, పేద ప్రజలకు కూడా అత్యాధునిక క్యాన్సర్ వైద్యం అందుబాటులో ఉండేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ కార్యక్రమాల ద్వారా నిధులు కేటాయిస్తున్నాయని తెలిపారు. అందులో భాగంగా కర్నూలు స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో కోట్లాది రూపాయల విలువైన ఆధునిక వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు.క్యాన్సర్ నివారణ, ముందస్తు గుర్తింపు, ఆధునిక చికిత్సతో పాటు వైద్య పరిశోధనలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వైద్య పరిశోధనలకు రూ.30 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. వైద్య రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన ఫలితాలు చివరకు సామాన్య రోగికి ఉపయోగపడేలా ఉండాలని సూచించారు.రాబోయే కాలంలో క్యాన్సర్ ప్రభావం మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని, పొగాకు వినియోగం, మద్యపానం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు వంటి క్యాన్సర్‌కు దారితీసే ప్రమాద కారకాలను నియంత్రించుకోవాలని సూచించారు. క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడం ద్వారా చికిత్స ఫలితాలను మెరుగుపరచవచ్చని తెలిపారు.



**"డబ్బు కోసం పరుగెత్తకండి.. పేరు, జ్ఞానం, సేవ కోసం పనిచేయండి"**కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన పద్మశ్రీ అవార్డు గ్రహీత, అపోలో క్యాన్సర్ సెంటర్, హైదరాబాద్ డైరెక్టర్ డా. పి. విజయ్ ఆనంద్ రెడ్డి వైద్య విద్యార్థులు, యువ వైద్యులకు ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు."డబ్బు కోసం పరుగెత్తకండి.. మంచి పేరు, జ్ఞానం, సేవ కోసం పనిచేయండి. మీరు సమాజానికి నిజాయితీగా సేవ చేస్తే డబ్బు మీ వెంట వస్తుంది" అని ఆయన అన్నారు.విజయం ఒక్కరోజులో రాదని, తక్షణ ఫలితాల కోసం ఆరాటపడకుండా లక్ష్యంపై దృష్టి పెట్టి నిరంతరం కష్టపడాలని సూచించారూ. తాను 31 సంవత్సరాల వయస్సు వరకు విద్య, ప్రత్యేక వైద్య విద్యను కొనసాగించి, 32 సంవత్సరాల వయస్సులో వైద్య వృత్తిని ప్రారంభించానని తెలిపారు. లక్ష్యం స్పష్టంగా ఉన్నప్పుడు ఆలస్యం గురించి ఆలోచించకుండా, ఎంచుకున్న రంగంలో అంకితభావంతో ముందుకు సాగాలని అన్నారు.వైద్య వృత్తి ఇతర వృత్తుల కంటే ఎంతో ప్రత్యేకమైనదని, మానవ ప్రాణాలతో ముడిపడిన ఈ వృత్తిలో జ్ఞానంతో పాటు ప్రేమ, కరుణ, దయ, మానవత్వం, సేవాభావం అవసరమని తెలిపారు. రోగుల నుంచి లభించే ప్రేమ, విశ్వాసం, గౌరవం, ఆశీర్వాదాలను డబ్బుతో కొనలేమని అన్నారు."రోగులు చూపించే ప్రేమ, విశ్వాసం, గౌరవం వైద్యుడికి లభించే గొప్ప సంపద. అలాంటి గౌరవం ప్రతి వృత్తిలోనూ లభించదు. దానిని డబ్బుతో సంపాదించలేం.. సంవత్సరాల పాటు చేసే కృషి, జ్ఞానం, అంకితభావం, సేవ, మానవత్వంతో మాత్రమే సంపాదించుకోవచ్చు" అని తెలిపారు.కష్టపడి పనిచేయడాన్ని భారంగా భావించకూడదని, కష్టపడి పనిచేయడం జీవితంలో ఒక భాగంగా మారాలని సూచించారు. మనిషికి లభించిన జీవితాన్ని కేవలం వినోదానికి, సమయాన్ని వృథా చేయడానికి కాకుండా సమాజానికి ఉపయోగపడే పనులు చేయడానికి వినియోగించుకోవాలని అన్నారు.మీరు ఏ రంగాన్ని ఎంచుకున్నా అందులో అత్యుత్తమంగా రాణించేందుకు ప్రయత్నించండి. నిరంతరం నేర్చుకోండి, కష్టపడండి, సమాజానికి మీ వంతు సేవ చేయండి. మీరు ఎంచుకున్న రంగంలో అద్భుతమైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయండి" అని యువ వైద్యులు, విద్యార్థులకు సూచించారు.

**ప్రముఖులు పాల్గొన్నారు** కార్యక్రమంలో డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. టి. సాయి సుధీర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత, అపోలో క్యాన్సర్ సెంటర్ డైరెక్టర్ డా. పి. విజయానంద్ రెడ్డి, అడిషనల్ డీఎంఈలు కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా. కె. చిట్టి నరసమ్మ, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సూపరింటెండెంట్ డా. ఎం. సత్యనారాయణ రెడ్డి, స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్, రేడియేషన్ ఆంకాలజీ విభాగాధిపతి డా. సి.ఎస్.కె. ప్రకాశ్, ఆరోయ్ ఏపీ చాప్టర్ వ్యవస్థాపక కార్యదర్శి డా. బి. రవిశంకర్, అధ్యక్షురాలు డా. ఎన్. సుజాత, కార్యదర్శి డా. పి.బి. ఆనందరావు, కోశాధికారి డా. ఎ. కేశవ రామ్‌గోపాల్, ఉపాధ్యక్షుడు డా. బి. రవిశంకర్, జాయింట్ సెక్రటరీ డా. గీతా ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.సదస్సు నిర్వహణలో ఆర్గనైజింగ్ చైర్‌పర్సన్ డా. సి.ఎస్.కె. ప్రకాశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు డా. ప్రశాంతి, డా. బి. శ్వేత, ట్రెజరర్లు డా. యు. ఉమామహేశ్వర రెడ్డి, డా. జె. మోహన్ కృష్ణ, డా. కె. సంధ్యారాణి, సైంటిఫిక్ కమిటీ సభ్యులు డా. జి. ఆశాలత, డా. ఎన్. నవీలా మేరీ, హాస్పిటాలిటీ కమిటీ సభ్యులు డా. ఏంజెలిన్ షైనీ ఎఫ్., డా. ఎం. సురేఖ, ఎగ్జిబిషన్ కమిటీ సభ్యుడు ఎం. అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఆరోయ్ ఏపీ చాప్టర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు డా. వెంకట కృష్ణారెడ్డి పి., డా. ఎ. సతీష్ కుమార్, డా. చాంద్రప్రియ వెలూరు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి రేడియేషన్ ఆంకాలజిస్టులు, ఫిజీషియన్లు, వైద్య నిపుణులు, పీజీ వైద్య విద్యార్థులు, రెసిడెంట్లు పాల్గొని క్యాన్సర్ చికిత్సలో వస్తున్న ఆధునిక విధానాలు, ముఖ్యంగా గైనకాలజికల్ క్యాన్సర్ నిర్వహణలో తాజా పరిణామాలు, పరిశోధనలు, అనుభవాలను పరస్పరం పంచుకున్నారు. 19, 20 సెప్టెంబర్ రెండు రోజుల పాటు సదస్సు కొనసాగనుంది.

# వైఎస్ జగన్ ఇంటికి షర్మిల..!



**నంద్యాల, సెప్టెంబర్ 19, ( నంది పత్రిక)** ఉప్పు, నిప్పుల వ్యవహరిస్తున్న అన్నాచెల్లెళ్లు వైఎస్ జగన్, షర్మిలకు సంబంధించి కీలక అప్డేట్. బెంగళూరులో వైఎస్ జగన్ ఇంటికి సోదరి షర్మిల వెళ్లనున్నారు. తల్లిని వెంటపెట్టుకుని అన్న జగన్ వద్దకు షర్మిల వెళ్తుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమయంలో వైఎస్ జగన్ ఇంటికి షర్మిల ఎందుకెళ్తారనే ప్రశ్న రావచ్చు. దానికి బలమైన కారణం వుంది. ఈ నెల 24న షర్మిల కుమార్తె అంజలిరెడ్డితో ఎన్ఆర్ఐ యువకుడు డాక్టర్ సోమల రఘురామిరెడ్డి నిశ్చితార్థం హైదరాబాద్ లో నిర్వహించనున్నారు. అలాగే నవంబర్ 25న బెంగళూరులో పెళ్లి జరగనుంది. అనంతరం డిసెంబర్ 5న హైదరాబాద్లో రిసెప్షన్ ఇవ్వనున్నారు. వివాహ పత్రికను మొట్టమొదటగా ఇడుపులపాయలో వైఎస్సార్ ఘాట్ వద్ద తండ్రి సమాధి వద్ద వుంచి షర్మిల దంపతులు ఆశీస్సులు తీసుకున్నారు. ఈ విషయాన్ని కాసేపటి క్రితం ఎక్స్ వేదికగా షర్మిల వెల్లడించారు. ఇదే సందర్భంలో వివాహ పత్రికను అన్న వైఎస్ జగన్, వదిన భారతికి అందజేసి ఆహ్వానించడానికి షర్మిల నిర్ణయించారు. ఈ మేరకు బెంగళూరులో జగన్ ఇంటికి విజయమ్మతో కలిసి షర్మిల వెళ్లడానికి రెడీ అయ్యారు. ఈ కథనం రాసే సమయానికి బెంగళూరులో వైసీపీ ముఖ్యనేత అయోధ్య రామిరెడ్డి కుటుంబ సభ్యుల శుభకార్యానికి జగన్ వెళ్లారు. జగన్ ఇంటికి రాగానే, వెళ్లి ఆహ్వానించడానికి షర్మిల, విజయమ్మ ఎదురు చూస్తున్నారని తెలిసింది. అన్నతో వ్యక్తిగత విభేదాలు కారణంగా షర్మిల రాజకీయంగా కూడా వేరే దారి ఎంచుకున్నారు. ప్రస్తుతం ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఆమె వ్యవహరిస్తున్నారు. వైఎస్ జగన్ పై విమర్శలు చేయడానికి షర్మిల ఒంటికాలిపై నిలిచి వుంటారనే పేరు వుంది. అయితే కొంత కాలంగా జగన్పై ఎలాంటి విమర్శల్ని ఆమె చేయడం లేదు. దీంతో అన్నతో షర్మిల రాజీకి వచ్చారనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో జగన్ ఇంటికి షర్మిల వెళ్లడం రాజకీయంగా బిగ్ బ్రేకింగ్ న్యూస్ గా చెప్పొచ్చు. ఇక మేనకోడలి నిశ్చితార్థానికి జగన్ దంపతులు వెళ్తారా? లేదా? అనేదిప్పుడు ప్రధాన చర్చనీయాంశం. గతంలో షర్మిల కుమారుడు రాజారెడ్డి నిశ్చితార్థానికి జగన్ దంపతులు వెళ్లారు. ఆ సమయంలో అన్నావదినల విషయంలో షర్మిల అమర్యాదగా వ్యవహరించడం వైసీపీ శ్రేణుల్ని తీవ్ర మనస్తాపానికి గురి చేసింది. మరిప్పుడు జగన్ నిర్ణయం ఎలా వుంటుందో అనే ఉత్కంఠ నెలకుంది.

# మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు జైలు తప్పదా..!?

**నంద్యాల, సెప్టెంబర్ 19, ( నంది పత్రిక)** మద్యం కేసులో ఇంతకాలం టీడీపీ ఏవైతే ఆరోపణలు చేస్తూ వచ్చిందో, వాటినే రాష్ట్ర బేవరేజస్ కార్పొరేషన్ మాజీ ఓఎస్డీ సత్యప్రసాద్ వాంగ్మూలం పేరుతో చెప్పించడం తీవ్ర సంచలనం రేకెత్తిస్తోంది. రూ.3 వేల కోట్ల మద్యం కుంభకోణం జరిగిందని, జగనే అంతిమ లబ్ధిదారు అంటూ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఇతర టీడీపీ నాయకులు కొన్ని నెలలుగా ఆరోపిస్తున్నారు. సదరు స్కామ్ పై విచారించేందుకు సిట్ వేశారు. ఇప్పటికే వైసీపీ ఎంపీ మిథున్రెడ్డి, కృష్ణమోహన్రెడ్డి, ధనుంజయరెడ్డి తదితరుల్ని అరెస్ట్ చేశారు. నెలల తరబడి వాళ్లంతా జైల్లో వుండి వచ్చారు. అయితే ఈ కేసులో వైఎస్ జగన్ను ఇరికించి, జైలుకు పంపాలన్నదే టీడీపీ ప్రధాన ఉద్దేశం. ఈ క్రమంలో విజయవాడ ఏసీబీ కోర్టు న్యాయాధికారి ఎల్.తేజోవతి ఎదుట రాష్ట్ర బేవరేజస్ కార్పొరేషన్ మాజీ ఓఎస్డీ సత్యప్రసాద్ వాంగ్మూలం తీవ్ర సంచలనం రేకెత్తిస్తోంది. ఆ వాంగ్మూలం ప్రకారం మద్యం సరఫరా కంపెనీలు, డిస్టలరీల నుంచి రూ.3,200 కోట్లకు పైగా లంచాల సొమ్ము వసూలు చేశారు. ఏ బ్రాండ్కు ఆర్డర్ ఇవ్వాలి, ఏ బ్రాండ్కు ఇవ్వకూడదనే విషయాన్ని రాజ్ కసిరెడ్డి, ఆయన సన్నిహితులు చూసుకునే వారని వాంగ్మూలంలో చెప్పారు. ఒక్కో మద్యం కేసుపై కనీసం రూ.300 వసూలు చేసి.. మిథున్రెడ్డి, శ్రీధర్రెడ్డి, విజయసాయిరెడ్డి, వైఎస్ అనిల్రెడ్డి, బాలాజీ గోవిందప్ప తదితరులు పంచుకుని.. అంతిమంగా జగన్ కు పంపేవారు. ఇదీ వాంగ్మూలం సారాంశం. అంతిమ లబ్ధిదారు జగన్ కు మద్యం లంచాల సొమ్ము పంపారనేందుకు ఆధారాలు, తదితర వాటితో సంబంధం వుందా? లేదా? అనేది కోర్టు చూసుకుంటుంది. కానీ వాంగ్మూలాన్ని గమనిస్తే, కేవలం ఊహాజనిత ఆరోపణలే ఉన్నాయి. సేల్స్ డేటాను పరిశీలిస్తే.. నెలకు 50-60 కోట్ల ముడుపులు అంది ఉండొచ్చు అని సత్యప్రసాద్ పేర్కొనడం గమనార్హం. దీన్నిబట్టి కేసులో ఎంత బలం వుందో అంచనా వేసుకోవచ్చు. టీడీపీ ప్రధాన ఉద్దేశం కోర్టులో నిరూపితమై జగన్ కు శిక్ష పడడం కానేకాదు. ప్రజాకోర్టులో జగన్ను దోషిగా నిలబెట్టి, తద్వారా అంతిమంగా రాజకీయ లబ్ధి పొందడమే. లిక్కర్ కేసులో ఇంతకాలం తమ ఆరోపణలకు సత్యప్రసాద్ అనే అధికారి ఇచ్చి వాంగ్మూలం బలాన్ని కలిగిస్తుందని టీడీపీ నాయకుల ధీమా. ఈ వాంగ్మూలం ఆధారంగా జగన్ ను కేసులో ఇరికించడంతో పాటు జైలుకు పంపొచ్చనే ప్రచారం విస్తృతంగా సాగుతోంది. ఇప్పటికే మద్యం కుంభకోణంలో ఆధారాలపై వివిధ కోర్టులు చేసిన వ్యాఖ్యానాలు ఏంటో అందరికీ తెలిసినవే. కనీసం కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేదనే కామెంట్స్ ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మరీ ముఖ్యంగా మిథున్రెడ్డికి బెయిల్ ఇచ్చే సందర్భంలో ఆధారాలేవీ లేవని ఏసీబీ కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఆ వ్యాఖ్యలపై సిట్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అయితే రాష్ట్ర బేవరేజస్ కార్పొరేషన్ మాజీ ఓఎస్డీ సత్యప్రసాద్ అప్రూవర్గా మారుతానని వాంగ్మూలం ఇవ్వడం, అందులో జగన్కు అంతిమంగా ఆర్థిక లబ్ధి కలిగిందని చెప్పడంతో టీడీపీ నాయకులు, కార్యకర్తల ఆనందానికి అవధుల్లేవు. ఇంతకాలం మెగా డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో అక్రమాలపై వైసీపీ తీవ్రస్థాయిలో ఆధారాలతో కూడిన ఆరోపణలు చేసింది. ఈ వ్యవహారం కూటమి సర్కార్కు భారీ డ్యామేజీ కలిగించింది. దాని నుంచి ఎలా బయటపడాలని అనుకుంటున్న తరుణంలో ఈ వాంగ్మూలం గొప్ప ఆయుధంగా టీడీపీ నేతలు భావిస్తున్నారు. వైఎస్ జగన్ అరెస్ట్ వరకూ టీడీపీ నేతలు వెళ్తారా? ఒక వేళ అదే జరిగితే పరిణామాలేంటి? అనే అంశాలపై విస్తృతమైన చర్చకు తెరలేచింది.



# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**నెలవారి సమీక్ష కార్యక్రమంలో**

**డి ఎం హెచ్ ఓ డాక్టర్ కామేశ్వర రావు**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి కార్యాలయ సమావేశ భవనంలో పట్టణ /ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న క్షేత్ర స్థాయి పర్యవేక్షకులకు ఆరోగ్య కార్యక్రమాలపై, సీజనల్ వ్యాధులపై, కీటకజనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంపై నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి డాక్టర్ కామేశ్వరరావు మాట్లాడుతూ నులి పురుగులను నిర్మూలిద్దాం పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుదాం అనే నినాదంతో ఈ నెల 25 న నిర్వహించబోయే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం గురించి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలో ఒకటి నుంచి 19 ఏళ్ళలోపు పిల్లలందరికీ మాత్రలను ఈ నెల 25 న ఒకే రోజు చప్పరించి నమిలి మింగించడం వలన పిల్లలలో రక్తహీనత, పోషకాహారలోపం, బరువు తగ్గుట, ఏకాగ్రత లోపించటం మొదలైన లక్షణాలన్ని కూడా రాకుండా నివారిస్తుందని అన్నారు, వివిధ అనారోగ్య కారణాలతో ఉన్న పిల్లలకు తగ్గిన తర్వాత ఇవ్వాలని సూచించారు, జిల్లా కుష్టు, ఎయిడ్స్ , టిబి, విభాగాల అధికారి డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా ఇంటింటిని సందర్శించి వ్యాధి లక్షణాలున్న వ్యక్తులను గుర్తించి సకాలంలో వైద్యం అందించాలని, వందశాతం లక్ష్యాన్ని సాధించేలా పనిచేయాలని తెలిపారు. రాష్ట్రీయ బాల స్వస్థ్యా కార్యక్రమం అధికారి డాక్టర్ మహేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ సెప్టెంబర్ 5న మాత్రలు తీసుకోకుండా మిగిలిన పిల్లలకు ఈ మాత్రలు చప్పరించి మింగించాలని ఆరోగ్య సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమములో వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఉమా, సంచార చికిత్స కార్యాక్రమ నోడల్ అధికారి డాక్టర్ విశ్వేశ్వర రెడ్డి , జిల్లా సత్వర చికిత్స కేంద్రం చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సృజన, మేనేజర్ ఇర్ఫాన్, రాష్ట్రీయ కిషోర స్వాస్థ్ కార్యక్రమ కన్సల్టెంట్ మల్లికార్జున, ఫ్లోరోసిస్ జిల్లా కన్సల్టెంట్ సుధాకర్, డెమో ప్రకాష్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



## మహానందీశ్వరుని హుండీ ఆదాయం రూ. 52.84 లక్షలు



**మహానంది సెప్టెంబర్ 19 (నంది పత్రిక):-** మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారి హుండీ లెక్కింపు నిర్వహించగా స్వామివారికి రూ.52,84,001 ఆదాయం వచ్చినట్లు ఈవో శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి తెలిపారు.శనివారం ఆలయం లోని అభిషేక మండపంలో శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారి హుండీతో పాటు ఉభయ దేవాలయాల హుండీ లెక్కింపు నిర్వహించగా హుండీల ద్వారా రూ.52,38,734, అన్నదానం రూ.25,364, గోసంరక్షణ రూ.19,903 కలిపి మొత్తం రూ.52,84,001 నగదు ఆదాయం వచ్చినట్లు తెలిపారు.62 రోజుల కానుకలు ద్వారా ఈ ఆదాయం వచ్చిందన్నారు.మరియు 12.750 గ్రాముల బంగారం, 142 గ్రాముల వెండి, విదేశీ నాణేలు లభించాయన్నారు.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం,అధికారులు, సిబ్బంది , ఏజెన్సీ వర్కర్లు,యూనియన్ బ్యాంక్ సిబ్బంది, వివిధ సంస్థల స్వచ్ఛంద సేవకులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## వాసాపురంలో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు.



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 19 (నంది పత్రిక):** మమ్ములను చల్లంగా చూడవయ్యా గణేశా అంటూ జై గణేశా జై జై గణేశా అంటూ గణనాథుడికి భక్తులు వీడ్కోలు పలికారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన రుద్రవరం సమీపంలోని శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి శనివారం ఆలయ నిర్వాహకులు భక్తులు ఘనంగా పూజ నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం వినాయకుడికి అంగరంగ వైభవంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించి వెళ్లి రావయ్య గణేశా అంటూ వీడుకోలు పలుకుతూ ఆలయం సమీపంలోని కాలువలో నిమజ్జనం చేశారు. నిమజ్జనం సందర్భంగా ఆలయంలో వినాయక ప్రసాదం లడ్డూలు వేలంపాట నిర్వహించగా రుద్రవరం మండలంలోని నక్కలదిన్నె గ్రామానికి చెందిన నాయకంటి మస్తాన్ రెడ్డి అనే వ్యక్తి 25 వేల రూపాయలకు వేలంపాటలో లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకోవడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. అలాగే కలశం వేలంపాట నిర్వహించగా కొనిదేడు గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి అనే వ్యక్తి 3500 రూపాయలకు వేలంపాటలో దక్కించుకోవడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. నిమజ్జన కార్యక్రమం ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా ముగిసినందుకు ఆలయ నిర్వాహకులు భక్తాదులకు ధన్యవాదాలు తెలిపారు.

## పాఠశాలకు అందని రేషన్.

**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 19 (నంది పత్రిక):** రుద్రవరం మండలంలోని బి నాగిరెడ్డి పల్లె ప్రాథమిక పాఠశాలకు ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ 20 రోజులు దాటిన ఇంతవరకు అందలేదు. నాగిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి ప్రభుత్వం అందించే రేషన్ 20 రోజులు దాటిన ఇంతవరకు పాఠశాలకు పంపిణీ చేయలేదని దీంతో నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతూ విద్యార్థులకు తమ సొంత రేషన్ పెట్టి మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. పాఠశాలకు ప్రభుత్వం అందించే రేషన్ 20 రోజులు దాటిన సరఫరా కాకపోవడంతో అధికారులు ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా ఉన్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సక్రమంగా రేషన్ పంపిణీ జరిగేలాగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



## రబీ సీజన్ లో శనగ, వేరుసెనగ విత్తనాలు 50 శాతం రాయితీపై రైతులకు ఇవ్వాలి..

**వ్యవసాయ అధికారులు రబీ సీజన్ కు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి**

**వైయస్సార్ కడప జిల్లాలో ఎల్ నీనో ప్రభావంతో ఖరీఫ్ సీజన్లో పంట పొలాలు ఖాళీగా ఉండిపోవాల్సి వచ్చింద న్నారు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయ జ్యోతి.**

**శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ...**



వైయస్సార్ కడప జిల్లాలో వర్షపాతం లోటు 50 శాతం పైగా ఉందని, వర్షా బావ పరిస్థితుల్లో 50 శాతం రాయితీపై శనగ, వేరుశనగ విత్తనాలు ఇవ్వాలని విజయ జ్యోతి అధికారులను కోరారు.జిల్లాలో కమలాపురం, ముద్దనూరు, పులివెందుల, ప్రొద్దుటూరు, మైదుకూరు, కడప, పోరుమామిళ్ల వ్యవసాయ డివిజన్లో దాదాపు సంవత్సరానికి శనగ పంట 75 వేల హెక్టార్ల సాగు చేస్తారని వారికి 50 శాతం రాయితీతో విత్తనాలు ఇస్తే ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు కొంత వెసులుబాటుగా ఉంటుందని ప్రభుత్వానికి సూచించారు.అదేవిధంగా అధికారులు విత్తన పూర్తి ధర, రాయితీ, రైతు వాటా ఖర్చులు, వంగడాల సేకరణ, సరఫరా ప్రక్రియ త్వరగా ప్రారంభించాలని కోరారు. విత్తన ధర ఇంకా నిర్ణయించినందున రైతు సేవా కేంద్రాలలో విత్తనాలు కావలసిన రైతుల వివరాలను అక్కడ సిబ్బంది నమోదు చేయడం లేదని తెలిపారు. కావున ఎల్ నీనో ప్రభావంతో ఖరీఫ్ లో నష్టపోయిన రైతులను, అక్టోబర్లో ప్రారంభం కానున్న రబీ సీజన్లో రైతులను ఆదుకోవాలని విజయ జ్యోతి జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు

## జ్వరాల పట్ల అజాగ్రత్త వహించొద్దు

**-ఆరోగ్య సమస్యలుంటే వైద్యులను సంప్రదించాలి**

**-గువ్వలకుంట్ల గ్రామంలో ఉచిత వైద్యశిభిరం**



**కొత్తపల్లి - నంది పత్రిక :** గ్రామీణ ప్రాంతాల ప్రజలు జ్వరాల పట్ల అజాగ్రత్త వహించకూడదని వైద్యురాలు దీపానాగవేణి సూచించారు. శనివారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామంలో ఎంపీపీఎస్ స్పెషల్ పాఠశాల నందు ఉచిత ఆరోగ్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఎవ్వరు కూడా జ్వరాల పట్ల అజాగ్రత్తగా ఉండకూడదన్నారు. విడిచి విడిచి జ్వరం వస్తే. ఆరోగ్య సమస్యలు ఏమి ఉన్నా వెంటనే కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా 45 మంది వైద్యసేవలను పొందుకున్నారన్నారు. వీరిలో 12 మందికి మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, సీబీపీ పరీక్షలు నిర్వహించామన్నారు. ఇందులో ఒకరికి మాత్రం టైఫాయిడ్ నిర్ధారణ అయిందని తగు సూచనలు చేసి, మందులు ఇచ్చామన్నారు. జ్వరాల భారీన పడిన వారు వైద్యం చేయించుకున్న తర్వాతా వేడినీరు తాగడం, దోమతెరలు వాడడం, ఇల్ల ముందు మురికి కుంటలు లేకుండా చేసుకోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం. నీటి తొట్టెలను, డ్రమ్ములను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా భోజనానికి ముందు చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు. వైద్యుల సూచనలు, సలహాలు తప్పక పాటించాలన్నారు. కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కడప నగరంలో తీవ్ర విషాదం.. వేణుగోపాల్ నాయక్ గారి సతీమణి మృతి పట్ల ప్రముఖుల సంతాపం!



కడప జిల్లా వైయస్ఆర్సీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు, వైయస్ కుటుంబానికి విధేయులు, వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆశయ సాధనకు నిరంతరం శ్రమిస్తున్న సీనియర్ నాయకులు శ్రీ వేణుగోపాల్ నాయక్ గారి సతీమణి గారు మృతి చెందారన్న వార్త కలచివేసింది.

ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబానికి అండగా నిలిచేందుకు వారి నివాసానికి విచ్చేసి.. మృతి చెందిన వారి పార్థివ దేహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించిన వారిలో:

రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం శ్రీ ఎస్.బి. అంజాద్ బాషా గారు

కడప జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీమతి తెలుగుపులి వెంకటసుబ్బమ్మ గారు

కడప నగరం జోనల్ ఇంచార్జ్ శ్రీ రామ్మోహన్ రెడ్డి గారు

జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు శ్రీ త్యాగయ్య గారు

కడప నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీ కంచపాటి బాబు గారు

మాజీ బీసీ జిల్లా అధ్యక్షుడు శ్రీ బంగారు నాగయ్య గారు

జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ దాసరి శివ గారు,

డివిజన్ కార్పొరేటర్ / మాజీ కార్పొరేటర్ శ్రీ కె. బాబు గారు

మాజీ కార్పొరేటర్ శ్రీ షఫీ గారు

మాజీ కోఆప్షన్ మెంబర్ శ్రీమతి మరిలు గారు తదితరులు ఉన్నారు.

ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తూ.. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

ఓమ్ శాంతి! ా

## త్రాగు నీటిని ఇలా కూడా వాడుకోవచ్చా.

**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 19 (నంది పత్రిక):** ప్రజలకు త్రాగునీటి కొరత లేకుండా చూడాలన్న లక్ష్యంతో ముందస్తు చర్యలు చేపడుతూ అధికారులు ముందుకు సాగుతుంటే గ్రామాలలో నిర్లక్ష్యపు చర్యలు అక్కడక్కడ జరుగుతూనే ఉన్నాయి. బి నాగిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామస్తులకు మంచినీటిని సరపర చేసేందుకు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రదేశంలో బోరును వేశారు . అక్కడినుండి ప్రజలకు మంచి నీటిని సరఫరా చేస్తున్నారు. ఇదే క్రమంలో పాఠశాల ప్రదేశంలోని మోటార్ బోర్ వద్ద పొలం పనులను చేసి వచ్చిన ట్రాక్టర్ ను గ్రామస్తులకు సరఫరా చేసే మంచి నీటితో ట్రాక్టర్ ను శుభ్రం చేసుకోవడంతో త్రాగు నీటిని ఇలా కూడా వాడుకోవచ్చా అన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు చర్యలు తీసుకొని త్రాగు నీరు వృధా కాకుండా చూడాలని గ్రామస్తుల కోరుతున్నారు.



## బనగానపల్లె మేజర్ పంచాయతీకి అదనంగా 4 ఈ-ఆటోలు



**బనగానపల్లె సెప్టెంబర్ 19నంది పత్రిక** స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన బనగానపల్లె నిర్మాణమే లక్ష్యంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రత్యేక చొరవతో బనగానపల్లె మేజర్ గ్రామ పంచాయతీకి మరో 4 ఈ-ఆటోలు మంజూరు అయినట్లు ఈవో తెలిపారు.గతంలో కూడా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రత్యేక చొరవతో 6 ఈ-ఆటోలు బనగానపల్లె మేజర్ గ్రామ పంచాయతీకి మంజూరు కాగా, ప్రస్తుతం అదనంగా 4 ఈ-ఆటోలు మంజూరు కావడంతో గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య నిర్వహణ మరింత బలోపేతం కానుంది తెలిపారు.ఈ ఈ-ఆటోల ద్వారా పట్టణంలోని వివిధ వార్డులలో ఇంటింటి చెత్త సేకరణ, తడిపొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచడం వంటి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఏర్పడుతుంది. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, కాలుష్యాన్ని తగ్గించే పర్యావరణహితమైన ఈ-ఆటోల వినియోగం ద్వారా బనగానపల్లెను పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు గ్రామ పంచాయతీ చర్యలు చేపడుతోంది.బనగానపల్లె మేజర్ గ్రామ పంచాయతీ అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ మరియు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక చొరవ చూపుతున్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కి గ్రామ పంచాయతీ తరఫున మరియు ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. స్వచ్ఛమైన బనగానపల్లె ఆరోగ్యకరమైన బనగానపల్లె అనే లక్ష్యంతో గౌరవ మంత్రి సహకారం తో ,ప్రజల భాగస్వామ్యంతో పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించనున్నట్లు బనగానపల్లె గ్రామ పంచాయతీ ఈవో మురళీ మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నాగరాజు డిప్యూటీ ఎంపిడిఓ లు సురేంద్ర, తిరుమల రెడ్డి,సచివాలయం పిడిఓ లు,సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొని ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను ప్రతిన పూనడం జరిగింది.

## ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల వివరాలు సిద్ధం: ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప



**శిరివెళ్ల::(నంది పత్రిక)** సిరివెళ్ల మండలంలోని ఎంపీటీసీ, జెడ్పీటీసీ నిర్వహణకు ఎన్నికల వివరాలపై ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప తెలిపారు. అనంతరం ఎంపీడీవో శివమల్లే శ్వరప్ప మాట్లాడుతూ మండలంలోనీ 17 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయని, మొత్తం 47,958 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కుంటారని ఆయన తెలిపారు. ఇందులో పురుష ఓటర్లు 23,838 మంది, మహిళా ఓటర్లు 24,118 మంది, ఇతరులు 2 మంది ఉన్నారని పేర్కొన్నారు.ఎన్నికల కోసం మండలంలో 53 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో పోలింగ్ కేంద్రం పరిధిలో సగటున 904 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, నీడ, తదితర కనీస వసతులు కల్పిస్తామని, ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప

## విద్యుత్ బిల్లుల వసూల్ల కోసం మీ ప్రాంతాలకు విద్యుత్ బిల్ కలెక్టర్ రాక.

**బిల్లు కలెక్టర్ యం.వి. శ్రీనివాసరావు.**



**సిరివెళ్ల(నంది పత్రిక)** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో విద్యుత్ బిల్లుల వసూల్ల కోసం మీ ప్రాంతాలకు విద్యుత్ బిల్ కలెక్టర్లు రానున్నట్లు మండల బిల్ కలెక్టర్ యం వి శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ బిల్లుల కోసం ఎటువంటి ఇబ్బందులు పడకుండ మీ ప్రాంతాలలో బిల్ కలెక్టర్ రావడం జరుగుతుందని ఆ సమయంలో బిల్లులు చెల్లించని వారు సిరివెళ్లలోని విద్యుత్ సబ్స్టేషన్ల లో విద్యుత్ బిల్లుల కార్యాలయంలో బిల్లులు చెల్లించవచ్చు అని అన్నారు. నెల కిందట విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు వినియోగదారులు చాలా ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. అలా కాకుండా ఆ ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని, మీయొక్క కరెంటు బిల్లులను త్వరగా చెల్లించి రసీదును తీసుకోవాలని సిరివెళ్ల బిల్ కలెక్టర్ యం.వి. శ్రీనివాసరావు అన్నారు.

## ఐదు రోజుల పూజలకు ఘన ముగింపు.. 50000 వేలకు లడ్డూ వేలం



**కలసపాడు, సెప్టెంబర్ 19 (నంది పత్రిక):** మండలంలోని కుమ్మరి వీధిలో ప్రతిష్ఠించిన శ్రీ వినాయక విగ్రహానికి ఐదు రోజులుగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా ముగిశాయి. నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో గుర్రజాల పిచ్చయ్య కుమారుడు గుర్రజాల సిద్ధయ్య ₹50,000లకు లడ్డూను దక్కించుకున్నారు.వినాయక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన అసోసియేషన్ సభ్యులు, కమిటీ సభ్యులు, ఆర్గనైజర్లు గుర్రజాల సిద్ధార్థ, గుర్రజాల శివాద్రి, తాల్లూరి లోకేష్, కల్లూరి సాయికృష్ణ, తాలూరి సురేంద్ర, కల్లూరి సురేంద్రలకు నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఉత్సవాలకు విరాళాలు అందించిన దాతలకు, ఐదు రోజుల పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో వినాయక ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, విజయవంతంగా ముగిశాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

## వెలుగోడు మండలంలో 1,428 పింఛన్ దరఖాస్తులు

**వెలుగోడు సెప్టెంబర్ 19 నంది పత్రిక:** వెలుగోడు మండలంలోని 13 సచివాలయాల పరిధిలో సెప్టెంబర్ 18వ తేదీ వరకు మొత్తం 1,428 పింఛన్ దరఖాస్తులు వచ్చినట్లు డిప్యూటీ ఎంపీడీవో చాంద్ బాషా తెలిపారు. వీటిలో వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ, వికలాంగులతో పాటు ఇతర పింఛన్ దరఖాస్తులు ఉన్నాయి. అందిన దరఖాస్తులన్నింటినీ సెప్టెంబర్ 24వ తేదీలోగా పరిశీలిస్తామని ఆయన పేర్కొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

## ఐజేయూ సావనీర్ ను విడుదల చేసిన మంత్రి టీజీ భరత్



**కర్నూలు, సెప్టెంబర్ 19. నంది పత్రిక:** ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) 11వ ప్లీనరీ సందర్భంగా వేసిన సావనీర్ ను రాష్ట్ర పరిశ్రమల, వాణిజ్య, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ విడుదల చేశారు. శనివారం మౌర్యా ఇన్ లోని ఆయన ఛాంబర్ లో విడుదల చేశారు. అనంతరం సావనీర్ ను నిశితంగా పరిశీలించారు. దేశంలోని ప్రముఖ ఎడిటర్స్ రాసిన ఎడిటోరియల్స్ ను ప్రత్యేకంగా పరిశీలించారు. మీడియా బలోపేతంతోనే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని అన్నారు. సమాజంలో జరుగుతున్న మంచిని మంచిగా.. చెడును చెడుగా.. చూపిస్తే సమస్య రాదని, మంచిని చెడుగా.. చెడును మంచిగా చూపించడం వల్లే సమస్యలు వస్తున్నాయని, ఇలాంటి ఇటీవల పెరుగుతోందని, దాన్ని అరికట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) జాతీయ కార్యవర్గ సభ్యులు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఈ. ఎన్.రాజు, జాతీయ సమితి సభ్యులు ఎన్ వీ సుబ్బయ్య, కే నాగరాజు, రాష్ట్ర సమితి సభ్యులు వైవీ కృష్ణారెడ్డి, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ శ్రీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి శివ రాజ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, నగర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి కొత్త స్వరం రవి, రంగస్వామి పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి... సిపిఎం కర్ణ



**జూపాడు బంగ్లా, సెప్టెంబర్: 19: (నంది పత్రిక)** మండలం తాసిల్దార్ కార్యాలయం వద్దవీఆర్ఏల దీక్షలు నాలుగవ రోజు కొనసాగింది. ఈ దీక్షలకు మద్దతుగా సిపిఎం. మండల కన్వీనర్ ఎం కర్ణ మాట్లాడుతూవీఆర్ఏల న్యాయమైన సమస్యలు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ అధికారులకు వారధిగా ఉండీ ప్రతి మనిషి జన్మించిన చనిపోయిన ఎప్పటికప్పుడు సమాచారం ప్రభుత్వ అధికారుల కుచేరవేస్తూ అతి తక్కువ వేతనాలతొ పనిచేస్తున్నారన్నారు. తెలంగాణ తరహాలో పే స్కేల్ అమలు చేయాలన్నార. అర్హులైన వీఆర్ఏల కు పదోన్నత లు కల్పించాలని వారు కోరారు. వాచ్ మెనూ, కంప్యూటర్ ఆపరేటర్లు, డ్రైవర్ లాంటి పోస్టు ఔట్సోర్సింగు ద్వారా భర్తీచేయాలనివారు డిమాండ్ చేశారు . లేని పక్షంలో వీఆర్ఏల ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు నాయుడు. రమణ. ఆంజనేయులు. చంద్ర,నవీన్,ఎస్ షాహిన్,ముంతాజ్ బి .తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద్రా సాధనతోనే స్వర్ణాంధ్ర: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ జయకృష్ణ




**తిరుపతి బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 19 నంది పత్రిక** స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాధ్యమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. స్వచ్ఛత అనేది పారిశుద్ధ్య కార్మికుల బాధ్యత మాత్రమే కాదని ప్రతి ఒక్కరి బాధ్యతని ఆయన గుర్తు చేశారు. స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా శనివారం ఉదయం ఎన్జీవో కాలనీలోని మాల్వాడిగుండం కాలువను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కార్పొరేషన్ అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు కలిసి శుభ్రం చేసి, మొక్కలు నాటారు. స్వచ్ఛత ఉన్న చోటే ఆరోగ్యం ఉంటుందని ఆరోగ్యం ఉన్న చోటే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. అభివృద్ధి సాధిస్తేనే సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, యువ నాయకులు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ల లక్ష్యమైన స్వర్ణాంధ్ర సాధ్యమని ఆయన చెప్పారు. మన ఇల్లు ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో, మన వీధిని, మన కాలనీని, మన నగరాన్ని కూడా అంతే బాధ్యతతో పరిశుభ్రంగా ప్రతి ఒక్కరూ ఉంచుకోవాలని ఆయన కోరారు. నగరపాలక సంస్థ కమిషనర్ జయకృష్ణ మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచి, సుందర నగరంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని అన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు ప్రజలు అందించాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పరిశుభ్ర నగరంగా తిరుపతిని నిలపడంలో యువత కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు. పరిసరాల పరిశుభ్రతకు కట్టుబడి ఉంటామని అందరి చేత కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, టీటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, ఇంచార్జి జె.బి. శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, మాజీ కార్పొరేటర్ అన్నా అనిత, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, ఎన్ సిసి కాడేట్లు తదితరులు పాల్గొన్నారు.



## పొలం ఎండింది రైతన్న గుండె ఆగింది.

### పంట పొలంలోనే తుది శ్వాస వదిలిన రైతన్న



**శిరివెళ్ల (నంది పత్రిక)** ఆరుగాలం కష్టపడే అన్నదాతకు ఎల్ నినో ప్రభావం ప్రాణ సంకటంగా మారింది. సాగునీరు రాదని ఊరు బావులను నమ్ముకొని అరకురగా సాగు చేసిన పంట పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లిన రైతన్న తిరిగిరాని లోకాలకు వెళ్లిన సంఘటన సిరివెళ్ల మండల కేంద్రంలో చోటు చేసుకున్నది వివరాల్లోకి వెళితే సిరివెళ్ల మండల కేంద్రంలోని కాపు పేటలో నివసిస్తున్న జి శంకర్ 58 అను రైతు సొంత పొలంతో పాటు మరికొంత కౌలుకు తీసుకొని వ్యవసాయం ద్వారా జీవనం చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లి ఎంతసేపటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు సాయంత్రం నుండి గాలించారు చివరకు పొలంలో వెతుకుతుండగా రాత్రి 10 గంటల సమయంలో విగత జీవిగా పడి ఉండటానికి గమనించి కుటుంబ సభ్యులు దగ్గరికి వెళ్లి చూడగా అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు బోరుణ విలకించారు. రాత్రి సమయంలో మృతి చెందిన హనుమంతయ్య మృతదేహాన్ని ఇంటికి తరలించారు. ఇటీవల పంట కాలువలకు చిన్న చిన్న వంకలకు కేసి కెనాల్ నీటిని తరలిస్తూ భూగర్భ జలాలు పెంపొందేందుకు రైతుల కృషి చేస్తుండగా మృతి చెందిన హనుమంతయ్య సైతం పగలు రాత్రి కేసీ కెనాల్ కాలువ వెంట తిరిగి అడ్డంకులు తొలగిస్తూ సాటి రైతులతో కష్టపడినట్లు సిరివెళ్ల రైతులు వివరించారు పొలానికి వెళ్లి అకాలం మరణం పొందిన హనుమంతయ్య కుటుంబానికి ఆపద్బంధు పథకం ద్వారా 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాల్సిన అవసరం ఉందని రైతులు సూచించారు.

## "మధ్యవర్థిత్యం 3.0 పై న్యాయ వాదుల తో సమీక్ష"



**నంది పత్రిక ఆత్మకూరు...** ఆత్మకూరు కోర్ట్ ఆవరణలో మధ్యవర్తులతో మరియు న్యాయ వాదులతో పి. వాసు, ఆరవ అదనపు జిల్లా జడ్జి, ఫుల్ అడిషనల్ ఛార్జ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్, జిల్లా న్యాయ సేవాది కార సంస్థ,కర్నూలు, బి. లీలా వెంకట శేషాద్రి కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు మరియు ఆత్మకూరు మేజిస్ట్రేట్ రాహుల్ అంబేద్కర్ "మధ్యవర్తిత్వం 3.0" పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవనీయ ప్రధాన న్యాయ మూర్తి గారు " మధ్యవర్తిత్వం – 3.0" కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను మధ్యవర్తులకు న్యాయ వాదులకు వివరించారు. కక్షి దారుల మధ్య తలెత్తే వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించే దిశగా, మధ్యవర్తులు తమ నైపుణ్యాలను సమర్థవంతంగా వినియోగించి, ఇరుపక్షాలకు మెరుగైన మరియు నిష్పక్షపాతమైన మధ్యవర్తిత్వ సేవలను అందించాలని కోరారు. కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ కోర్ట్ లలో పెండింగ్ లో ఉన్న కేసులను మధ్యవర్తిత్వం ద్వారా న్యాయవాదులు త్వరగాపరిష్కరించుకోవచ్చునితెలిపారు.న్యాయవాదులు తమసహాయసహకారులను అందించి ఈ మధ్యవర్తిత్వ 3.0ప్రక్రియనువిజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు బార్ అసోసియేషన్ప్రెసిడెంట్ నగేష్, సెక్రటరీ సుదర్శన్,న్యాయవాదులు,మీడియేటర్స్ పాల్గొన్నారు.

## విష సర్పాల కాటువలన జాగ్రత్త పాటించాలి.. వైద్యులు



**చాగలమర్రి సెప్టెంబర్ 19 నంది పత్రిక** విష సర్పాల కాటు వలన జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు అంజలి, ప్రత్యూష తెలిపారు. శనివారం చాగలమర్రిలో ఇంటర్నేషనల్ పాముకాటు అవగాహన దినోత్సవం సందర్భంగా పాము కాటు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాము కాటు నుండి రక్షణ, నివారణ కోసం భద్రత, ముందు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇంటిలోనికి పరిసర ప్రాంతాల్లో ఎలుకలు రాకుండా, చెదపురుగులు, చెత్త తొలగించుకోవాలన్నారు. పిల్లలను పొదల నుండి దూరంగా ఉంచాలన్నారు. చీకటిలో వెళ్లేటప్పుడు టార్చి ఉపయోగించాలని వారు సూచించారు. పశువుల పాక చుట్టూ శుభ్రంగా ఉంచాలని అవగాహన కల్పించారు. పొలాలు తోటలు , నిర్మాణ స్థలాల్లో బూట్లు ధరించాలని, టాయిలెట్లను శుభ్రంగా తగినంత కాంతితో ఉంచాలన్నారు. పడుకునేటప్పుడు దోమతెర తప్పక వాడాలన్నారు. పాము కాటుకు గురైనప్పుడు బాధితుని నిద్రపోనేకూడదని వారు హెచ్చరించారు. పాము కాటు గురైన వ్యక్తి ఆందోళన చెందకూడదు. బాధితుని సమీప ఆసుపత్రి కి తీసుకువెళ్లాలన్నారు. పాము కుట్టిన చోట విషయాన్ని నోటితో పీల్చకూడదని తెలిపారు. డాక్టర్ రా సలహా మేరకు మందులు వాడాలని, మంత్రాలు చేసే వారి వద్ద చికిత్స చేయించకూడదన్నారు. అవగాహన కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి, హెల్త్ సూపర్వైజర్ రామలింగారెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు, ల్యాబ్ టెక్నీషియన్ నాయక్ ఎంఎల్ హెచ్ పి లు తదితరులు ఉన్నారు.

## పీఎం స్వనిధి మేళా చిరు వ్యాపారులకు అండ పిడి వెంకటదాస్



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 19, నంది పత్రిక** చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగించే వారికి పీఎం స్వానిధి ఒక మంచి అండ అని నంద్యాల జిల్లా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటదాస్ తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సభా భవనంలో పొదుపు సంఘాల మహిళలతో పిఎం స్వానిధి పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా పీడీ వెంకటదాస్ మాట్లాడుతూ ప్రతి చిరు వ్యాపారికి పీఎం స్వానిధి అండగా ఉంటుందని, బ్యాంకర్లు సైతం పీఎం స్వానిధికి ఎలాంటి సివిల్ స్కోర్ లేకుండానే రుణం మంజూరు చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఎంఎం సుజాత, సిఓ శిరీష, మున్సిపల్ మేనేజర్ ఆనంద్, డిఆర్పి లు వేమారెడ్డి, వెంకటరమణయ్య, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి, ఆర్పీలు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాత కందుకూరులో స్వచ్ఛ తాహి సేవ కార్యక్రమం



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 19 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలంలోని పాత కందుకూరు గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛత కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి హరి గోపాల్, ఎంపీడీవో నూర్జహాన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ప్రతినెల మూడవ శనివారం నాడు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా పాత కందుకూరు గ్రామపంచాయతీ నందు పారిశుద్ధ్యం పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణ తీర ప్రాంత పరిశుభ్రత మరియు ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలపై గ్రామంలోని విద్యార్థిని విద్యార్థులకు మరియు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాల్లో భాగంగా గ్రామంలోని చెత్తకుప్పలను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప మండల అభివృద్ధి అధికారులు రాఘవేంద్ర రాజు, సరళమ్మ, గ్రామ పెద్దలు మాధవ రెడ్డి , ఏపీఎం గోపాలు, ఏపీవో ప్రతాప్ , గ్రామ సచివాలయ అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురణ .



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 19 (నంది పత్రిక):** స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద పోలింగ్ కేంద్రాల జాబితా ప్రతులను ఎంపీడీవో భాగ్యలక్ష్మి శనివారం ప్రచురించారు. మండలంలోని ఆయా గ్రామాల లో ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల జాబితాను కలెక్టర్ కార్యాలయానికి పంపగా జిల్లా కలెక్టర్ ఆమోదం పొందిన అధికారిక పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రచురణ కార్యాలయం వద్ద నోటీసు బోర్డులో ప్రజల పరిశీలనార్థం ప్రదర్శించడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. అలాగే తుది పోలింగ్ కేంద్రాల జాబితా ప్రతులను మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రజలు మరియు ఓటర్ల పరిశీలన కొరకు అందుబాటులో ఉంచడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. పోలింగ్ కేంద్రాల తుది జాబితా తెలుగు మరియు ఇంగ్లీష్ భాషలలో ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచామని ఎంపిడివో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో సుబ్రహ్మణ్యం మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## పైపు లీక్ వృధాగా పోతున్న తాగునీరు



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 19 (నంది పత్రిక):** ప్రస్తుతం త్రాగునీటికే మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వ అధికారులు చెబుతుంటే పేరూరు గ్రామంలో త్రాగునీరు వృధాగా పారిపోతుంది. గ్రామంలోని సచివాలయానికి అతి సమీపంలో ఉన్న కొత్త దళిత కాలనీలో ప్రజలకు తాగు నీటిని సరఫరా చేసే పైపు లీకు కావడంతో త్రాగు నీరంతా వృధాగా పారిపోతుంది. వృధాగా పారిన నీరంతా కాలనీలో చిన్న కుంటను తలపిస్తుందని కాలనీవాసులు తెలిపారు. సచివాలయానికి సమీపంలోనే త్రాగు నీరంతా వృధాగా పారుతున్న సంబంధిత అధికారులు ఎవరు పట్టించు కోకపోవడంతో తాగు నీరంతా వృధాగా పారుతుందని కాలనీవాసులు తెలిపారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## దివ్యాంగులకు కృత్రిమ పరికరాలు పంపిణీ చేసిన మంత్రి టీజీ భరత్



**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు నగరంలోని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు కృత్రిమ పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మౌర్య ఇన్ లో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు రంజిత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పాల్గొని 20 మంది దివ్యాంగులకు కృత్రిమ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. సమాజంలో అవసరమైన వారికి అండగా నిలుస్తూ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ద్వారా ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దివ్యాంగులకు అవసరమైన కృత్రిమ పరికరాలను అందించడం ద్వారా వారి జీవితాల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు రంజిత్ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ద్వారా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి ఆకాంక్షించారు. రంజిత్ చిన్న తరహా పరిశ్రమను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిసిందని, దీనికి ప్రభుత్వం తరపున, తన వంతుగా అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని మంత్రి టీజీ భరత్ తెలిపారు. ప్రజా సేవలో భాగంగా టీజీవి గ్రూప్ తరపున కూడా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గానికి అండగా నిలిచి, అవసరమైన వారికి సహాయం అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పామన్న, తదితరులు పాల్గొన్నారు.

## దుంపలగట్టు హరిజనవాడ యూత్ ఆధ్వర్యంలో... శ్రీ గణేష్ మహారాజ్ కు రెడ్యం సోదరుల ప్రత్యేక పూజలు.

### రెడ్యం సోదరులకు ఘన స్వాగతం పలికిన యూత్-ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు.

**కడప నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 19** ఖాజీపేట మండలం, దుంపలగట్టు పంచాయితీ, దుంపలగట్టు హరిజనవాడకు చెందిన యూత్... దుంపలగట్టు లోని వారి స్వగృహాలకు వెళ్లి వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వైయస్సార్ సిపి నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డిలను శ్రీ గణపతి ఉత్సవాల సందర్భంగా శ్రీ గణేష్ మహారాజ్ పూజలకు రావాలని శనివారం ఉదయం ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు శనివారం సాయంత్రం దుంపలగట్టు హరిజనవాడకు వచ్చిన రెడ్యం సోదరులను పెద్ద ఎత్తున హాజరైన హరిజనవాడ యూత్ వారికి ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు.రెడ్యం సోదరులకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందించారు. హరిజనవాడ గ్రామస్తులందరినీ రెడ్యం సోదరులు పేరుపేరునా పలకరించి, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నోట్: శ్రీ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న రెడ్యం సోదరులు.

## వెలుగోడు బస్టాండులో 'స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర' ప్రతిజ్ఞ

**వెలుగోడు సెప్టెంబర్ 19(నంది పత్రిక):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా శనివారం వెలుగోడు ఏపీఎస్ఆర్టీసీ బస్టాండు ఆవరణలో పారిశుధ్య పనులు, స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించారు. మేజర్ గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి మహమ్మద్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జి ఎంపీడీఓ మురారి, స్వచ్ఛ భారత్ మండల కోఆర్డినేటర్ నాగేశ్వర్‌రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది, విలేకరులు మానవహారంగా ఏర్పడి పరిసరాలను శుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం బస్టాండు ఆవరణలో పేరుకుపోయిన చెత్తను తొలగించి పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో విలేకరులు సాబిర్ హుసేన్, నజీర్ అహ్మద్, సచివాలయ సిబ్బంది నరేష్, ఇర్ఫాన్, ఇనాయత్ పాల్గొన్నారు.



# వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా కల్లూరు అర్బన్ 29వ వార్డు సొసైటీ కాలనీలో 29వ వార్డు టీడీపీ ప్రెసిడెంట్ కుమ్మరి రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి పూజా కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయకుడి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ కే శ్రీనివాసరావు, కుమ్మరి రామకృష్ణ, కుమ్మరి లింగన్న, కుమ్మరి శ్రీనివాసులు, కుమ్మరి నర్సింబాబు, సుధీర్, గిరిబాబు, మల్లికార్జున, యోగేంద్ర, తిరుపాలు, రఘురాముడు, గోవర్ధన్, శంకర్, జయరాముడు, శివ, కృష్ణ, రవిబాబు, అఖిల్, సాయి, రవి, రాజగోపాల్, వేణు, సంపత్, పెద్దయ్య, చిన్న, సుంకన్న, రంగస్వామి, సుభాష్ , గిరి, రామాంజినేయులు, నాగరాజు, చంద్ర, గోవింద్, అక్బర్, అల్లబకాష్, రాము, గురు,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సొసైటీ కాలనీ వాసులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యే గౌరు చరితను కలిసి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.



# ఉయ్యాలవాడ సమీపంలో చింతకుంట చెందిన వ్యక్తి దారుణ హత్య





**ఉయ్యాలవాడ సెప్టెంబర్ 19 నంది పత్రిక** ఆళ్లగడ్డ నియోజకవర్గం ఉయ్యాలవాడ మండలం ఆర్.పాంపల్లె గ్రామ సమీపంలో శనివారం దారుణ హత్య ఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటనలో ఆళ్లగడ్డ పట్టణం పెద్ద చింతకుంటకు చెందిన మిద్దె నాగార్జున (35) అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. పోలీసుల కథనం మేరకు మృతుడు నాగార్జున తన గ్రామం నుంచి తాడిపత్రికి వెళ్లడానికి శుక్రవారం సాయంత్రం ట్రాక్టర్ డ్రైవర్ తో కలిసి ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. ఉయ్యాలవాడ గ్రామ సమీపంలో దుండగులు బైకును అడ్డగించి కళ్ళల్లో కారం కొట్టి కత్తులతో పొడిచి హత్య చేసినట్లు స్థానికులు ఆరోపించారు. సమీపంలోని పంట పొలాల్లోకి తీసుకువెళ్లి కత్తితో పొడిచినట్లు మృతదేహం పై గాయాలు ఉన్నాయి. శనివారం కొందరు ప్రయాణికులు రోడ్డుపై పడి ఉన్న నాగార్జున ద్విచక్ర వాహనాన్ని, పొలాల్లో ఉన్న శవాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలాన్ని ఆళ్లగడ్డ డిఎస్పి శ్రీనివాసరావు, రూరల్ సీఐ రమణ ఉయ్యాలవాడ ఎస్సై రామిరెడ్డి పరిశీలించారు. మృతుడు విషయాలను భార్య గంగాదేవిని అడిగి తెలుసుకున్నారు. పని నిమిత్తం తాడిపత్రి ప్రాంతానికి 10 రోజుల క్రితం వెళ్లాడని, వినాయక నిమజ్జనం సందర్భంగా గ్రామానికి వచ్చి తిరిగి వెళుతుండగా ఈ సంఘటన చోటుచేసుకుందని భార్య విలిపించింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. నాగార్జున వెంట ఉన్న డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నారు

**ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత:** నాగార్జునను హత్య చేసిన వారిని అరెస్టు చేయాలంటూ నాగార్జున కుటుంబ సభ్యులు ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోడ్డుపై రాకపోకలను అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. చనిపోయిన నాగార్జున శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని రావడంతో, చనిపోయిన వ్యక్తి యొక్క బంధువులు సుమారుగా 50 మంది తమకు న్యాయం చేయాలని, నాగార్జునను చంపిన వ్యక్తిని శిక్షించాలి అంటూ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ క్రమంలో అటుగా వెళుతున్న ఓ యువకుడుని కుటుంబ సభ్యులు పట్టుకుని దేహశుద్ధి చేశారు. దీంతో పోలీసులు అడ్డుకొని అతనిని స్టేషన్కు తరలించారు. ఆళ్లగడ్డ రూరల్ సిఐ రమణ , కొలిమిండ్ల సిఐ రమేష్ బాబు , మరియు సిరివెళ్ల సిఐ రాము చనిపోయిన వ్యక్తి యొక్క బంధువులతో మాట్లాడి, హత్య చేసిన వారిని వదిలిపెట్టబోమని పోలీసులు చెప్పి రోడ్డుపైన కూర్చున్న వారందరినీ నచ్చచెప్పి ప్రభుత్వ ఆసుపత్రిలోనికి తీసుకెళ్లారు.



# బద్వేల్‌లో చీకటి పడితే చాలు.. ప్రధాన రహదారులపై కుక్కల స్వైర విహారం!

## పట్టించుకోని మున్సిపల్ అధికారులు..

## భయాందోళనలో పట్టణ ప్రజలు



**బద్వేల్, సెప్టెంబర్ 19 (నంది పత్రిక ):** బద్వేల్ పట్టణంలో చీకటి పడితే చాలు ప్రధాన రహదారులు, వీధుల్లో కుక్కల గుంపులు స్వైర విహారం చేస్తుండటంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. రహదారులపై గుంపులుగా తిరుగుతున్న కుక్కల కారణంగా వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో కుక్కలు అకస్మాత్తుగా వాహనాల వెంట పరుగులు తీయడం, రహదారులపైకి దూసుకురావడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు, మహిళలు రాత్రి సమయంలో రహదారులపై నడిచి వెళ్లేందుకు భయపడుతున్న పరిస్థితి నెలకొంది. ఇప్పటికే పట్టణంలోని పలు ప్రాంతాల్లో కుక్కల బెడద అధికంగా ఉన్నప్పటికీ సంబంధిత మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కుక్కల సంఖ్య పెరగకుండా నియంత్రణ చర్యలు చేపట్టడంతో పాటు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. కుక్కల బెడద మరింత పెరిగి ప్రజలు వాటి బారిన పడకముందే మున్సిపల్ అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఆళ్లగడ్డ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛశీధ్ర కార్యక్రమం




**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 19 నంది పత్రిక** ఆళ్లగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రతినెల మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛశీధ్ర ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమం కన్వీనర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పరిశుభ్రత గురించి పర్యావరణ పరిరక్షణ గురించి వివరంగా తెలిపారు కన్వీనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమం ఎంతో ఉన్న ఉన్నతమైనదని ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి కన్వీనర్ శ్రీనివాసరావు అభినందించారు

# బేతంచెర్లలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం.




**బేతంచెర్ల ఒవజూ19 ( నంది పత్రిక ).** స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర స్వచ్ఛతా హి సేవ 2026 కార్యక్రమంలో భాగంగా బేతంచెర్ల నగర పంచాయతీ లోని వార్డులు, మార్కెట్ ప్రాంతాల్లో, ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది..ప్లాస్టిక్ నిషేధం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిలిపివేయాలని సూచించడం జరిగింది.చెత్త వేరు చేయడం, చెత్తను ఇంటి వద్దనే నాలుగు రకాలుగా వేరు చేసి నగర పంచాయితీ చెత్త బండికి అందించాలని తెలియ జేయడ మైనది.పరిసరాల శుభ్రత,ఇళ్లతో పాటు పరిసరాలను ఎల్లప్పుడూ పరి శుభ్రంగా ఉంచుకోవాలని కోరడమైనది.మరుగుదొడ్ల వినియోగం,వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ మరుగు దొడ్లను విని యోగించాలని తెలియ జేయడ మైనది.రోడ్లు, కాలువలలో చెత్త వేయవద్దు, రోడ్లు,మురుగు కాలువలలో చెత్త వేయ కూడదని,అలా వేస్తే దోమలు వృద్ధి చెంది, విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించ డమైనది.మొక్కలు నాటడం, కాలుష్యాన్ని నివారించి, పర్యా వరణాన్ని కాపాడేందుకు,ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని పిలుపు నివ్వడం అయినది. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ కమీషనర్ డి.హరి ప్రసాద్ శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మధు, శానిటేషన్ మరియు , సచివాలయ సిబ్బంది,నగర పంచాయితీ ఉద్యోగులు మరియు స్థానిక ప్రజలు ఎత్తున పాల్గొన్నారు.

# కమీషనర్ కు ఘన సత్కారం.



**బేతంచెర్ల ఒవజూ19 ( నంది పత్రిక ).** బేతంచర్ల పట్టణములో గణేష్ ఉత్సవాలు మరియు నిమజ్జన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా, ప్రశాంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన బేతంచెర్ల నగర పంచాయతీ కమిషనర్డి.హరి ప్రసాద్ ని మరియు వారి సిబ్బంది సేవలను కొనియాడుతూ, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వారిని శాలువాలు, జ్ఞాపికలతో శనివారం ఘనంగా సన్మానించడం జరిగింది.

# చింతలపూడి యూపీహెచ్‌సీలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

## వైద్య సేవల్లో నిర్లక్ష్యం వద్దు - సిబ్బందికి ఎమ్మెల్యే రోషన్ హెచ్చరిక

**చింతలపూడి, బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 19 నంది పత్రిక:**చింతలపూడి నగర పంచాయతీలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం స్థానిక ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ( యూ పి హెచ్ సి) ఆకస్మికంగా తనిఖీ చేశారు.కేంద్రానికి వచ్చే రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, సిబ్బంది హాజరు, పనితీరును ఆయన స్వయంగా పరిశీలించారు. రోగులతో నేరుగా మాట్లాడి సౌకర్యాలపై ఆరా తీశారు.అనంతరం రికార్డుల నిర్వహణ, డేటా ఎంట్రీ ప్రక్రియను స్వయంగా కంప్యూటర్ ఆపరేట్ చేస్తూ పరిశీలించారు. ప్రజారోగ్యం విషయంలో రాజీపడవద్దని, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ తనిఖీలో మెడికల్ ఆఫీసర్ డా. అఫ్రీన్, హెచ్.డి.ఎస్ కమిటీ సభ్యులు సొంగా ఏసు పాదం, వైద్య సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉద్యోగం రాదని మనస్థాపనతో యువకుడు ఆత్మహత్య



**జూపాడుబంగ్లా సెప్టెంబర్ 19( నంది పత్రిక )**మండల పరిధిలోని తర్తూరు గ్రామానికి చెందిన కురువ కార్తిక్ కుమార్ వయస్సు 24 సంవత్సరాలు అనే వ్యక్తి ప్రస్తుతం ఆర్ఎస్ రంగాపురం శ్రీ మద్దిలేటి స్వామి దేవస్థానం యందు శానిటేషన్ సూపర్వైజర్గా పని చేస్తున్నాడని, రెండు మూడుసార్లు ఆర్మీ సెలక్షన్ కొరకు రన్నింగ్ సాధించిన కూడా తన ఎడమచేతికి ఉన్న వంపు వల్ల మెడికల్ టెస్ట్ లో ఫెయిల్ అయి ఆర్మీలో ఉద్యోగం సాధించలేకపోయాను అని తీవ్ర మనస్థాపశీతో బాధపడుతుండేవాడని, గ్రామంలో వినాయక నిమజ్జనం కార్యక్రమం ముగిసిన తర్వాత 17.09.2026 తాను డ్యూటీ చేయడానికి అని వెళ్లి 19.09.2026 తేదీన తన కల్లం పక్కన ఉన్న మహేశ్వర్ రెడ్డి కళ్ళంలో చనిపోవాలని ఉద్దేశంతో కలాపి రంగును నీళ్లలో కలుపుకుని తాగి వాంతులు చేసుకొని, వేపచెట్టుకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని కార్తీక్ కుమార్ తండ్రి అయిన కురువ మద్దిలేటి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జూపాడుబంగ్లా ఎస్సై కే. మల్లికార్జున తెలిపినారు.

# సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా నంద్యాలలో మొక్కలు నాటిన రాష్ట్ర మంత్రి ఎన్‌ఎండి ఫరూక్

## రేపటి తరాలకు అందించే విలువైన కానుక పచ్చదనమే: మంత్రి ఫరూక్ పిలుపు



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 19 ( నంది పత్రిక )** భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప అభియాన్' లో భాగంగా నంద్యాల పట్టణంలో 'సేవా మేరా యోగదాన్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు మరియు హరిత భవిష్యత్తు నిర్మాణానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈరోజు మనం నాటే ప్రతి మొక్క భావితరాలకు అందించే అత్యంత విలువైన సేవా కానుక అని ఆయన తెలిపారు . స్వచ్ఛమైన గాలి, పచ్చదనంతో కూడిన ఆహ్లాదకర వాతావరణం, పర్యావరణ పరిరక్షణతో పాటు జీవవైవిధ్య సంరక్షణకు విస్తృతంగా మొక్కలు నాటడం ఒక్కటే మార్గమని స్పష్టం చేశారు.ప్రజాసేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్ఫూర్తితో సమాజ హిత కార్యక్రమాల్లో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, నంద్యాల పట్టణాన్ని హరిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటి సంరక్షించాలని మంత్రి ఫరూక్ కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్, రాజేష్ (బుజ్జి), అనుపూరు ఈశ్వర్, కొండారెడ్డి, బషీర్, ఉప్పరి సురేష్ కుమార్, అలీ, బెండకాయల ఇస్మాయిల్, మదర్సా, రవి, మరాఠీ సూరి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## ప్లాస్టిక్ ను దూరంగా ఉంచాలి - తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి




**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 19 నంది పత్రిక:** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మూడవ శనివారం సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా మహిళలు, సిబ్బంది మానవహారంగా ఏర్పడి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి, మున్సిపల్ కమిషనర్ కిశోర్, సానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి లు మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్లాస్టిక్ కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ ఆనంద్, మున్సిపల్ కార్యాలయ అధికార సిబ్బంది పాల్గొన్నారు

# మండలంలోని చెరువులను నింపాలి

## - కరువు మండలంగా ప్రకటించాలి

**కొత్తపల్లి - నంది పత్రిక:** మండలం చుట్టూ నీళ్లు ఉన్న రైతుల కంట్లో కన్నీరు మిగిలిందని ఇది ముమ్మాటికి పాలకుల తప్పే అని తక్షణమే కొత్తపల్లి చెరువు నింపాలని లేనిపక్షం లో ప్రజా ప్రతినిధుల ఇళ్ల ముట్టడి తప్పదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుదిన్,కార్యవర్గ సభ్యులు రమేష్ బాబు లు హెచ్చరించారు... శనివారం సిపిఐ మండల కార్యదర్శి వెంకటశివుడు ఆధ్వర్యంలో కరువు జాత బృందం కొత్తపల్లి మండలంలో ఖాళీ చెరువు ను రైతులతో కలిసి పర్యటించింది. సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతు నందికొట్కూరు నియోజకవర్గం రైతుల త్యాగాలతో రాష్ట్రానికి మొత్తం సాగునీరు త్రాగునీరు అందుతుందని అలాంటి రైతులకు నోట్లో మట్టి కొట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చూడడం తగదు అన్నారు కృష్ణా నది జలాలు కిలోమీటర్ దూరంలో ఉన్న ఈ ప్రాంతంలో త్రాగడానికి నీరులేని పరిస్థితి నెలకొంది అన్నారు. మనమే జిల్లా కలెక్టర్ చొరవ చూపి జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని నష్టపోయిన రైతులకు 50 వేల రూపాయల ఎకరాకు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.. నందికొట్కూరు ప్రాంతంలో ఉన్న ఎంపీ ఎమ్మెల్యేలు ఇద్దరు కనీసం పంట పొలాలను పరిశీలన చేయడంలో రైతుల సమస్యలు తెలుసుకోవడంలో విఫలం చెందారన్నారు. ప్రచార ఆర్భాటాలకే పరిమితమవుతున్నారు తప్ప రైతులను ఆదుకోవడం లేదన్నారు.. రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అని అలాంటి రైతులకు సాగు నిర్వహించాలన్నారు ఈ ప్రాంతంలో ముచ్చుమర్రి,, మల్యాల, హంద్రీనీవా, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టులు ఉన్న ఒక ఎకరా కూడా నందికొట్కూరు నియోజవర్గానికి ఉపయోగం లేదన్నారు. అలగనూరు రిజర్వాయర్ పూర్తి చేయడంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు..సిద్దపురం ద్వారా కొత్తపల్లి కి సాగునీరు అందించాలన్నారు.తక్షణమే కరువు మండలాలుగా ప్రకటించి రైతుల నాదుకోవాలని లేని పక్షంలో కరువు దీక్షలు చేస్తామని వారికి హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్ బాబు నాయకులు రజిత నాగరాజు,రామకృష్ణ, మాగబుల్ బాషా, నరసింహ, షేక్షవాలి, అధిక సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు..



# కొప్పర్తి పారిశ్రామిక ప్రాంత పనులు గడువులోగా పూర్తి చేయాలి..!





**ఎన్ఐసీడీసీ సీఈఓ రజత్ కుమార్ సైని**
**రూ.1,006 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను**
**అక్టోబర్ 2028 నాటికి పూర్తి చేయాలి**

**కడప, బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 19 నంది పత్రిక:** కొప్పర్తి పారిశ్రామిక ప్రాంతంలో చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, పారిశ్రామిక పెట్టుబడులకు అనుకూలమైన ప్రపంచస్థాయి వసతులను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఐసీడీసీ) సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ రజత్ కుమార్ సైని తెలిపారు. శనివారం కడప సమీపంలోని కొప్పర్తి ఎన్ఐసీడీసీ పారిశ్రామిక ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జేసీ డా. నిధిమీనా, సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావనలతో కలిసి రజత్ కుమార్ సైని పరిశీలించారు. పారిశ్రామిక ప్రాంతంలో జరుగుతున్న మౌలిక వసతుల పనులను పరిశీలించిన అనంతరం గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పనుల పురోగతిని సమీక్షించారు. వివిధ పనుల ప్రస్తుత స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొప్పర్తి దక్షిణ భాగంలో 2,595.74 ఎకరాల విస్తీర్ణంలో పారిశ్రామిక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచస్థాయి పారిశ్రామిక వాతావరణాన్ని ఏర్పాటు చేయడం ద్వారా భారీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు స్థానికంగా పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రాజెక్టులోని అన్ని పనులను అక్టోబర్ 2028 నాటికి పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కొప్పర్తి పారిశ్రామిక కేంద్రం ద్వారా సుమారు రూ.8,860 కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉండగా, దాదాపు 54,500 మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. మొత్తం రూ.1,006 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో మౌలిక వసతుల పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో 51 కిలోమీటర్ల అంతర్గత రహదారులు, 93 కిలోమీటర్ల వర్షపు నీటి పారుదల వ్యవస్థ, 63 కిలోమీటర్ల తాగునీటి సరఫరా పైపులైన్లు, 15 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా 64 కిలోమీటర్ల మురుగునీటి తరలింపు వ్యవస్థ, 2 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో మురుగునీటి శుద్ధి కేంద్రం, 2 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో ఉమ్మడి వ్యర్థజల శుద్ధి కేంద్రం, 52 కిలోమీటర్ల విద్యుత్ తీగల మార్గాలు, 220 కేవీ, 33 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలు, వంతెనలు, ఇతర అవసరమైన పారిశ్రామిక మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పారిశ్రామిక ప్రాంతంలో చేపట్టిన ప్రతి పనిని సంబంధిత శాఖలు సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రాజెక్టు లక్ష్యాలను నిర్ణీత గడువులోగా సాధించేలా చర్యలు తీసుకోవాలని రజత్ కుమార్ సైని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో మురళి, ఏపీఐఐసి డిప్యూటీ జెడ్ఎం కమలాకర్, పరిశ్రమల శాఖ అధికారులు, కొప్పర్తి పారిశ్రామిక వాడలోని వివిధ పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వేలో నాణ్యత, కచ్చితత్వం, నిర్ణీత గడువులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

**100 శాతం తప్పులు లేని పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ లక్ష్యాన్ని సాధించాలి**

**జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ**



**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 19 నంది పత్రిక** రీ సర్వే ప్రక్రియలో నాణ్యత, కచ్చితత్వం, నిర్ణీత గడువులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో 100 శాతం పట్టాదారు పాస్‌బుక్కులను ఎటువంటి తప్పులు లేకుండా రైతులకు అందించేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ తహసీల్దార్లను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి ఆర్డీవోలు, తహసీల్దార్లతో రీ సర్వే ప్రక్రియపై గూగుల్ మీట్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగాజిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు అందించే పట్టాదారు పుస్తకాలు లో భూ విస్తీర్ణం, సర్వే నంబర్, పట్టాదారు పేరు, భూమి వివరాలు తదితర అంశాల్లో ఎటువంటి తప్పులు లేకుండా అత్యంత జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. రీ సర్వే ప్రక్రియలో తహసీల్దార్లు నిర్ణయించిన టైమ్‌లైన్స్‌ను తప్పనిసరిగా పాటించాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్దేశిత గడువులోపు పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి, ప్రతి దశలో పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అదేవిధంగా వీఆర్వోలు, వీఆర్ఏలు సమన్వయంతో కలిసి క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించాలని సూచించారు. ఇప్పటివరకు జరిగిన రీ సర్వేకు సంబంధించిన ప్రక్రియలో ప్రతినెల 15 గ్రామాలు 85 శాతం పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ పూర్తి చేసిన గ్రామాలలో100 శాతం తప్పులు లేని పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు పంపిణీ చేసే లక్ష్యంతో అధికారులు పనిచేయాలని ఆదేశించారు. రీ సర్వేకు సంబంధించిన పనుల పురోగతిని తహసీల్దార్లు స్వయంగా పర్యవేక్షించాలని అన్నారు, క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ ఆదేశించారు. ఈ గూగుల్ మీట్ సమీక్ష సమావేశంలో జిల్లా సర్వే అధికారి కె.జాషువా ,కలెక్టరేట్ ల్యాండ్ సూపరిశీటెండెంటు అప్పారావు, డీటీలు శేఖర్ ఎస్.జీవనరాణి, తదితరులు ఉన్నారు.



# కాళీపట్నం భూముల సర్వే అనంతరం యాజమాన్య హక్కు పత్రాల సేకరణపై సిబ్బందికి అవగాహన.

**భూ యజమానులు, రైతులకు**
**ఎటువంటి ఇబ్బందులు కలగకుండా**
**ప్రక్రియను పూర్తి చేయాలి.**
**జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ**

**భీమవరం, బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 19 నంది పత్రిక** చాలా సంవత్సరాలుగా రిజిస్ట్రేషన్లు లేకుండా రైతుల స్వాధీనంలో ఉన్న భూములకు సంబంధించి సమస్యలను నిబంధనల మేరకు పరిష్కరించాలనే సదుద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోందని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ తెలిపారు. మొగల్తూరు మండలం, కాళీపట్నం గ్రామంలోని సర్వే చేసిన భూములకు సంబంధించిన పత్రాల సేకరణ, పరిశీలన విధానాలపై జిల్లోని డిప్యూటీ తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, ఇతర సంబంధిత సిబ్బందికి శనివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఎస్టేట్స్ అబాలిషన్ చట్టం, 1948 అమలులో భాగంగా మొగల్తూరు మండలం, కాళీపట్నం గ్రామంలో సర్వే చేసిన భూములకు సంబంధించి యాజమాన్యాన్ని నిరూపించే హక్కు పత్రాల సేకరణ, పరిశీలన ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, నిబంధనలకు అనుగుణంగా, ఎటువంటి వివాదాలకు తావులేకుండా, సానుకూల వాతావరణంలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి భూమికి సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, అందుబాటులో ఉన్న ఆధారాల ఆధారంగానే వివరాలను నమోదు చేయాలని స్పష్టం చేశారు. భూముల వాస్తవ అనుభవం, స్వాధీనం, అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డులు, ఇతర సంబంధిత ఆధారాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం పరిశీలిస్తూ, భూ యజమానులు, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. భూములకు సంబంధించిన హక్కులను నిర్ధారించే ప్రక్రియలో భూ యజమానులు, రైతులు కూడా అధికారులకు పూర్తి సహకారం అందించాలని తెలిపారు. సర్వే చేసిన భూములకు సంబంధించి తమ వద్ద ఉన్న రైతు పట్టా, రిజిస్టర్ పట్టా, లింక్ డాక్యుమెంట్లు, ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ), ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, లీగల్ హెయిర్ సర్టిఫికెట్ తదితర సంబంధిత పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. సంబంధిత పత్రాలను అధికారులు పరిశీలించిన అనంతరం, భూముల వాస్తవ పరిస్థితి, అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డులు, ఇతర ఆధారాలను పరిగణనలోకి తీసుకుని సంబంధిత నివేదికలను ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రభుత్వం ఇచ్చే సూచనల మేరకు తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. డాక్యుమెంట్ల సేకరణకు కేటాయించిన సిబ్బంది గ్రామస్థాయిలో రైతులకు అవసరమైన సమాచారాన్ని అందిస్తూ, ప్రక్రియపై ఉన్న సందేహాలను



నివృత్తి చేయాలని సూచించారు. పత్రాల సేకరణ, పరిశీలనలో రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తూ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని తెలిపారు. సంబంధిత పత్రాల పరిశీలన తదితర అంశాల్లో అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని, నిర్ణీత విధానాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. చాలా కాలంగా రిజిస్ట్రేషన్లు లేకుండా భూములను అనుభవిస్తున్న అర్హులైన రైతులకు నిబంధనల మేరకు యాజమాన్య హక్కులు కల్పించే దిశగా ఈ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడం అధికారుల బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. రైతులు, భూ యజమానులు కూడా అధికారులకు అవసరమైన పత్రాలను అందించి, భూముల వాస్తవ పరిస్థితిని తెలియజేసి ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా సహకరించాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో నరసాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కె. దాసిరాజు, ల్యాండ్ సర్వే ఏడీ జాషువా, డిప్యూటీ తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, కాళీపట్నం భూముల సర్వేకు కేటాయించిన ఇతర సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తిరుమలలో వైభవంగా సాగిన గరుడ సేవ.. రెండు లక్షల మంది భక్తులతో పోటెత్తిన మాఢవీధులు

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో అత్యంత కీలక ఘట్టమైన గరుడ వాహన సేవ శనివారం రాత్రి అంగరంగ వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. గరుత్మంతునిపై శ్రీదేవి, భూదేవి సమేతంగా కొలువైన శ్రీ మలయప్పస్వామి వారు తిరుమాడ వీధుల్లో విహరిస్తూ లక్షలాది మంది భక్తులకు అభయమిచ్చారు. ఈ అపురూప దృశ్యాన్ని కనులారా వీక్షించేందుకు తరలివచ్చిన భక్తుల "గోవిందా.. గోవిందా.." నామస్మరణలతో సప్తగిరులు మార్మోగాయి. శనివారం సాయంత్రం 6:30 గంటలకు వాహన మండపం నుంచి గరుడ వాహనంపై స్వామివారు బయటకు రాగానే, మాడ వీధుల్లోని గ్యాలరీలలో వేచి ఉన్న భక్తుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. గజరాజులు ముందు నడుస్తుండగా, భజన బృందాలు, కోలాటాలు, జీయంగార్ల ఘోష్టి, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు అత్యంత భక్తిశ్రద్ధలతో సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పిస్తూ స్వామివారిని దర్శించుకుని పులకించిపోయారు.

**భక్తులతో కిక్కిరిసిన మాడ వీధులు** గరుడ సేవను తిలకించేందుకు దేశం నలుమూలల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. మాడ వీధుల్లోని 1.90 లక్షల మంది సామర్థ్యం గల గ్యాలరీలు శుక్రవారం రాత్రికే భక్తులతో కిక్కిరిసిపోయాయి. గ్యాలరీలలో వేచి ఉన్న భక్తులకు టీటీడీ శనివారం ఉదయం నుంచే పాలు, అన్నప్రసాదాలు, తాగునీరు, అల్పాహారం వంటివి నిరంతరాయంగా అందించింది. సుమారు 2000 మంది శ్రీవారి సేవకులు ఈ పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు సేవలందించారు.

**టీటీడీ ఉన్నతాధికారుల నిరంతర పర్యవేక్షణ** భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి స్వయంగా మాడ వీధుల్లో పర్యటించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. జేఈవోలు శరత్, గోపీనాథ్ శిలాతోరణం వద్ద క్యూలైన్లలోని భక్తులకు అందుతున్న అన్నప్రసాదం, నీటి సరఫరాను పరిశీలించారు. సీవీఎస్వో మురళీకృష్ణ, ఎస్పీ సుబ్బరాయుడు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ సిబ్బందికి తగిన సూచనలిచ్చారు. సుమారు 600 మంది టీటీడీ ఉద్యోగులు తిరుమలలోని 8 కీలక ప్రాంతాల్లో సెక్టోరల్ అధికారులుగా విధులు నిర్వర్తించారు. వైష్ణవ సంప్రదాయంలో గరుడ సేవకు విశిష్ట ప్రాధాన్యం ఉంది. జ్ఞాన, వైరాగ్యాలకు ప్రతీక అయిన గరుత్మంతునిపై ఉన్న స్వామివారిని దర్శించుకుంటే సర్వపాపాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ అద్భుతమైన కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, పలువురు టీటీడీ బోర్డు సభ్యులు, జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అర్ధాంగి వసుంధర దేవి కూడా ఈ వేడుకకు హాజరయ్యారు.



# ఆయుర్వేదం.. ఆరోగ్యానికి అమృతధార







- **ఆరోగ్య ఆంధ్ర నిర్మాణానికి ప్రాచీన విజ్ఞాన సంపద**
- **ప్రతిఒక్కరూ ఆయుర్వేదం విశిష్టతను గుర్తించాలి**
- **దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి**
- **ఘనంగా 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం**
- **జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 19 నంది పత్రిక**
ఆయుర్వేదం కేవలం ఒక వైద్య విధానం మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అందించే భారతదేశ ప్రాచీన విజ్ఞాన సంపద అని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర నిర్మాణానికి ఇది ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు.

11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఆయుష్ శాఖ, డా. ఎన్ఆర్ఎస్ ప్రభుత్వ ఆయుర్వేదిక్ కళాశాల, డా. ఏఎల్ ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రి, జిల్లా ఆయుష్ విభాగం, అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ వద్ద ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా ఆరోగ్యకర భవితకు ఆయుర్వేదం ఇతివృత్తంతో ఏర్పాటుచేసిన ర్యాలీని కలెక్టర్ లక్ష్మీశ.. డా. ఎన్ఆర్ఎస్ ప్రభుత్వ ఆయుర్వేదిక్ కళాశాల ప్రిన్సిపల్ టి.బుల్లయ్య, డా. ఏఎల్ ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రి సూపరింటెండెంట్ పి.జగదీష్ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో వేల సంవత్సరాలుగా ఆయుర్వేదానికి ప్రత్యేక స్థానం ఉందని.. ఆయుర్వేద ప్రాథమిక సూత్రం సమగ్ర ఆరోగ్య సంరక్షణకు మార్గదర్శకంగా నిలుస్తోందని తెలిపారు. వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స అందించడంతో పాటు, వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, సమతుల్య ఆహారం, క్రమబద్ధమైన జీవనశైలి, ప్రకృతితో అనుసంధానంగా జీవించడం వంటి అంశాలకు ఆయుర్వేదం ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో ఆరోగ్య పరిరక్షణపై ప్రతిఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని.. దుష్పరిణామాలు లేని ఆయుర్వేదంలోని ఆరోగ్య సంరక్షణ సూత్రాలు, ఆహార నియమాలు వంటి అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించవచ్చన్నారు. ఆరోగ్యవంతమైన ప్రజలు.. ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది అని, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ఆయుర్వేదం వంటి భారతీయ ప్రాచీన వైద్య విజ్ఞాన సంపదకు తగిన ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని.. ఇందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఆయుష్ అధికారి డా. వై.రత్న ప్రియదర్శిని, ఆయుర్వేద ఆసుపత్రుల సీనియర్ వైద్యాధికారులు, యూజీ, పీజీ విద్యార్థులు, సిబ్బంది, ఎన్టీఆర్ జిల్లా ఆయుష్ విభాగం వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్రంలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి ఏపీ ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి కందుల దుర్గేష్





**విజయవాడలో ఘనంగా మహాకవి బోయి భీమన్న జయంతి ఉత్సవాలు**

**ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కందుల దుర్గేష్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**

**అవార్డు గ్రహీత, ప్రముఖ రచయిత భూసురపల్లి వెంకటేశ్వర్లుకు 'బోయి భీమన్న అవార్డు-2026' ప్రదానం..రూ. 2 లక్షల పారితోషికం అందజేసిన మంత్రి దుర్గేష్**

**అర్హులైన కళాకారులందరికీ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో త్వరలోనే ఐడీ కార్డులు అందిస్తాం**

**రాజమహేంద్రవరం తెలుగు వర్సిటీకి 'బోయి భీమన్న కళాపీఠం' తరలింపుకు చర్యలు**

**మంత్రి కందుల దుర్గేష్**

**విజయవాడ బ్యూరో చీఫ్: సెప్టెంబర్ 19 నంది పత్రిక**

ఏపీలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఏపీ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో శనివారం మహాకవి, పద్మభూషణ్ బోయి భీమన్న జయంతి వేడుకలు ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కందుల దుర్గేష్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కలెక్టరేట్‌కు విచ్చేసిన మంత్రివర్యులకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమ ప్రారంభంలో కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బోయి భీమన్న జీవిత ఛాయాచిత్రమాలికను మంత్రి దుర్గేష్ పరిశీలించారు. అనంతరం వేదికపై జ్యోతి ప్రజ్వలన చేసి, బోయి భీమన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.వేడుకలో భాగంగా లో గుంటూరు జిల్లాకు చెందిన ప్రముఖ రచయిత, సాహితీవేత్త భూసురపల్లి వెంకటేశ్వర్లుని 'బోయి భీమన్న అవార్డు-2026'తో పురస్కరించారు. ఆయనకు జ్ఞాపిక, శాలువాతో పాటు రూ. 2,00,000 నగదు పారితోషికం చెక్కును మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా అందజేసి ఘనంగా సత్కరించారు.

**ఈ సందర్భంగా రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ..** "మహాకవి బోయి భీమన్న భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన రచనల ద్వారా అమరుడయ్యారు, ప్రాతఃస్మరణీయుడిగా నిలిచారు. ఆయన కవితాధోరణికి, ఉదాత్త భావజాలానికి నిజమైన అర్థాంగి, సర్వస్వం ఆయన సతీమణి హైమావతి. భీమన్న రచనలు సమాజంలో ఎంతో స్పృహను, చైతన్యాన్ని రగిలించాయి.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి పూర్తిగా కట్టుబడి ఉంది. నేటి తరానికి మహామహుల రచనలను అందించి సామాజిక వికాసానికి దోహదపడతాం. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో చర్చించి, ప్రస్తుతం తెలంగాణలో ఉన్న భీమన్న కళాపీఠాన్ని ఆంధ్రప్రదేశ్ లోని రాజమహేంద్రవరంలో ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకుంటాం. సాంస్కృతిక శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎస్ ఎస్ రావత్ తో మాట్లాడి అర్హులైన ప్రతి కళాకారునికి గుర్తింపు కార్డులు ఇప్పిస్తాం అన్నారు.. ఈ సందర్భంగా భాషా సాంస్కృతిక శాఖ పనితీరును శ్రీకృష్ణదేవరాయల భువనవిజయంలోని అష్టదిగ్గజాలతో పోల్చవచ్చని మంత్రి దుర్గేష్ చమత్కరించారు.

బోయి భీమన్న సతీమణి బోయి హైమావతి మాట్లాడుతూ.. భీమన్న జయంతి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, మంత్రి దుర్గేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంత్రి దుర్గేష్ ప్రసంగ శైలిని, వాగ్ధాటిని ఈ సందర్భంగా ఆమె ప్రశంసించారు.రాష్ట్ర నాటక రంగ అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ.. బోయి భీమన్న గొప్ప సామాజిక రచయిత అని, సమాజ శ్రేయస్సు కోరిన ఆయన సాహిత్యాన్ని ప్రతి ఒక్కరూ చదివి అవగాహన చేసుకోవాలని సూచించారు. అవార్డు గ్రహీత భూసురపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..విశ్వనాథ సత్యనారాయణ, గుర్రం జాషువా, బోయి భీమన్నలను త్రిమూర్తులుగా, మహాకవులుగా కీర్తించారు. ఈ ముగ్గురూ పద్మ పురస్కారాలు పొందారని గుర్తుచేశారు. కవితా ప్రపంచాన్ని ఏలిన భీమన్న పేరిట తనకు అవార్డు రావడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. భీమన్న సతీమణి హైమావతి కృషి వల్లే ఆయనకు ఈ గౌరవం ప్రతీ ఏటా దక్కుతోందని పేర్కొన్నారు.

**మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం అధ్యక్షులు పూల త్రివిక్రమరావు మాట్లాడుతూ..**సీఎం చంద్రబాబు నాయుడు తర్వాత అంతటి కష్టపడే మనస్తత్వం ఉన్న వ్యక్తి మంత్రి కందుల దుర్గేష్ అని కొనియాడారు. సాహిత్యంలో అన్ని ప్రక్రియల్లోనూ రచనలు చేసి నైతిక, సామాజిక విలువలు పెంచిన బోయి భీమన్న కళాపీఠాన్ని ఏపీకి తీసుకువచ్చి, ఆయన సాహిత్యాన్ని పుస్తక రూపంలో ముద్రించాలని కోరారు.

**సాంస్కృతిక సృజనాత్మక సమితి చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి మాట్లాడుతూ..**రాష్ట్రంలో మళ్లీ సాంస్కృతిక పునరుజ్జీవనం వచ్చిందంటే అది మంత్రి దుర్గేష్ చొరవే అని కొనియాడారు. భీమన్న రాసిన 'పాలేరు', 'గూడు కాలిపోతుంది' వంటి రచనలు దళితుల జీవితాల్లో వెలుగులు నింపి చైతన్యపరిచాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, సాంస్కృతిక సృజనాత్మక సమితి చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి, నాటక రంగ అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, అధికార భాషా సంఘం అధ్యక్షులు పూల త్రివిక్రమరావు, బోయి భీమన్న సతీమణి బోయి హైమావతి, వారి కుటుంబ సభ్యులు, సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు, అధికారులు సుమన్, శ్రీనివాస్, పలువురు ప్రముఖ రచయితలు, కవులు మరియు కళాకారులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.



## వంటగ్యాస్ సబ్సిడీకి బయోమెట్రిక్ తప్పనిసరి.. అక్టోబర్ 1 నుంచి కొత్త రూల్!

**వంటగ్యాస్ సబ్సిడీకి బయోమెట్రిక్ ఆధార్ ప్రామాణీకరణ తప్పనిసరి**

**2026 అక్టోబర్ 1 నుంచి కొత్త నిబంధన అమల్లోకి రానుంది**

**బయోమెట్రిక్ పూర్తి చేయని వారికి మార్కెట్ ధరకే సిలిండర్ సరఫరా**

**అక్రమాలను అరికట్టేందుకే ఈ నిర్ణయమన్న కేంద్ర ప్రభుత్వం**

**ఇప్పటికే 90 శాతం మంది వినియోగదారులు బయోమెట్రిక్ పూర్తి చేశారు**




దేశీయ వంటగ్యాస్ (ఎల్పీజీ) వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. రాయితీ ధరపై వంటగ్యాస్ సిలిండర్లను పొందేందుకు 2026 అక్టోబర్ 1 నాటికి బయోమెట్రిక్ ఆధార్ ప్రామాణీకరణ (బీఏఏ) ప్రక్రియను పూర్తి చేయడం తప్పనిసరి అని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది.అర్హులైన కుటుంబాలకు మాత్రమే సబ్సిడీ ప్రయోజనాలు అందేలా చూడటంతో పాటు, గృహ అవసరాల సిలిండర్లు వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు అక్రమంగా మళ్లకుండా నిరోధించడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం వెల్లడించింది. ఆధార్‌తో బయోమెట్రిక్ అనుసంధానం చేయడం ద్వారా డూప్లికేట్, అనర్హమైన కనెక్షన్లను సులభంగా గుర్తించి తొలగించే అవకాశం ఉంటుందని పేర్కొంది.వినియోగదారులు వివిధ మార్గాల్లో ఈ బయోమెట్రిక్ ప్రక్రియను పూర్తి చేసే సౌలభ్యం ఉంది. సిలిండర్ డెలివరీ చేసే సమయంలో సిబ్బంది వద్ద ఉండే మొబైల్ యాప్ ద్వారా, లేదా నేరుగా సమీపంలోని గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ కార్యాలయాల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చు. వీటితో పాటు సంబంధిత ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల అధికారిక మొబైల్ యాప్‌ల (ఇండేన్‌కు ఇండియన్‌ఆయిల్ వన్, భారత్‌గ్యాస్‌కు హలోబీపీసీఎల్, హెచ్‌పీ గ్యాస్‌కు హెచ్‌పీ పే) ద్వారా కూడా వినియోగదారులు స్వయంగా ప్రామాణీకరణ చేసుకోవచ్చని ప్రభుత్వం సూచించింది.ఇప్పటికే బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తి చేసిన వారు మళ్లీ చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, నిర్ణీత గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేయని పక్షంలో సబ్సిడీ వర్తించదు. అటువంటి వారు సిలిండర్‌ను మార్కెట్ ధరకే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. సెప్టెంబర్ 19 నాటికి దేశవ్యాప్తంగా దాదాపు 90 శాతం మంది, అంటే 27.43 కోట్ల మంది వినియోగదారులు ఇప్పటికే బయోమెట్రిక్ ప్రామాణీకరణను పూర్తి చేశారని అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం 14.2 కిలోల వంటగ్యాస్ సిలిండర్‌పై సుమారు రూ. 210 వరకు రాయితీ లభిస్తోంది. కేవలం అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఈ ప్రయోజనం చేకూరేలా చూడటం ప్రభుత్వ ఆర్థిక సుస్థిరతకు అత్యవసరమని కేంద్ర ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొంది.

## బండి సంజయ్ మానవత్వం.. కాన్వాయ్ ఆపి ప్రమాద బాధితులకు సాయం

**రాజీవ్ రహదారిపై ప్రమాద బాధితులను ఆదుకున్న బండి సంజయ్**

**డివైడర్‌ను ఢీకొని బోల్తా పడిన కారు.. బాలికకు తీవ్ర గాయాలు**

**ఘటనను గమనించి తన కాన్వాయ్‌ను ఆపిన కేంద్ర మంత్రి**

**గాయపడిన వారిని తన భద్రతా వాహనంలో ఆసుపత్రికి తరలింపు**



కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ సీనియర్ నేత బండి సంజయ్ మానవత్వాన్ని చాటుకున్నారు. మార్గమధ్యంలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదాన్ని గమనించిన ఆయన, వెంటనే తన కాన్వాయ్‌ను నిలిపివేసి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ప్రమాదానికి గురైన బాధితులను తన భద్రతా వాహనంలోనే ఆసుపత్రికి తరలించి అండగా నిలిచారు.శనివారం సిద్దిపేట నుంచి గజ్వేల్ వైపు వెళుతున్న ఒక కారు రాజీవ్ రహదారిపై అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదం సమయంలో ఎయిర్ బ్యాగులు తెరుచుకోవడంతో కారు నడుపుతున్న వ్యక్తి, ముందు సీటులో ఉన్న ఆయన భార్య స్వల్ప గాయాలతో బయటపడ్డారు. అయితే, వెనుక సీటులో కూర్చున్న వారి కుమార్తెకు తల, ముక్కు భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో సిరిసిల్ల వైపు వెళుతున్న బండి సంజయ్ ఈ ప్రమాదాన్ని గమనించారు. వెంటనే తన వాహనాన్ని ఆపి, భద్రతా సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. కారులో చిక్కుకున్న బాధితులను బయటకు తీయడంలో స్వయంగా సహాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన బాలికను, ఆమె తల్లిదండ్రులను వెంటనే తన కాన్వాయ్‌లోని భద్రతా వాహనంలో ఆసుపత్రికి తరలించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించారు. ఆపదలో ఉన్నవారిని సకాలంలో ఆదుకున్న బండి సంజయ్ చొరవను పలువురు అభినందించారు.

## బిగ్ బాస్ వేదికపై బట్టలు విప్పేసిన సల్మాన్ ఖాన్.. ట్రోలర్స్‌పై ఆగ్రహం!

ప్రముఖ రియాలిటీ షో 'బిగ్ బాస్ 20' రెండో 'వీకెండ్ కా వార్' ఎపిసోడ్‌లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. హోస్ట్ సల్మాన్ ఖాన్ మునుపెన్నడూ లేని విధంగా తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయారు. తనపై గతంలో జరిగిన బాడీ షేమింగ్, ట్రోలింగ్‌ను గుర్తుచేసుకుంటూ బట్టలు విప్పేసి మరీ ట్రోలర్స్‌కు సవాల్ విసిరారు. ఇందుకు సంబంధించిన ప్రోమో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.వివరాల్లోకి వెళితే, ఈ వారం 'వీకెండ్ కా వార్' ఎపిసోడ్‌లో సల్మాన్ ఖాన్.. కంటెస్టెంట్ స్మోక్‌ఓపీ (తన్మయ్ సింగ్) ప్రవర్తనపై మండిపడ్డారు. గత వారం స్మోక్ మాట్లాడుతూ, "అతడు (సల్మాన్) నా గురించి తప్పుగా మాట్లాడితే అతడ్ని మీరు చూసుకోండి" అని తన యూట్యూబ్ కమ్యూనిటీని ఉద్దేశించి వ్యాఖ్యానించాడు. దీన్ని ప్రస్తావించిన సల్మాన్, "నేనేమైనా తప్పుగా మాట్లాడితే నన్ను చూసుకుంటారా?" అని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే తనకు ఎదురైన చేదు అనుభవాన్ని గుర్తుచేసుకుని ఆగ్రహం వెలిబుచ్చారు. గతంలో తాను బరువు పెరిగినప్పుడు సోషల్ మీడియాలో వచ్చిన కామెంట్లను సల్మాన్ ప్రస్తావించారు. "'భాయ్ మోటా హోగయా హై' (అన్నయ్య లావయ్యాడు) అంటూ ట్రోల్ చేశారు కదా.. ఇప్పుడు చేసుకోండి ట్రోలింగ్" అంటూ మండిపడ్డారు. అంతేకాకుండా, "యే లో.. కర్లో ట్రోలింగ్" అంటూ తన టోపీ, జాకెట్ తీసేశారు. అంతటితో ఆగకుండా, నల్ల టీ-షర్ట్ కూడా తీసే ప్రయత్నం చేశారు.

# గుడివాడ రూరల్ మండలంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటన....



**రూ.39 లక్షలతో రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

**కల్వపూడి అగ్రహారం, సిరిచింతల గ్రామాల్లో సీసీ రోడ్లకు భూమిపూజ...**

**గ్రామాల్లో సురక్షిత తాగునీటికి ఫస్ట్ ప్రయారిటీ....**

**పెండింగ్ రోడ్ల సమస్యలకు త్వరలో పరిష్కారం....**

**స్థానిక ఎన్నికల వేళ విమర్శలు పట్టించుకోను... పనులతోనే సమాధానం**

**గుడివాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 19 నంది పత్రిక**

:గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ రూరల్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో శనివారం ఉదయం ఆయన పాల్గొన్నారు. కల్వపూడి అగ్రహారం గ్రామంలో రూ.27 లక్షలతో, సిరిచింతల గ్రామంలో రూ.12 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే రాము భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.ఎన్నో ఏళ్లుగా గ్రామాల్లో అంతర్గత రహదారుల సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, ప్రస్తుతం సీసీ రోడ్ల నిర్మాణంతో రోడ్ల సమస్యలకు పరిష్కారం లభించిందని గ్రామస్తులు తెలిపారు. రోడ్ల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించినందుకు ఎమ్మెల్యే రాముకు, కూటమి ప్రభుత్వానికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించడానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను సమన్వయం చేసుకుంటూ గుడివాడ నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే రాము తెలిపారు. ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, నిధులు అందుబాటులో ఉన్న మేరకు పెండింగ్ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని అన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని గ్రామాల్లో పెండింగ్లో ఉన్న ప్రధాన రోడ్ల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతిపక్ష నేతలు చేస్తున్న విమర్శలు, రాజకీయ ఆరోపణలను తాను పట్టించుకోనని ఎమ్మెల్యే రాము అన్నారు. రాజకీయ విమర్శలకు సమాధానం చెప్పడం కంటే ప్రజలకు అవసరమైన పనులు చేయడానికే తాను ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించి, వారికి సంతృప్తికరమైన సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగంగా కొనసాగిస్తానని ఎమ్మెల్యే రాము అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, గుడివాడ పట్టణ అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు,వీణూ శ్రీనివాసరావు, ాజు సూరిబాబు..టిడిపి నాయకులు కొడాలి రామరాజు, చేకూరు జగన్మోహన్రావు,పోలాసి ఉమా, వీరవరపు వంశీకృష్ణ, సింగాల రాధాకృష్ణ, కైలే రంజిత్ కుమార్,జీూా నాయకులు ఇంటూరి గజేంద్ర కల్వపూడి అగ్రహారం నాయకులు గండికోట గోపికృష్ణ, మండేపూడి కోటేశ్వరరావు, గొల్లపల్లి సింహాచలం, మేక కృష్ణ, జాన్ బాబు, గంట జోసఫ్ తంబి, కటారి తిరుమల రావు, ఇస్కాన్, వెంకట ప్రసాద్,చిరుచింతల గ్రామ నాయకులు పార్టీ ప్రెసిడెంట్ తోట నిర్మల, తోట సురేష్, సరిహద్దు ఆంజనేయులు, మదిరి నాగరాజు, చిన్నం సజ్జన్, మధు నాగుల నాని, పలువురు ప్రభుత్వ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com